మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శుక్రవారం • 24-3-2023 • సంపుటి:7 • సంచిక:52 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

చైత్రమాసం, శుక్రవారం, తిథి: తదియ, సా. 5.00 వరకు, నక్షత్రం: అశ్విని, మ.1.22 వరకు, తదుపరి భరణి, వర్జ్యం: రా.10.57-12.32 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.58-మ.12.46 వరకు, రాహుకాలం: ఉ.10.52-12.22 వరకు

140 రోజుల తర్వాత అత్యధిక కరోనా కేసులు



2

అప్పు చెల్లించకుండా.. విదేశాల్లో మాల్యా ఆస్తులు కొన్నాడు

ఛార్జ్‌షీట్‌లో వెల్లడించిన సీబీఐ

ముంబయి, మార్చి 23: భారతీయ బ్యాంకుల నుంచి రూ. వేల కోట్ల రుణాలు తీసుకొని విదేశాలకు పరారైన వ్యాపారవేత్త విజయ్ మాల్యా ఉద్దేశపూర్వకంగానే

..మిగతా 2లో

త్వరలో మరో పెద్ద నివేదిక

హిండెన్‌బర్గ్ కీలక ప్రకటన

HINDENBURG RESEARCH

వాషింగ్టన్, మార్చి 23: అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేసి వెలుగులోకి వచ్చిన అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్.. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. త్వరలో మరో కీలక నివేదికను విడుదల చేయనున్నామని గురువారం ప్రకటించింది. అయితే, అది దేనిపై అనే వివరాల్ని మాత్రం వెల్లడించలేదు. అలాగే ఎప్పుడో కూడా కచ్చితంగా చెప్పలేదు. కేవలం ''త్వరలో మరో పెద్ద నివేదిక'' అని మాత్రమే ట్వీట్ చేసింది. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైనప్పటి నుంచి అదానీ గ్రూప్ నమోదిత కంపెనీల షేర్లు భారీ ఎత్తున నష్టపోయిన విషయం తెలిసిందే. గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ 140 బిలియన్ డాలర్లకు పైగా ఆవిరైంది. అంతకుముందు గౌతమ్

..మిగతా 2లో

ఒక్కో ఎకరానికి.... రూ.10 వేల నష్టపరిహారం

- రైతులు అధైర్యపడొద్దు.. అన్ని విధాలా ఆదుకుంటాం
- రాష్ట్రవ్యాప్తంగా 2.22 లక్షల ఎకరాల్లో పంట నష్టం
- దేశానికి కొత్త అగ్రికల్చర్ పాలసీ అవసరం
- కేంద్రానికి నివేదికలు పంపడం లేదు
- పంట నష్టంపై కేంద్రాన్ని అర్థించేది లేదు
- కేంద్రానికి చెప్పినా దున్నపోతుకు చెప్పినా ఒకటే
- బీజేపీకి రాజకీయాలు తప్ప రైతుల బాధలు పట్టవు
- సీఎం కె.చంద్రశేఖర్ రావు
- వర్షాలకు నష్టపోయిన పంటల పరిశీలన

మధిర/ బోనకల్/ పెద్దవంగర/ వరంగల్/ కరీంనగర్ మార్చి 23 (మనం న్యూస్) : ఇటీవలి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు పునరావాస సహాయం అందజేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల, గార్లపాడు గ్రామాల్లో వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని క్షేత్ర స్థాయిలో ముఖ్యమంత్రి పరిశీలన చేశారు. అనంతరం మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో కలిసి రావినూతలలోని హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వాస్తవానికి రైతులకు ఇచ్చే దాన్ని నష్టపరిహారం అనరని, సహాయ పునరావాస చర్యలు అని అంటారని తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. గాలివాన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మొక్కజొన్న 1,29,446, వరి 72,709, మామిడి 8,865, ఇతర పంటలు అన్ని కలిసి 17,238 ఎకరాల్లో నష్టం జరిగింది. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఫలితంగా వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారని, అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే మూర్ఖులు ఇప్పటికీ చాలామంది ఉన్నారని, ఈ మాటలు చెప్పేవాళ్లలో ఆర్థికవేత్తలు కూడా ఉన్నారని, మేం గర్వంగా చెబుతున్నాం ఇవాళ తెలంగాణ భారతదేశంలోనే నంబర్‌వన్‌గా ఉందన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కంటే కూడా అత్యధికంగా తలసరి ఆదాయం రూ. 3,05,000తో మన రాష్ట్రం ఉందన్నారు. జీఎస్డీపీ పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని, జీఎస్డీపీ పెరుగుదలలో వ్యవసాయం పాత్రే అధికంగా ఉందని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వాటా 21 శాతం ఉండగా, సరాసరి 16 శాతం వరకు ఉందని సీఎం తెలిపారు. అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని, ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు నిరాశకు గురికావద్దని, ప్రభుత్వం అండదండగా

..మిగతా 2లో

కరిగిపోతున్న హిమానీనదాలు

ముంచుకొస్తున్న ముప్పు

ఐక్యరాజ్య సమితి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 23: ఉత్తర భారతదేశానికి జీవనాధారాలుగా పిలుచుకునే సింధు, గంగా, బ్రహ్మపుత్ర నదుల విషయంలో ఐక్యరాజ్యసమితి సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా హిమానీనదాల తిరోగమనం వల్ల రాబోయే దశాబ్దాలలో భారతదేశానికి కీలకమైన

..మిగతా 2లో

రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష

సూరత్ కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 23: ఓ పరువునష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని సూరత్ కోర్టు దోషిగా తేల్చింది. ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆ వెంటనే ఆయనకు బెయిల్ కూడా మంజూరు చేసింది. అలాగే ఈ తీర్పును పై కోర్టులో అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు శిక్షను 30 రోజుల పాటు నిలుపుదల చేసింది. తీర్పు వెలువరించిన సమయంలో రాహుల్ న్యాయస్థానంలోనే ఉన్నారు. 'మోదీ ఇంటి పేరు ఉన్నవారందరూ దొంగలు' అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారని గుజరాత్ భాజపా ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ సూరత్ న్యాయస్థానంలో పరువునష్టం దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు రాహుల్ వాంగ్మూలాన్ని నమోదు చేసింది. అలా అనలేదని న్యాయస్థానానికి రాహుల్ తన వాదనను వినిపించారు. కానీ, కోర్టు మాత్రం ఐపీసీ సెక్షన్ 499, 500 ప్రకారం ఆయనను దోషిగా తేల్చింది. వెంటనే రాహుల్ అభ్యర్థన మేరకు బెయిల్ కూడా మంజూరు చేసింది. కోర్టు తీర్పు అనంతరం

..మిగతా 2లో

వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు

- ఉభయ సభలను కుదిపేసిన అదానీ సంక్షోభం
- జేపీసీకి బీఆర్ఎస్, విపక్షాల పట్టు
- కొనసాగిన వాయిదాల పర్వం
- పార్లమెంట్ వన్ గేటు వద్ద నినాదాలతో పెద్ద ఎత్తున ధర్నా
- వాయిదాలు వద్దు.... జేపీసీ కావాలి
- ఎంపీ నామ నాగేశ్వరరావు డిమాండ్

ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) : బీఆర్ఎస్ ఎంపీల నిరంతర ఆందోళనతో గురువారం కూడా అదానీ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించాయి. లోక్ సభ ప్రారంభం కాగానే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అదానీ అంశంపై సంయుక్త

..మిగతా 2లో

అశ్లీల సందేశాలు.. పాక్ నుంచి ఆయుధాలు

బయటకొస్తున్న అమృత్‌పాల్ నేరాల చిట్టా..!

ఛండీగఢ్: ఖలిస్థానీ సానుభూతిపరుడు అమృత్‌పాల్ సింగ్ కోసం పోలీసులు వేటను కొనసాగిస్తున్నారు. అలాగే అతడి గత చరిత్రను మొత్తం తవ్వితీస్తున్నారు. అతడి దేశ వ్యతిరేక అజెండాను కూడా ఇంటెలిజెన్స్ వర్గాలు బట్టబయలు చేసేపనిలో ఉన్నాయి. తరచూ ఖలిస్థాన్ గురించి మాట్లాడే అమృత్‌పాల్‌కు చాలా మంది మహిళలతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. వీటికి సంబంధించి మహిళలతో ఛాటింగ్‌లు, వాయిస్ నోట్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే 12 వాయిస్ నోట్లు ఓ మీడియా సంస్థ చేతికి వచ్చాయి. వాటిల్లో మహిళలతో టైంపాస్

..మిగతా 2లో

రోగులతో ఆత్మీయంగా మాట్లాడాలి

వైద్యసేవల గురించి స్పష్టంగా వివరించాలి

వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 23 (మనం న్యూస్): దవాఖానాకు వచ్చే రోగులతో ఆత్మీయంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను వివరించాలని మంత్రి హరీశ్‌రావు వైద్య సిబ్బందికి సూచించారు. సిద్ధిపేట సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీఐఎల్ సహకారంతో రూ. 70 లక్షల విలువైన లాప్రోస్కోపీ, వ్యాక్యూమ్‌ను జడ్పీ చైర్మన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సంస్థ ప్రతినిధుల బృందంతో కలిసి మంత్రి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలలో తిరుగుతూ వైద్య సేవలు అందుతున్న తీరుపై రోగులను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్లో వైద్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీలో భాగంగా ఈసీఐఎల్ కంపనీ సహకారంతో లాప్రోస్కోపీ, వ్యాక్యుమ్ అందించిన అర్చన సురేష్, ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 99.9శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్నాయని, వాటిలో 66 శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు ప్రభుత్వ దవాఖానలో జరిగితే.. 33.9 శాతం ప్రైవేటులో జరుగుతున్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో సెక్షన్లు ఎక్కువగా అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై

..మిగతా 2లో

లీకేజీ వ్యవహారం.. కేటీఆర్ నుంచి ఎందుకు సమాచారాన్ని సేకరించలేదు?

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 23 (మనం న్యూస్): నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొనే సిట్ విచారణకు హాజరైనట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులో దర్యాప్తులో భాగంగా ఆరోపణలు చేస్తున్న వారందరికీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేస్తోన్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా నోటీసులు అందుకున్న రేవంత్ రెడ్డి ఇవాళ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన రేవంత్ మీడియాతో మాట్లాడారు. ఆరోపణలు చేస్తున్న అందరికీ సిట్ నోటీసులు జారీ చేస్తోందని.. అలా అయితే మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా చర్యలు తీసుకోవాలన్నారు. కేటీఆర్ వద్ద సంపూర్ణమైన సమాచారం ఉందని చెప్పారు. పూర్తి వివరాలు కేటీఆర్ వద్ద ఉన్నాయని సిట్ దర్యాప్తు అధికారి ఏఆర్ శ్రీనివాస్‌కు విచారణ సందర్భంగా రేవంత్ చెప్పానన్నారు. నేరస్థులను విచారించకుండానే కేటీఆర్ పూర్తి సమాచారం చెప్పారని.. కేటీఆర్ నుంచి సిట్ అధికారులు ఎందుకు సమాచారాన్ని సేకరించలేదని రేవంత్ ప్రశ్నించారు.

దేశ రాజధానిలో 'పోస్టర్' వార్..!

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో కొంతకాలంగా ఆమ్‌ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. మొన్నటి వరకు స్థానిక ఎన్నికలు, నేతలపై కేసుల విషయంలో వివాదం చోటు చేసుకోగా.. తాజాగా అగ్రనేతల పోస్టర్ల వ్యవహారం దుమారం రేపుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో ఇటీవల పోస్టర్లు వెలిసిన రెండు రోజులకు కేజ్రీవాల్ వ్యతిరేక పోస్టర్లు కనిపిస్తున్నాయి. 'అరవింద్ కేజ్రీవాల్ హఠావో

..మిగతా 2లో

మంచిమాట

మీరు ఒక పనిని చేయగలను అని నమ్మితే సగం పని పూర్తయినట్లే.

శుభోదయం

మన డేటాను అమ్మేస్తున్నారు

దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది వ్యక్తిగత డేటా చోరీ

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

అతిపెద్ద సైబర్ స్కామ్‌ను బయటపెట్టిన సైబరాబాద్ పోలీసులు

ఆరుగురు నిందితుల అరెస్ట్

హైదరాబాద్, మార్చి 23 (మనం న్యూస్): దేశంలో అతిపెద్ద సైబర్ స్కామ్‌ను సైబరాబాద్ పోలీసులు బట్టబయలు చేశారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది వ్యక్తిగత డేటాను చోరీ చేసిన ముఠాను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. 16 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత డేటాను చోరీ చేసి విక్రయించినట్లు గుర్తించారు. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో వందల సంఖ్యలో కేసులు నమోదైన క్రమంలో ఈ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. సైబరాబాద్ పరిధిలో ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. నాగ్‌పూర్,

..మిగతా 2లో

నేటి నుండి రంజాన్ నెల ప్రారంభం

ముస్తాబైన మసీదులు

2

ఒక నెలపాటు ఉపవాసాలు

పేపర్ లీకేజీ కేసు.. ముగ్గురికి 14 రోజుల రిమాండ్

హైదరాబాద్, మార్చి 23 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసులో నాంపల్లి కోర్టు ముగ్గురికి రిమాండ్ విధించింది. ఈ కేసులో గురువారం అరెస్టయిన రమేశ్, సురేశ్, షమీమ్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. 2013లో గ్రూప్-2

..మిగతా 2లో

140 రోజుల తర్వాత అత్యధిక కరోనా కేసులు

న్యూఢిల్లీ, మార్చి 23: భారతదేశంలో మరోసారి కరోనా పడగవిప్పుతోంది. నెమ్మదిగా కేసుల సంఖ్యలో పెరుగుదల కనిపిస్తోంది. కొన్నాళ్ల క్రితం కేసుల సంఖ్య కేవలం వెయ్యికి దిగువన మాత్రమే ఉండేవి. అయితే తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించిన గణాంకాల ప్రకారం గత రెండు రోజుల్లో 1000 పైగా కేసులు నమోదు అయ్యాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 1300 కరోనా కేసులు నమోదు అయ్యాయి. 140 రోజుల తర్వాత ఇదే అత్యధికం. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రల్లో ఒక్కొక్కరు మరణించారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,30,816కి పెరిగింది. దేశంలో ఇప్పటి వరకు 4.46 కోట్లు (4,46,99, 418) కరోనా కేసులు నమోదు అయ్యాయి. వీరిలో 4,41,60,997 మంది మహమ్మారి బారి నుంచి కోలుకున్నారు. యాక్టివ్ కేసుల సంఖ్య 7,605కు చేరింది. డైలీ పాజిటివిటీ రేటు 1.46 శాతం ఉండగా.. వీక్లీ పాజిటివిటీ రేటు 1.08 శాతంగా ఉంది. మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 0.02 శాతం ఉండగా.. రికవరీ రేటు 98.79 శాతంగా ఉంది. ఇప్పటి వరకు 92.06 కోట్ల పరీక్షలు నిర్వహించారు. గడిచిన 24 గంటల్లో 89,078 చేశారు. మొత్తం మరణాల శాతం 1.19 శాతంగా ఉంది. దేశంలో వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా 220.65 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్లు అందించారు.

అప్పు చెల్లించకుండా.. విదేశాల్లో మాల్యా ఆస్తులు కొన్నాడు

(మొదటిపేజీ తరువాయి)

ఎగవేతకు పాల్పడినట్లు సీబీఐ ఆరోపించింది. ఈ మేరకు ముంబయి కోర్టులో తాజాగా విదేశాల్లో మాల్యా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలతో ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. 2015-16 మధ్య కాలంలో మాల్యా ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లలో రూ. 330 కోట్ల విలువైన ఆస్తులను కొనుగోలు చేసినట్లు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఆ సమయంలో కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొనసాగుతున్నప్పటికీ, మాల్యా విదేశాల్లో ఆస్తులు కొనుగోలు చేశారని తెలిపింది.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం మాల్యా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాన్ని చెల్లించేందుకు అవసరమైన మొత్తం 2008, 2017లో ఆయన వద్ద ఉందని సీబీఐ పేర్కొంది. కానీ, ఆయన రుణం తిరిగి చెల్లించకుండా, వ్యక్తిగత ఆస్తులు కొనుగోలు చేయడంతో పాటు, కొంత మొత్తం నగదును స్విట్జర్లాండ్‌లోని తన పిల్లల ఖాతాల్లోకి బదిలీ చేశారని ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. కోర్టు అనుమతితో వివిధ దేశాల్లో విజయ్ మాల్యాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను సీబీఐ సేకరించింది. వాటి ఆధారంగా ముంబయి కోర్టులో తాజాగా ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఫ్రాన్స్‌లో సుమారు 35 మిలియన్ యూరోల విలువైన ఆస్తిని కొనుగోలు చేసిన మాల్యా, దానికి 8 మిలియన్ యూరోలను తన బంధువులకు చెందిన జిజ్మో హోల్డింగ్స్ ద్వారా చెల్లించినట్లు సీబీఐ పేర్కొంది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం ఐడీబీఐ బ్యాంకు నుంచి రుణం తీసుకుని మోసం చేసిన కేసులో విజయ్ మాల్యాతో పాటు బ్యాంకు మాజీ జనరల్ మేనేజర్ బుద్ధదేవ్ దాస్ గుప్తాను పేరును కూడా సీబీఐ తాజా ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. విదేశాల్లోని వివిధ సంస్థల నుంచి సేకరించిన ఆధారాల ప్రకారం 2008-2012 మధ్య కాలంలో ఫోర్స్ ఇండియా ఫార్మాలా వన్ బృందానికి మాల్యా అధిక మొత్తంలో చెల్లింపులు చేశారని తెలిపింది. రూ.9వేల కోట్ల రుణ ఎగవేత ఆరోపణలతో దేశం విడిచి వెళ్లిపోయిన మాల్యా.. 2016 నుంచి యూకేలో ఉంటున్నారు. ఆయనను భారత్‌కు అప్పగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అయితే, పలు కారణాలు చెబుతోన్న విజయ్ మాల్యా.. అక్కడే తలదాచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

త్వరలో మరో పెద్ద నివేదిక

(మొదటిపేజీ తరువాయి)

అదానీ అంతర్జాతీయ సంపన్నుల జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు. తదుపరి గ్రూప్ కంపెనీలతో పాటు ఆయన వ్యక్తిగత సంపద సైతం కరిగిపోయింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని.. ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు 2023 జనవరి 23న సుదీర్ఘ నివేదికను విడుదల చేసింది. పన్నుల విషయంలో స్నేహపూరితంగా ఉండే కరేబియన్ దీవులు, మారిషస్, యూఏఈ... తదితర దేశాల్లో అదానీ కుటుంబం పలు డొల్ల కంపెనీలను నియంత్రిస్తున్నట్లు ఆరోపించింది. వీటి ద్వారానే అవినీతి, అక్రమ నగదు బదలాయింపులకు పాల్పడుతున్నట్లు తెలిపింది. అదానీ గ్రూప్‌లోని మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్లతో పాటు డజన్ల కొద్దీ వ్యక్తులతో మాట్లాడి, వేలకొద్దీ పత్రాలను, దాదాపు ఆరు దేశాల్లో కంపెనీ కార్యాలయాలను పరిశీలించాకే ఈ పరిశోధన నివేదికను వెల్లడిస్తున్నామని హిండెన్‌బర్గ్ తెలిపింది.

కరిగిపోతున్న హిమానీనదాలు

(మొదటిపేజీ తరువాయి)

సింధు, గంగా, బ్రహ్మపుత్ర వంటి హిమాలయ నదులలో నీటి ప్రవాహం తగ్గుతుందని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు. అంతర్జాతీయ హిమానీనదాల సంరక్షణ సంవత్సరం సందర్భంగా బుధవారం నిర్వ హించిన కార్యక్రమంలో గుటారెస్ ఈ ప్రకటన చేశారు. పాకిస్థాన్ తరహాలో వరదలు వస్తాయని హెచ్చరించారు.గుటెర్రెస్ మాట్లాడుతూ, 'భూమిపై జీవించడానికి హిమానీనదాలు చాలా అవసరం. ప్రపంచంలో 10 శాతం హిమానీనదాలు ఉన్నాయి. హిమానీనదాలు ప్రపంచానికి ప్రధాన నీటి వనరులు కూడా. మానవ కార్యకలాపాలు గ్రహం ఉష్ణోగ్రతను ప్రమాదకరమైన కొత్త స్థాయిలకు తీసుకువెళుతున్నాయని, కరిగిపోతున్న హిమానీనదాలు అత్యంత ప్రమాదకరమైనవి అని గుటెర్రెస్ ఆందోళన వ్యక్తం చేశారు. అంటార్కిటికా ప్రతి సంవత్సరం సగటున 150 బిలియన్ టన్నుల మంచును కోల్పోతోంది. అయితే గ్రీన్‌లాండ్ మంచు మరింత వేగంగా కరుగుతోంది. అక్కడ ప్రతి సంవత్సరం 270 బిలియన్ టన్నుల మంచు కరుగుతోంది.ఆసియాలోని 10 ప్రధాన నదులు హిమాలయ ప్రాంతంలో ఉద్భవించాయి. దాని పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న 1.3 బిలియన్ల ప్రజలకు నీటిని సరఫరా చేస్తాయి. రాబోయే దశాబ్దాలలో హిమానీనదాలు, మంచు పలకలు తగ్గుముఖం పట్టడంతో, సింధు, గంగా, బ్రహ్మపుత్ర వంటి ప్రధాన హిమాలయ నదులు ప్రభావం చూపుతాయి. వాటి నీటి ప్రవాహం తగ్గుతుందని గుటెర్రెస్ చెప్పారు. హిమాలయాలపై కరిగిపోతున్న మంచు కారణంగా పాకిస్థాన్లో వరద పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రపంచం ఇప్పటికే చూసిందన్నారు. అదే సమయంలో సముద్ర మట్టాలు పెరగడం, ఉప్పు నీటి ప్రవేశం ఈ భారీ 'డెల్టా'లలోని పెద్ద భూ భాగాలను నాశనం చేస్తాయి. ఐక్యరాజ్యసమితి 2023 వాటర్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. వాటర్ కాన్ఫరెన్స్ లాంఛనంగా ఐక్యరాజ్యసమితి నీరు, పారిశుధ్యంపై చర్య కోసం దశాబ్దంలో (2018-2028) చేయవలసిన పనుల మధ్య-కాల సమీక్షను ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఈ సదస్సు ఇంకా కొనసాగుతోంది. తజికిస్థాన్, నెదర్లాండ్స్ దీనికి ఆతిథ్యం ఇస్తున్నాయి.

పేపర్ లీకేజీ కేసు.. ముగ్గురికి 14 రోజుల రిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగం పొం దిన షమీమ్‌కు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 127 మార్కులు, టీఎస్పీ ఎస్సీలో పొరుగుసేవల ఉద్యోగిగా పని చేస్తున్న రమేశ్‌కు 122 మార్కులు వచ్చినట్లు సిట్ బృందం గుర్తించింది. లీకేజీ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న రాజశేఖర్ నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం తీసుకున్నట్లు షమీమ్ తెలిపాడు. దీనికోసం డబ్బులేమీ తీసుకోలేదని చెప్పాడు. దీంతో షమీమ్ ఇచ్చిన ఆధారాల మేరకు వీరిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. అనంతరం నిందితులను నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు కోర్టు ఆదేశాలతో నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఒక్కో ఎకరానికి.. రూ.10 వేల నష్టపరిహారం

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు. ఈ దేశంలో ఓ పాలసీ లేదని, ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు లాభం చేసేవి లేవన్నారు. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలన్నారు. గతంలో జరిగిన నష్టాలకు సహాయం కోసం నివేదికలు పంపితే కేంద్రం నుండి సహాయం రాలేదని, అందుకే ఈసారి కేంద్రానికి నివేదిక పంపాలని అనుకోవట్లేదని సీఎం తెలిపారు. భగవంతుడు తెలంగాణకు ఆర్థిక శక్తి ఇచ్చాడని, మా రైతులను మేమే కాపాడుకుంటామని, వంద శాతం మేమే ఆదుకుంటామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333 లు, వరి చేళ్లకు రూ. 5,400 లు, మామిడి తోటలకు రూ. 7,200 ఇస్తామని స్కీంలో ఉందన్నారు. ఇది ఏ మూలకు సరిపోదు కాబట్టి రైతులను మేమే ఆదుకుంటామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్లు, వాటర్ సెస్ బకాయి రద్దు చేసి రైతులను ఆదుకోవడం వల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే బాగుపడుతుందన్నారు. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం కానివ్వమని సీఎం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు నిరాశపడొద్దని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవరూ ఇయ్యలేరని, రైతులు మళ్లీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయ సహకారాలు అందించాలని, అందుకే ఎకరానికి 10వేలు ప్రకటిస్తున్నానని, వెంటనే వీటిని అందజేస్తామని ఆయన అన్నారు. స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కౌలు రైతులను కూడా ఆదుకుంటామని, ఈ డబ్బును నేరుగా రైతులకు ఇవ్వకుండా, ప్రతి రైతుతో పాటు కౌలు రైతులను కూడా పిలిపించి ఆదుకునేలా కలెక్టర్ కు ఆదేశాలిస్తామని అన్నారు. పంటకు పెట్టుబడి పెట్టింది కౌలు రైతులే కాబట్టి వాళ్లకు న్యాయం జరిగేలా చూస్తామని, జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా, రబ్బర్ బంతి తిరిగొచ్చినట్లుగా, భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో రైతులు ముందుకు పోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దని సీఎం రైతుల్లో భరోసా నింపారు. రాష్ట్రంలో పంట దెబ్బతిన్న 2.28 లక్షల ఎకరాలకు రూ. 228 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్ కుమార్, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, మెచ్చ నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు..

ఇటీవల కురిసిన అకాల వడగళ్ల వానకు మండలంలోని అన్ని రకాల పంటలు ధ్వంసమైనందున పంచాయతీ రాజ్ మరియు ఆర్‌డబ్ల్యూఎస్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలోని పోచారం గ్రామ శివారు వద్ద రెడ్డికుంట తండా పరిసర ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో ముచ్చటిస్తూ వరి, మిర్చి, మామిడి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నష్టపోయాయని రైతులు తమ గోడును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఒక రైతు బిడ్డనే అని, వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి మరియు దయాకర్ రావు కూడా వ్యవసాయ రైతులే అని, మాకు వ్యవసాయదారుల కష్టాలు తెలుసు కాబట్టే వ్యవసాయాన్ని కిందికి పడనీయొద్దువెనకకు పోనీయొద్దు అని, హైదరాబా దులో కూర్చొని 10వేలు ప్రకటించగలను కానీ, రైతులందరికీ ధైర్యం చెప్పడానికే మీ ముందుకు వచ్చానని మునుపటిలాగా ప్రకటించిన ఆరు నెలలతో సంవత్సరానికి పంట నష్టపరిహారం అందేదని, దొంగలు పడ్డంక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు కాకుండా ఇప్పుడు ఇచ్చే పంట నష్టపరి హారం తొందరగానే మీ అకౌంట్లోకి పడతాయని, అదేవిధంగా కౌలు రైతుల కు కూడా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేసీఆర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి,ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, సీఎం ఓఎస్డి స్మితసబర్వాల్, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మండలంలో పంటల పరిశీలన

అకాల వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం పరిశీలించారు. సీఎంకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిపిలు, ఇతర ప్రముఖుఘన స్వాగతం పలికారు. నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం అడవి రంగాపురం గ్రామంలో పర్యటించి పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడారు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకుంటామని భరోసానిచ్చారు నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ 10000/- చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అందరూ తెలంగాణ రైతులే కాబట్టి, కౌలు రైతులను కూడా ఆదుకోవాలని తెలియజేసుకుంటున్నాను కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడం లేదుకాబట్టి మన రైతులను మనమే కాపాడుకుందాం అనే ఉద్దేశంతో నష్టపరిహారం మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం మాత్రమే భరిస్తుంది నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ 10000/- చొప్పున నష్టపరిహారం చెల్లిస్తాము నష్ట పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. రైతులకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను రైతులు ఎలాంటి ప్రకతి వైపరీత్యాలకు అధైర్య పడకుండా ముందుకు సాగాలని దానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

పంట నష్టంపై కేంద్రాన్ని ఆర్థించేది లేదు

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తెలంగాణలో జరిగిన పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపి వారిని ఆర్థించేది లేదని, రాష్ట్రంలోని రైతులతో పాటు కౌలు రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. అన్నదాతలకు అందించేదాన్ని నష్టపరిహారం అనరని, దాన్ని సహాయ పునరావాస చర్యలుగా పరిగణిస్తామన్నారు. సిఎం కెసిఆర్ కరీంనగర్ జిల్లాలోని పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వర్షప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం నుండి ఖమ్మం, వరంగల్, మహబూబాద్ జిల్లాల్లో పర్యటించిన కెసిఆర్ మధ్యాహ్నం 4 గంటలకు హెలికాప్టర్ ద్వారా జిల్లాలోని రామడుగు మండలం లక్ష్మీపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సిఎం కెసిఆర్ రైతులతో మాట్లాడి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు అండగా నిలిచే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవన్నారు. భారతదేశంలో కొత్తగా వ్యవసాయ పాలసీ రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పుడు దేశంలో ఒక డ్రామా నడుస్తోందని, ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగానే తాము పంట నష్టంపై వారికి నివేదిక పంపాలనుకోవడం లేదని, రాష్ట్ర రైతులను తామే వంద శాతం కాపాడుకుంటామని వ్యాఖ్యానించారు.

రోగులతో ఆత్మీయంగా మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ వైద్యబృందం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.

సేవలపై ఆరా..

గర్భిణులు వ్యాయామం చేసేలా ఒక నర్సును ఏర్పాటు చేయాలని.. లేదంటే వార్డులోని ఓ హాల్లో ధ్యానం చేసేలా టీవీ స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ కిశోర్‌కు సూచించారు. ఆసుపత్రిలో గత నెల డెలివరీల సంఖ్య 380 ఉందని దాన్ని రెట్టింపు చేసేలా, గర్భిణులకు అవగాహన కల్పించేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ అనే మాట ఉండొద్దని అందుకు అవసరమయ్యే పరికరాలు కొనుగోలు చేయాలని, దానికి ఆసుపత్రి వద్ద నిధులు ఉన్నాయని వాటిని ఖర్చు చేసుకోవాలని చెప్పారు.

మాట్లాడే పద్ధతి బాగోలేదని ఫిర్యాదులు వస్తున్నయ్..

ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సేవలు అందుబాటులో ఉండాలని అవసరమైన మేరకు సర్జరీలు నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో 80 శాతం బాగుందని మిగిలిన 20 శాతం ఎక్కడికి పోతుందో సిబ్బంది అధికారులు ఆరా తీసి వాటిని సరి చేసుకోవాలని సూచించారు. నంగునూరు మండలంలోని ఘనపూర్‌లో మహిళలను డెలివరీ ఎక్కడికి వెళ్లారని అడిగితే, ప్రైవేట్ మెడికల్ కళాశాల తదితర ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారని తెలిపారు. ఎందుకు వెళ్లారు అని అడిగితే ఆసుపత్రిలో సిబ్బంది మాట్లాడే తీరు బాగోలేదని చెప్పినట్లుగా మంత్రి ప్రస్తావించారు. ప్రతి ఒక్కరు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలని మరోసారి తన వద్దకు ఇలాంటి ఫిర్యాదు రావద్దని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, ఆసుపత్రి సూపరింటెండెంట్ కిశోర్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి రంజాన్ నెల ప్రారంభం

నల్లగొండ, మార్చి 23 (మనం ప్రతినిధి): ముస్లింలకు పవిత్రమైన రంజాన్ నెల నేటి నుండి అనగా 24వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఒక నెలపాటు ఉపవాసాలు కొనసాగనున్నాయి. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఉపవాసాలు కొనసాగనున్నాయి. పవిత్రమైన రంజాన్ మాసంలో 14 సంవత్సరాల వారి నుంచి వయసు నిండిన ముసలి వారి వరకు ఉపవాసాలు ఉంటారు. ప్రతిరోజు ఉపవాసాలు ఉంటూ లోక సంక్షేమం కోసం వారు ప్రార్థనలు చేస్తారు. ప్రతిరోజు మసీదులలో ఐదు పూటలు నమాజు చేయడంతో పాటు ఖురాన్ పఠనం చేస్తారు. దీనితో పాటు ప్రతిరోజు రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ప్రత్యేకమైన తరావి నమాజు చేస్తారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా అలంకరించారు. మసీదులలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. మసీదుల ప్రాంగణాలలో షామియా నాలు, షెడ్లు వేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ నకిరేకల్ నార్కెట్పల్లి చిట్యాల దేవరకొండ సూర్యాపేట కోదాడ భువనగిరి ఆలేరు పట్టణాలలోని మసీదులతో పాటు ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉన్న మసీదులను గ్రామాల్లో ఉన్న మసీదులను అందంగా అలంకరించారు. రంజాన్ కోసం వెలసిన హరీస్ సెంటర్లు -- హరీస్ కోసం చికెన్ హరీస్ సెంటర్లు వేలాసాయి. చికెన్, మైదా పిండి, మసాలా పదార్థాలు కలిపి తయారు చేస్తారు. ఇందులో పౌష్టిక పదార్థాలు కలిపి చేస్తారు. రంజాన్ ఉపవాసాలు ఇది చాలా బలాన్ని ఇస్తుంది. రీసెంట్లను గత మూడు నాలుగు రోజుల నుండి ఉమ్మడి జిల్లాలోని కోదాడ సూర్యాపేట తిరుమలగిరి నల్గొండ మిర్యాలగూడ నార్కెట్‌పల్లి చిట్యాల హాలియా చండూరు దేవరకొండ పట్టణాలలో ఏర్పాటు చేశారు.

మన డేటాను అమ్మేస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీతో పాటు ముంబైకి చెందిన ముఠాగా గుర్తించినట్లు చెప్పారు. ఆర్మీకి చెందిన రెండున్నర లక్షల మంది డేటా కూడా చోరీ అయినట్లు నిర్ధారించారు. ఈ మేరకు వివరాలను సీపీ మీడియాకు వెల్లడించారు. 'దేశ భద్రతకు భంగం కలిగేలా సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత డేటాను అపహరిస్తున్నారు. బీమా, లోన్లకు అప్లై చేసిన నాలుగు లక్షల మంది డేటా చోరీకి గురైంది. కోట్లాదిగా సోషల్ మీడియా ఐడీలు, పాస్‌వర్డ్‌లు కూడా లీకయ్యాయి. ఆర్మీకి చెందిన రెండున్నర లక్షల మంది డేటా, ఢిల్లీలో 35 వేల మంది ప్రభుత్వ ఉద్యోగుల డేటా చోరీకి గురైంది. కేటుగాళ్లు ఇన్సూరెన్స్, క్రెడిట్ కార్డులు, లోన్ అప్లికేషన్ల నుంచి వివరాల సేకరిస్తున్నారు. డేటా చోరీ గ్యాంగ్‌లకు ఆయా కంపెనీల్లో కొందరు ఉద్యోగులు సాయం చేస్తున్నారు. సెక్యూరిటీ ఉందనుకున్న బ్యాంక్ అకౌంట్ల నుంచి కూడా నేరగాళ్లు చోరీలకు పాల్పడుతున్నారు. సేకరించిన వ్యక్తిగత డేటాను విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. ఇప్పటికే పలు ముఠాలను అరెస్ట్ చేశాం' అని సీపీ వివరించారు.

అశ్లీల సందేశాలు.. పాక్ నుంచి ఆయుధాలు

(మొదటిపేజీ తరువాయి)

కోసం సంబం ధాలు పెట్టుకొంటున్నట్లు అతడు చెబుతున్న మాటలు ఉన్నాయి. ఈ మహిళల్లో కొందరు వివాహితలు కూడా ఉన్నట్లు గుర్తించారు. అతడి ఇన్‌స్టాగ్రామ్ సందేశాల్లో ఓ మహిళను వివాహేతర సంబంధం గురించి అడుగుతు న్నట్లు ఉంది. తాజాగా అమృత్‌పాల్ తన బైకును మరో వాహనంపై పెట్టి ప్రయాణిస్తున్న చిత్రాలను పోలీసులు గుర్తించారు. అతడి భార్య, తల్లిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

పాకిస్థాన్ నుంచి ఆయుధాలు..

అమృత్‌పాల్ పాకిస్థాన్ నుంచి ఆయుధాలు సేకరించే పనిలో ఉన్నాడని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ఇంటెలిజెన్స్ అధికారి ఆంగ్లవార్తా సంస్థ 'ఎన్డీటీవీ'కి వెల్లడించారు. దీంతోపాటు పంజాబ్‌లో కల్లోలం సృష్టించాలనే ప్రణాళికతో అతడు పనిచేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. అమృత్‌పాల్ సింగ్ పాక్ ఐఎస్ఐ సాయంతో తెప్పించిన ఆయుధాలను డీఅడిక్షన్ సెంటర్లు, జల్‌పూర్ ఖేడ

కొవ్వూరు రైల్వే లైన్ సంగతేమిటో తేల్చండి

- కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏవి?
- కొత్తగా ఎన్ని రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేశారు?
- లోక్‌సభలో రైల్వే ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు లిఖితపూర్వక ప్రశ్న

ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) : దేశ వ్యాప్తంగా కొత్తగా ప్రతిపాదించిన, మంజూరు చేసిన కొత్త రైల్వే ప్రాజెక్టుల వివరాలను రాష్ట్రాల వారీగా తెలియజేయాలని లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా తెలంగాణలో భద్రాచలం రోడ్డు – సత్తుపల్లి రైల్వే మార్గానికి సంబంధించి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరించాలని కోరారు. ఈ రైలు మార్గానికి ఎన్ని నిధులు కేటాయించారో వెల్లడించాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలు, భద్రాచలం పుణ్యక్షేత్రం, అంతర్గత గిరిజన ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే ఈ రైలు మార్గాన్ని కొవ్వూరు వరకు పొడిగించే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. అయితే భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ కోసం తాను ఎన్నో ఏళ్లుగా నామ నాగేశ్వరరావు పోరాడుతున్న విషయం తెలిసిందే. ఈ రైల్వే లైన్ కోసం ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని,రైల్వే మంత్రిని కలసి, లేఖలు అందజేయడం జరిగింది. ఫలితంగా నత్తుపల్లి వరకు రైల్వే మార్గాన్ని పూర్తి చేసి, ప్రారంభించిన కేంద్రం కొవ్వూరు వరకు రైల్వే లైన్ ను పొడిగించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నామ పేర్కొన్నారు.ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రాల వారీగా కాకుండా జోన్ల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెబ్సైట్లో పొందుపర్చినట్లు చెప్పుకొచ్చారు. భద్రాచలం రోడ్ – సత్తుపల్లి రైల్లే లైన్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో కొంత పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, పెండింగ్ లో ఉందన్నారు. భూసేకరణ, అటవీ శాఖ క్లియరెన్స్, నహ భాగస్వామ్యం,అందుకు సంబంధించిన వాటా మొత్తాన్ని జమ చేయడం, చట్టబద్ధమైన అనుమతులు, భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలపై ఆధారపడి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కానీ మంత్రి సమాధానంలో కొత్త ప్రాజెక్టుల వివరాలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, నిధుల వివరాలు అడిగితే వెల్లడించలేదని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కొత్తగూడెం భజన మందిర్ దేవాలయానికి పూర్వవైభవం తీసుకువస్తా

- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- భక్తుల కోరిక మేరకు గుడి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తా
- భజన్ మందిర్ గుడిలో సాయిబాబా గుడి నిర్మాణానికి శంకుస్థాపన

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) : కొత్తగూడెం మున్సిపాలిటీ భజన మందిర్ గుడిలో నూతన సాయిబాబా గుడి నిర్మాణానికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, కొత్తగూడెం భక్తుల కోరిక మేరకు భజన మందిర్ గుడి పూర్వవైభావానికి పూర్తిగా సహకరిస్తానని, ఎన్నో ఏళ్ల నాటి గుడి భజన మందిర్ గుడి అని ఎమ్మెల్యే వనమా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఈవో చంద్రశేఖర్, కౌన్సిలర్లు రుక్మేందర్ బండారి, బాలిశెట్టి సత్యభామ, అంబుల వేణు, బిఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, బీమా శ్రీధర్,రావి రాంబాబు,యూసుఫ్, క్లాసిక్ దుర్గ, పూర్ణ, రజినీ కాంత్, నరసింహ, ఖాళీ, తిరుపతి, రాజు, పల్లపోతు సాయి, శ్రీనివాస్, అరుణ్, గుడి పూజారులు ఓం ప్రకాష్, దినేష్, రమణా చార్యులు, మధు, మూర్తి, పవన్, సాయి సమాజ్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి తో కూడిన నాణ్యమైన భోజనం అందించాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.గురువారం సిరిసిల్ల పట్టణం పెద్దూరు మహాత్మా జ్యోతిబా పూలే టీఎస్ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలనుజిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు.అనంతరం గురుకులంలో నీ మరుగుదొడ్లను పరిశీలించారు. కొన్ని టాయిలెట్ బ్లాక్ లలోనల్లాలను రిపేర్ చేయించాలనీ తెలిపారు. గురుకులంలోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తరగతి గదుల్లో బోధన జరుగుతున్న తీరు ను పరిశీలించారు. భోజనానికి సంభందించిన మెనూ ను తప్పనిసరిగా పాటించాలని వసతి గృహం సిబ్బందిని ఆదేశించారు. నిత్యావసరాల స్టాక్ ను రిజిస్టర్ లలో నమోదు లను పరిశీలించారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'అంత'...'సీన్' లేదు....!

- నిధులు ఉన్నా పూర్తికాని సీసీ కెమెరాల ఏర్పాటు
- పట్టణంలో నేరస్తుల ఉనికి పూర్తిస్థాయిలో తెలియని పరిస్థితి
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పోలీసులకు తప్పని ఇబ్బందులు
- సమన్వయ లోపంతో నిఘానేత్రాల మొరాయింపు
- అవాంచనీయ ఘటనల నియంత్రణకు అన్ని ప్రాంతాల్లో నిఘా అవశ్యం

సూర్యాపేట, మార్చి 23, మనం ప్రతినిధి: జిల్లా కేంద్రం.... అది నల్లగొండల ఉమ్మడిజిల్లాలోనే.... అతి పెద్ద మున్సిపాలిటీ పట్టణంగా గుర్తింపు ఉంది.....ఇక్కడ శాంతిభద్రతల విషయంలో జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్న జిల్లా కేంద్రంలో ఎదోఒక ప్రాంతంలో చెదురుమదురు సంఘనటలు జరుగుతునే ఉన్నాయి.... రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజవర్గంలో ఉన్న సమయంలో ఇక్కడే క్యాంపు కార్యయలంలో ఉంటారు.... సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎల్లవేళల శాంతి భద్రతలు ఉండేందుకు ప్రభుత్వం.... మూడో కంటితో నిఘాను ఏర్పాటు చేసేందుకు సిద్దమైనప్పటికి సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పూర్తి స్థాయిలో పనులు చేయకుండా కొంత పనిని పెండింగ్‌లోనే పెట్టడంతో జిల్లా కేంద్రంలో ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో తెలుసుకోలేని పరిస్థితి జిల్లా పోలీస్ యంత్రాంగానికి సిబ్బందికి ఎదురవుతుంది... పట్టణంలో జరిగే చిన్నచి తక సంఘటనలు అయిన కెమెరాలో బంధించేందుకు సర్కార్‌కు సిద్దమై ఎంపి నిధుల నుండి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూ. 44 లక్షల వ్యయంతో సిసి కెమెరాలను అమర్చేందుకు ప్రభుత్వం సిద్దమైంది... కాని ఆచరణలో మాత్రం ఒక్క అడుగుముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న చందంగా పరిస్థితి దాపరించింది. జిల్లా కేంద్రంలో ప్రజల భద్రత దృష్ట్య ఎంపి నిధుల నుండి రూ. 44 లక్షలు గత 2022 సంవత్సరంలో సిసి కెమెరాల ఏర్పాటుకు విడుదలైన విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా ప్రతి ప్రధాన కూడళ్లతో పాటు సమస్యత్మక ప్రాంతాలు... జనారణ్యం అధికంగా తిరుగుతున్న ప్రాం తాలతో పాటు జాతీయ రహదారిపై సిసి కెమెరాలు అమర్చేందుకు 300 నిఘానేత్రాలు ఏర్పాటుకు మున్సిపల్ శాఖ సిద్దమైంది. కానీ సంవత్సరకాలం దాటిన నేటికి 219 కెమెరాలు మాత్రమే అమర్చారు. ఇందులో కొన్ని నిఘానేత్రాలు పలు ప్రాంతాలలో పని చేయకపోవడం గమనార్హం... మిగిలిన 81 కెమెరాలను అమర్చాల్సి ఉంది. కానీ సిసి కెమెరాల అమర్చే కాంట్రక్టర్ నిర్లక్ష్ యంతో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేకపోయారనేది బహిరంగా రహస్యం.. అమర్చిన కెమెరాలలో జాతీయ రహదారి, ఇంజనీరింగ్ కాలేజీ, రాఘవప్లాజా, 60 ఫీట్ల రోడ్డు ఎంట్రెన్స్, పిఎస్సార్ సెంటర్, పూలసెంటర్, పాత బస్టాండ్,చర్చికంపౌండ్, ఎస్వీ కళశాల, హైటెక్ బస్టాండ్, జమ్మిగడ్డ, గిరినగర్ ఏరియాల్లో ఏర్పాటు చేసిన అవి పనిచేయకపోవడం గమనార్హం... అయితే పిస్సార్ సెంటర్‌లో సిసికెమెరాల బాక్స్‌ను అమర్చి కనెక్షన్ ఇవ్వకలేదు. ఇంత జరుగు తున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకునీ రెత్తినట్లువ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైన సంబంధిత పోలీస్, మున్సిల్ శాఖలు సమన్వయంతో కలిసి పెండింగ్‌లో ఉన్న నిఘానేత్రాలను అమర్చడంతో పాటు మోరాయిస్తున్న కెమెరాలను తీసివేసి కొత్తవాటిని అమర్చడం, మరమత్తులు చేయించాలని పట్టణ ప్రజలు కొరుతున్నారు...

పోలీసుల కలవరం

జిల్లా కేంద్రంలో ఏదో ఒక ప్రాంతంలో నిత్యం సంఘనటలు చోటు చేసుకుంటు పోలీసులను కలవరానికి గురి చేస్తున్నాయి.. ముఖ్యంగా సమస్యత్మక ప్రాంతాలైన జనగాం క్రాస్‌రోడ్డులో కొన్ని రోజుల క్రితం ఒక యువకుని కిడ్నాప్, హత్య జరిగిన విషయం తెలిసిందే... ఆ ప్రాంతంలో సిసి కెమెరా ఉన్న దానికి ప్లెక్సీ అడ్డం రావడంతో పోలీసులు కేసు చేధనలో త్వరిత గతిన పురోగతి సాధించలేకపోవడం, అలాగే మినిట్యాంక్ బండ్ తరుచు బలవంతంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఇలాంటి ప్రాంతాలలో తప్ప మిగిలిన ప్రదేశాలలో సిసి కెమెరాలు అమర్చిన అవి మోరాయించడంతో జరిగిన సీన్ అంతా పోలీసులకు లభించని పరిస్థితి ఏర్పడుతుంది. ఏది ఏమైనప్పటికి పట్టణంలో అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు పని చేసేలా, అదేవిధంగా అవిలేని ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేసేవిధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని విశ్లేషకులు అంటున్నారు...

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు జారీ చేస్తాం

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- సీఎం చొరవతో ప్రత్యేక జీవో నంబర్ 28 విడుదల
- 100 గజాల లోపు నిర్మాణాలకు ఉచితం - ఆపైన నామమాత్రం రుసుము
- జూన్ 2, 2014 నుండి జూన్ 2 2020 వ తేదీ మధ్యలో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి) : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు జారీ చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు . గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిఓ 28 పై సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూములకు ఇళ్ల స్థలాల పట్టాలు జారీ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 , 2022 వ సంత్సరాలలో రెండు దశలుగా జిఓ 76 ప్రకారం సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూముల్లో నివాసాలు , వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు . జూన్ 2 , 2014 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుని అంతకుముందు ఇళ్లు , వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేశామని చెప్పారు . వివిధ కారణాల వల్ల వాటిలో కొన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురికాగా, వారికి కూడా ఇంటి పట్టాలు జారీ చేయాలని , 2014 తరువాత ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు జారీ చేయుటకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ నెల 17 వ తేదీన ప్రత్యేకంగా ప్రభుత్వం జిఓ నెం . 28 విడుదల చేసినట్లు చెప్పారు . ఈ జిఓ ప్రకారం జూన్ 2 , 2014 నుండి జూన్ 2 , 2020 వ తేదీ మధ్యలో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు . ఏప్రిల్ 1 వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు . ఏప్రిల్ 1 వ తేదీ నుండి జూన్ 30 వ తేదీ వరకు దరఖాస్తులు చేయడానికి అవకాశం ఉందని, ఈ మూడు నెలల తదుపరి దరఖాస్తు చేయడానికి అవకాశం లేదని చెప్పారు . క్రమ బద్ధీకరణకు ఇదే చివరి అవకాశమని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు, విచారణ , క్రమబద్ధీకరణ పట్టాలు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని , ప్రజలు దళారులను ఆశ్రయించొద్దని , ఏదేని సలహాలు , సందేహాలుంటే తహసిల్దారును , ఆర్డీఓను సంప్రదించాలని చెప్పారు .

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . జిఓ నెం 76 ప్రకారం రెండు దశల్లో కొత్తగూడెంలో 8585 మంది , ఇల్లందులో 4666 , చుంచుపల్లిలో 3 , లక్ష్మీదేవిపల్లిలో 2 , దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 13257 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. విచారణనిర్వహించిన అనంతరం కొత్తగూడెంలో 5336 , ఇల్లందులో 2507 , మొత్తం 7843 మంది అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు . కొత్తగూడెంలో 3249 , ఇల్లందు 2159, చుంచుపల్లిలో 3 , లక్ష్మీదేవిపల్లిలో 2 , దమ్మపేటలో ఒక దరఖాస్తు మొత్తం 5414 తిరస్కరించినట్లు చెప్పారు . 6335 మంది లబ్దిదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేశామని, వారటిలో 6187 మంది ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 6 కోట్ల 53 లక్షల రూపా యలు ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు చెప్పారు . 876 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నాయని, 1047 పట్టాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని రానున్న 10 రోజుల్లో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన జిఓ ప్రకారం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు . జూన్ 2 , 2014 తదుపరి జూన్ 2 , 2020 లోపు ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు మూడు నెలల పాటు అవకాశం కల్పించినట్లు చెప్పారు. విచారణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలనుండి అభ్యంతరాలు స్వీకరణకు కొత్తగూడెం , ఇల్లందు తహసిల్దార్ కార్యాలయాల తో పాటు ఆర్డీఓ , కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వచ్చిన పిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదులు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యత పాటిస్తామని , ఎదైనా సమస్య ఉంటే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చునని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం జిఓ 58 , 59 ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దీనికి కూడా జూన్ 2 , 2014 నుండి జూన్ 2 , 2020 మధ్య ఇళ్లు నిర్మించుకున్న వారు అర్హులని చెప్పారు. 100 గజాలలోపు ఉంటే జిఓ 58 ప్రకారం ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తారని,100 గజాలకంటే ఎక్కువ ఉంటే నామమాత్రపు రుసుములో క్రమబ ద్ధీకరణ చేయనున్నట్లు ఆయన వివరించారు . గతంలో జిఓ 76 ప్రకారం దరఖాస్తు చేసుకు న్నవారిలో తిరస్కరణకు గురైన వారుతిరిగి దరఖాస్తు చేసుకో వాలని ఆయన చెప్పారు. చేసిన యజ మాని మరణిస్తే చట్టబద్ధంగా వారసులకు రిజిస్ట్రేష న్ చేయుటకు ప్రత్యేక అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిప ల్ చైర్మన్‌కాపు సీతాలక్ష్మి,అదనపుకలెక్టర్ వెంకటేశ్వర్లు , డిఆర్డీ అశోకచక్రవర్తి , ఆర్డీఓ స్వర్ణలత , కొత్తగూడెం మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్ , తహసిల్దార్లు శర్మ , క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వసంతి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఎర్రుపాలెం,మార్చి 23 (మనం న్యూస్): శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు నిర్వహించబడుతున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2 వ రోజు చైత్ర శుద్ధ తదియ గురువారం ఉదయం 8 గంటల నుండి అనుస్థానములు, గోపూజ, మండపారాధనలు, అగ్ని ప్రతిష్టపన కార్యక్రమములు, ఉదయం 9:30 నుండి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సపరింటెండెంట్ బి.శ్రీనివాస్, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్ మీడియా యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించిన ఎంపీ కవిత

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్): మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్ మీడియా యూట్యూబ్ ఛానెల్ ను ప్రారంభించి యాజమాన్యానికి సన్ మీడియా టీం కి శుభాకాంక్షలు తెలిపిన భారస జిల్లా అధ్యక్షురాలు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత, ఈ కార్యక్రమంలోభారస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డిముత్యం వెంకన్న గౌడ్ జడ్పీ కో ఆప్షన్ మహాబూబ్ పాషాషఫీ, సన్ మీడియా సీఈఓ సంస్థ నరేష్ ,భారత్ యాదవ్ మహేష్ రాజేష్ కార్తిక్ తదితరులు.

నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

బోనకల్, మార్చి 23 (మనం న్యూస్) : అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ్మినేని వీరభద్రం ఈ సందర్భంగా పలు సమ స్యలపై గురువారం వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలు, వడగల్లు, పిడుగులు పడటం వలన పెద్ద ఎత్తున పంటల నష్టం వాటిల్లింద న్నారు. 5 లక్షల ఎకరాలలో రూ 1250 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా ప్రకటించిం దన్నారు. కానీ వాస్తవం ఇందుకు రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. ఈనెల 16 నుండి 20 వరకు కురిసిన అకాల వర్షాల వలన 25 జిల్లాలలో దాదాపు 7 లక్షల ఎకరాలలో పంటలు నష్టం వాటిని తెలిపారు. పసుపు, మిరప, జొన్న, నువ్వు లు, పొద్దు తిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పండ్ల తోటలలో పుచ్చ, కర్బూజా, మామిడి పంటల దెబ్బతిన్నాయన్నారు. గొర్రెలు, మేకలు, ఎద్దులు, పిడుగులు వలన చనిపోయాయన్నారు. పిడుగు పడి కొత్తగూడెం మండలంలో ధరమ్ సోత్ శంకర్ మరణించాడని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, వరి, బొప్పాయి, మామిడి తోటల సుమారు 90,000 ఎకరాలలో పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలిపారు. పిడుగు పడి 1500 కోళ్లు మరణించాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో పిడుగు పడి మూడు గ్రామాలలో 13 దుక్కిటేట్లు మరణించాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. నష్టం మొత్తం గా రెండువేల కోట్లుగా ఉంటుందని తెలిపారు. కోతకు వచ్చిన పంటలు చేతికి రాకుండా పోయాయని తెలిపారు. వరి, మొక్కజొన్న , మిరప, పసుపు పంటలకు వేలకో ట్లలో పెట్టుబడులు పెట్టి అన్నదాతలు నష్టపోయా రన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్న విస్తీర్ణంలో 30 శాతం నష్టం జరిగినప్పటికీ 43, 424 మందికి చెందిన 57,855 ఎకరాలు మాత్రమే నష్టం జరిగి నట్లు అధికారులు ప్రకటించడం బాధాకరమ న్నారు. ఇదే సంవత్సరం వానాకాలంలో 12 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందు లో ఏడు లక్షల ఎకరాలలో పత్తి పంట దెబ్బతి న్నదన్నారు. ఆరుగురు రైతుల మరణించారన్నారు. వరి, పత్తి దిగుబడులు సగానికి సగం తగ్గాయి అన్నారు. మంత్రులు పర్యటించి వచ్చారన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కింద కేటాయించిన 629 కోట్లు కూడా విడుదల చేయలేదన్నారు. తెలంగా ణలో వడగండ్ల వానలు పరిపాటిగా మారిపో యా యని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద 2023 మార్చి 14న రూ.1816 కోట్లు విడుదల చేసిందన్నారు. కానీ అందులో తెలంగాణకు రూపాయి సహాయం కూడా ఇవ్వలేదని తెలిపారు. 2022-23 సంవత్సరంలో వానాకాలం, యాసంగి కలిపి నాలుగు వేల కోట్లు రైతులకు నష్టం వాటిల్లిందని ఆ విన్నపత్రంలో కోరారు. ప్రధానంగా కౌలు రైతుల తీవ్రంగా నష్టపోయారని, నేరుగా పంటల సాగుచేసిన కౌలు రైతులకే పరిహారం చెల్లించాలని ఆ వినతి పత్రంలో ముఖ్యమంత్రిని కోరారు. కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రకృతి వైపరీతంగా పరిగణించి తక్షణ సహాయం క్రింద తెలంగాణ రాష్ట్రానికి రెండు వేల కోట్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలని ఆ వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలన్నింటిని వెంటనే సమగ్రంగా సర్వే చేయించాలని, ఆహార పంటలకు ఎకరాకు 20,000 రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు 40,000 రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. నష్టపోయిన ఇండ్లు, పశువులకు కూడా పరిహారం చెల్లించాలని తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలిపారు.

జర్నలిస్టులు నమ్ముకున్నది చట్టాలనే

- మీడియాపై కక్ష సాధింపు చర్యలు తగదు
- జర్నలిస్ట్ మల్లన్న క్యూ న్యూస్ సిబ్బంది అరెస్ట్ అక్రమం, అన్యాయం
- ఖండించిన పర్వతగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు

పర్వతగిరి, మార్చి 23, మనం న్యూస్ : మొన్న క్యూ న్యూస్ ఆఫీస్ మీద సాయి కరణ్ గౌడ్ మరి కొంత మంది గుండాలు దాడులు చేశారు. మంగళవారం క్యూ న్యూస్ అధినేత అయిన తీన్మార్ మల్లన్నను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంతకన్నా దారుణం ఇంకోటి ఉంటదా ? ఎవరి అరాచకం కు సష్టించబడ్డదో వారినే అరెస్ట్ చేస్తరా ? అరాచకం సష్టించిన వారిని మాత్రం వదిలేస్తరా ? రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా జర్నలిస్టులపై దాడులు చేస్తే ప్రభుత్వం, పోలీసులు చట్టం ప్రకారం తీవ్ర పరిణామాలు ఎదుర్కో వాల్సి వస్తుందని ప్రెస్ క్లబ్ పర్వతగిరి జర్నలిస్టులు హెచ్చరించారు. ఈ మేర కు తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పేలా జర్నలిస్టుగా తన విధినే నిర్వహించి రాష్ట్ర సాధనలో జర్నలిస్టుగా ప్రముఖ పాత్ర పోషించిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల తరపున తీవ్రంగా ఖండిస్తు న్నామని ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ఉపాధ్యక్షులు ఘనపురం అశోక్ అన్నారు. గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ పాత్రికేయు లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా మాట్లాడినందుకు అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం నిజాన్ని కప్పిపుచ్చలేరని, ఎన్ని నిర్బంధాలు పెట్టినా! వాస్తవాలను ప్రజలకు తెలిపే విషయంలో క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న వెనకంజ వేయరని దీనికి పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ సభ్యు లందరు సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ప్రశ్నించే గొంతుకను అడ్డుకుంటే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, జర్నలిస్టులు తదితరులు స్పందించాలని కోరారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీర్జాదిగూడలో ఉన్న తీన్మార్ మల్లన్నకు సంబంధించిన క్యూ న్యూస్ ఆఫీసుపై ఆదివారం మధ్యాహ్నం దాదాపు 20 మందికిపైగా గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని, దాడి ఘటనపై మేడిపల్లి పోలీసులకు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. తాను బయటకు వెళ్లిన సమయంలో వచ్చి తన కార్యాలయంపై దాడి చేశారని మల్లన్న పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని మేధావి వర్గం

ఒకపక్క ప్రశ్నిస్తుంటే! రాష్ట్ర ప్రభుత్వం వాటిని చెడపెవిన పెట్టి, ప్రశ్నించే జర్నలిస్టుల గొంతుకలను మూయించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్ పై, అలాగే సీఎం కేసీఆర్ కూతురు కవితపై ఈడి విచారణపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడినట్లుగా హై కోర్ట్ జడ్జి చే విచారణ చేపట్టాలని ప్రశ్నించిన వారిని వదిలి, తీన్మార్ మల్లన్న ను అరెస్టు చేయడాన్ని జర్నలిస్టుల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమని అన్నారు. ఏది ఏమైనా తీన్మార్ మల్లన్న ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇటీవల వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఎందుకు చెప్పారో ఇప్పుడు అర్థమవుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల గౌరవ అధ్యక్షుడు బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం రంజిత్, లీగల్ అడ్వైజర్ గొల్లపల్లి అశోక్, ఉపాధ్యక్షుడు గణపురం అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం కరుణాకర్, ఆఫీస్ ఇంచార్జ్ మునిగె శ్రీకాంత్, భూక్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను అరెస్ట్ చేయడం హేయనీయం

- బీజేపీ మండల అధ్యక్షుడు బాసాని నగేష్

డోర్నకల్, మార్చి 23 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా లోని డోర్నకల్ మండలం నియోజకవర్గ పరిధిలోని బిజెపి కార్యకర్తలను మరియు జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీస్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బసాని నగేష్.ఈ సందర్భంగా బసాని నగేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించడం చేతగాని దద్దమ్మలు ప్రశ్నించే గొంతుకులను ఇలా పోలీసుల చేత దౌర్జన్యంగా అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నిస్తూ, పంట పొలాలకు నష్టపరిహారం ప్రకటించడానికి వచ్చే ముఖ్యమంత్రి కేసీఆర్ కు అంత భయం ఎందుకు, బిజెపి పార్టీ కార్యకర్తలను మరియ బిజెపి పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం దేనికి,పోలీస్ స్టేషన్లకు తరలించడం దేనికి, లిక్కర్ స్కామ్లు, పేపర్ లీకులు వై స్పందించని ఈ ప్రభుత్వం ఇలా ప్రశ్నించే గొంతుకులను అరెస్ట్ చేసి తప్పును కప్పి పుచ్చుకోవడం సరి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన బిజెపి పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ గణేష్ ,రాయల రాంబాబు వెన్నారం గ్రామ అధ్యక్షులు బిజెపి

ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితోనే రోడ్ల అభివృద్ధి

మరిపెడ, మార్చి 23, (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సీనియర్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ కృషి ద్వారానే రోడ్ల అభివృద్ధి జరుగుతున్నాయని అబ్బాయి పాలెం గ్రామ సర్పంచ్ జీనక మణి ఇద్దయ్య అన్నారు. గురువారం మండలంలోని అబ్బా యి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి నిధుల నుండి సుమారు 20 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల పనులను స్థానిక వార్డు మెంబర్లతో కలిసిఆమె ప్రారంభించారు. మహబూబాబాద్ టు మరిపెడ 365 జాతీయ రహదారి రోడ్డు నుండి మోహన్ రావు మిల్లు వరకు 500 మీటర్లు సిసి రోడ్ పనులు ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంజూరు అయినట్లు ఆమె తెలిపారు.మిల్లు నుండి హెల్త్ సబ్ సెంటర్ వరకు రోడ్డు బాగాలేదని మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆమె ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. ఈ రోడ్డు రాకతో హెల్త్ సబ్ సెంటర్ వరకు, అట్లాగే ముత్యాలమ్మ గుడి, రోడ్డు పనులు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు బుజ్జి బద్దు నాయక్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ బోడ రమేష్, పంచాయతీ రాజ్ ఏ ఇ శ్రీనివాస్ నాయక్ ,రైస్ మిల్లు వ్యాపారి మోహన్ రావు, ఫీల్ అసిస్టెంట్ రాయల రవి, స్థానిక వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నోరులేని గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

- మతమార్పిడులను అరికట్టాలి
- శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తి లక్ష్మణ్

తొర్రూరు, మార్చి 23 (మనం న్యూస్): నోరులేని గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.బుధవారం తొర్రూర్ మున్సిపాలిటీ గోశాలలో శ్రీ శోభకృత్ నామ నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా గురువారం గోవులను పూజించి పండ్లు, కూరగాయలు, ధాడులను తొర్రూర్ శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలో గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ పశువులు పూజింపబడుతాయో ఆ ప్రాంతం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటుందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో హిందూ సాంస్కృతిని కాపాడేందుకు ముందుగా మతమార్పిడులను అరికట్టాలని పేర్కొన్నారు.హిందు సాంస్కృతి గొప్పదనాన్ని వివరిస్తూ, ప్రజలను చైతన్య వంతులను చేస్తే మతమార్పిడులు ఆరికట్టే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ధళ్ ధర్మ జాగరణ రాష్ట్ర కార్యదర్శి తూర్పాటి కోటేష్ ,రాష్ట్ర సహా కోశాధికారి పేర్ల వీరస్వామి,తొర్రూర్ మండల అధ్యక్షుడు తూర్పాటి సతీష్, సిరిగిరి శ్రీనివాస్, పస్తం లక్ష్మణ్,,పేర్ల కుమార్,తూర్పాటి శ్రీనివాస్,తూర్పాటి జీవన్రాందాస్,తూర్పాటి జీవన్,తూర్పాటి సుబ్రమణ్యం, తోట శ్రీనివాస్,తూర్పాటి రమేష్,పస్తం జంప తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నేటి నుంచి రైతుల పంట నష్టం సర్వే

నెక్కొండ, మార్చి 23, మనం న్యూస్: అకాల వర్షానికి మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్ట అంచనాతో పాటు రైతుల వారిగా సర్వే చేసి వివరాలను సేకరించేందుకు నేటి నుంచి వ్యవ సాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు మం డల వ్యవసాయ అధికారి నాగరాజు వెల్లడించారు. ఈ నెల 28 వ తేదీ క్లస్టర్ల వారిగా ఈ సర్వే కొనసాగుతుందన్నారు.

గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల బందం నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తారని రైతులు తమ వ్యవసాయ క్షేత్రల వద్ద అందుబాటులో ఉండాలన్నారు. నేడు నెక్కొండ, నెక్కొండతండా, బంజరపల్లి, లావుడ్యవాగ్యనాయక్ తండ, పిట్టకలు బోడుతండా, రెడ్యానాయక్ తండ, అప్పల్ రావుపేట, వెంకట్ నాయక్ తండ, పెద్దకొర్పొల్, నాగారం, రేపు నెక్కొండ, నెక్కొండతండా, చంద్రు గొండ, మూడుతండా, గొల్లపల్లి, మహబూబ్ నాయక్ తండా, బొల్లికొండ, మడిపల్లి, హౌసులతండా, పెద్దకొర్పొల్, సూరిపల్లి, ఈనెల 26 వ తేదీన పనికిర, ముదిగొండ, సీతారాంపురం, అజ్మీరమాంగ్యనాయక్ తండ, బొల్లికొండ, వెంకటాపూర్, గుండ్రపల్లి, చిన్నకొర్పొల్, 27 న నెక్కొండ, నెక్కొండతండా, దిక్షకుంట్ల, దేవునితండా, సాయిరెడ్డిపల్లి, గోట్లకొండ, అలంకానిపేట, అప్పల్ రావుపేట, పత్తిపాక, చిన్నకోర్పోల్, చెరువుముందు తండా 28 న పనికిర సీతారాంపురం, రెడ్లవాడ, రెడ్యానాయక్ తండ, తోపనపల్లి, పెద్దకొర్పొల్, నాగారం, నక్కలగుట్టతండా గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

మోడీ సంక్షేమ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి

బచ్చన్నపేట, మార్చి 23, మనం న్యూస్ : నరేంద్ర మోడీ పాలనలోని సంక్షేమ పథకా లతోనే గ్రామాలు అభివద్ధి చెందు తున్నాయని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ స్వశక్తికరన్ కార్యక్ర మంలో భాగంగా మండలంలోని రామచంద్ర పురం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆరుట్ల దశమంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మొదట గ్రామంలో ఏర్పాటు చేసి నూతన గద్దె జండాను ఆవిష్కరిం చారు. అనం తరం వారు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గల ప్రతి ఒక్క గ్రామాల్లో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ద్వారానే గ్రామాలు చెందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతత్వ పోకడలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. రేయింబవళ్లు కష్టపడి చదివిన నిరుద్యోగ యువతకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వలన పరీక్ష పత్రాలు లీకేజ్ బాగోతంతో అన్యాయం జరిగిందని, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మద్దతుగా రాష్ట్ర క్యాబినెట్ మొత్తం ఢిల్లీలో మకాం వేసి రాష్ట్రాన్ని గాలికి వదిలే సారని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన కొంద రు ఆముదాల పెద్ద మల్లారెడ్డి, నర్మెట కనక య్య', ఎండి జహంగీర్, మోకు ప్రతాప రెడ్డి, ఉత్కం ఎల్లయ్య, ఆముదాల సంపత్ రెడ్డి, పొన్నబొయిన నరేష్,మోకు ప్రతాప్ రెడ్డి, చీర మహేష్, నర్మెట నంద కిషోర్, నేరెళ్ల మురళి తదితరులు దశమంత రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ లో చేరారు. ఇట్టి స్వశక్తికరన్ సమావేశానికి భాగ్యనగర్ సహ ఇంచార్జ్ కేవీఎల్ఎన్ రెడ్డి,

ఉప్పల్ ప్రబారి ముక్కెర తిరుపతిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దొంతుల చంద్రమౌళి, అసెంబ్లీ కన్వీ నర్ బల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, దబ్బగుంటపల్లి సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, కొడవటూరు ఎంపీటీసి శైలజ రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ అధ్యక్షుడు నరేందర్, నాగరాజు, మధు, తదితరులున్నారు.

అధ్యాపకుడు వెంకట్ రెడ్డికి అత్యంత గౌరవ పురస్కారం

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

జనగామ, మార్చి 23, మనం ప్రతినిధి : జనగామ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్న తుడి వెంకటరెడ్డి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అత్యంత పురస్కారమైన డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్యులు సి అరుణ జ్యోతి ఆధ్వర్యంలో ''రూరల్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇందిరాక్రాంతి పథం'' అనే అంశం పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వెంకట్ రెడ్డి కి డాక్టరేట్ డిగ్రీ ని ప్రధానం చేసింది. వెంకట్ రెడ్డి 1996 లో మిర్యాలగూడలోని కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా తన బోధనా ప్రస్థానం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు వెంకట్ రెడ్డి ని కళాశాల ప్రిన్సిపాల్ డా ఏ నర్సయ్య ప్రత్యేకంగా అభినందించారు. ''చదువుకున్న ప్రతీ వ్యక్తి కి డాక్టరేట్ అనేది ఒక కళ అని దాన్ని సాధించిన వెంకటరెడ్డి కి అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ డాక్టర్ టి వెంకట్ రెడ్డి

మాట్లాడుతూ డాక్టరేట్ డిగ్రీ సాధనలో తన వెన్నంటి ఉండి నిరంతరం ప్రోత్సహించిన ప్రొఫెసర్ అరునజ్యోతి కి, ఉస్మానియా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖధ్యక్షులు ప్రొఫెసర్ బాల బ్రహ్మచారి కి, ప్రొఫెసర్ బి అమరెందర్ రెడ్డి కి, కళాశాల ప్రిన్సిపాల్ డా ఏ నర్సయ్య సులేమాన్ లకు, కళాశాల సిబ్బందికి ప్రత్యేకమైన కతజ్ఞతలు తెలియజేస్తున్నాను'' అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా కలువల శ్రీనివాస్, ఏఓ సులేమాన్ అహ్మద్ ఇతర అధ్యాపకులు పాల్గొని అభినందించారు.

మహిళపై వీధి కుక్కల దాడి

నల్లబెల్లి, మార్చి 23, మనం న్యూస్ : నల్లబెల్లి మండలంలోని రుద్రగుడేం బీసీ కాలనీకి చెందిన చిలువురి హైమా ఉదయం రోజువారీ కులిలో భాగంగా వ్యవసాయ పనులకై ఉదయం 9గంటల ప్రాంతాన గ్రామంలోని ఎన్‌హెచ్ 365 రోడ్డుపైన వెళుతుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో కుడి కాలికి తీవ్ర గాయాలు కాగా వెంటనే మెడపల్లిలోని పి.హెచ్.సి సెంటర్ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీధి కుక్కలను గ్రామ పంచాయతీ సిబ్బంది వెంటనే నిర్మూలించాలని రుద్రగూడెం గ్రామస్తులు డిమాండ్ చేశారు.

నర్మెటలో జడకుప్పలాట

నర్మెట్ట, మార్చి 23, మనం న్యూస్ : ప్రతి సంవత్సరం ఉగాది రోజు ఆనవాయితీగా జడకుప్పల ఆటను పోచమ్మ దగ్గర మర్రిచెట్టుకు ఎనిమిది రంధ్రాలు గల ఒక చెక్కను కట్టి చెక్కకు 8 దారాలను తీసి ఆటలతో జడకొప్పుగా మారే విధంగా ఆట ఆడతారు ఆ తర్వాత జడ కొప్పుకునేంతవరకు కోలాటాలతో చెడకొప్పులాట ఘనంగా నిర్వహిస్తారు గోల్కొండ ఐలయ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా మారింది

పిల్లలకు పరిక్షపాడ్స్, జామెంట్రి బాక్స్‌లు, పెన్నులు, పెన్సిల్స్ అందజేత

బాలసముద్రం, మార్చి 23, మనం న్యూస్ : జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషన్ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ సొసైటీ ప్రసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ బాల సముద్రం లోని సోషల్ వెల్ఫేర్ బాలికల ఆనంద నిలయం పిల్లలకు పరిక్ష ప్యాడ్స్, జామెంట్రి బాక్స్ లు, పెన్నులు, పెన్సిల్స్ అందించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సంవత్సర పరీక్షలు దగ్గర పడుతున్నందున్న తలిదండ్రులు లేని ఈ పిల్లలు ఏ ఇబ్బందులు పడకూడదని అన్ని ఏర్పాటు చేసామని తెలిపారు, పిల్లలు చక్కగా చదువు కోవాలని పేదరికం విద్యా అభివద్ధికి ఎటువంటి ఆటంకముకారాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సుజాత, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి రామాలయంలో పంచాంగ శ్రవణం

రాయపర్తి, మార్చి 23, మనం న్యూస్ : శోభకత్ నామ సంవత్సర, ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుదవారం ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్న రాయపర్తి గ్రామ ప్రముఖులు గ్రామ సర్పంచ్ గారే నరసయ్య, ఎంపీటీసీ2 ఐత రామచందర్, రైతుబంధు మండలం అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీఅధ్యక్షులు సుధాకర్, మైస వెంకటేశం, వేణు నాగమల్ల లచ్చన్న, గ్యాస్ పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజు, అనపురం సతీష్, చందు రాము సీతారామచంద్రస్వామి ఆలయ పూజారి ఆరుట్ల రామకష్ణ మాచర్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చింత చేసిన గలాటా

- అన్నదమ్ముల మధ్య ఘర్షణ

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ...తమ్ముడిని కత్తితో దాడిచేసిన అన్న..రమేష్ తమ్ముడు నరేష్‌కి గాయాలు సంఘటన స్థలానికి చేరుకున్న కేసుముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఇద్దరి ఇళ్ళ మధ్య వున్న చింత చెట్టు చింత పండు కోసం గొడవ జరిగినట్లు స్థానికులు వెల్లడించారు.మహబూబాబాద్ ఏరియా హస్పటల్ కి తరలింపు అక్కడినుంచి వరంగల్ ఎంజీఎం కు తరలించిన సిబ్బంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నరేష్.

ఉమ్మడి వరంగల్ జిల్లా

ఇబ్రహీం పల్లి గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎన్నిక

కాటారం రూరల్, మార్చి 23, మనం న్యూస్: కాటారం మండలంలోని ఇబ్రహీం పల్లి గ్రామంలో టిపిసిసి, ఏఐసిసి కార్యదర్శి ,మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు, మండలంలోని ఇబ్రంపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, ఉపాధ్యక్షుడు దుర్గం రాజబాబు ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. ఇబ్రహీం పల్లి ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మంతెన సుధాకర్, ఉపాధ్యాక్షుడిగా కొత్తపెల్లి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మంతిని నరేష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య ,మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి ,డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, రాష్ట్ర పీసీసీ సెక్రెటరీ ఆంగోత్ సుగుణ ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, తదితరులు ఉన్నారు.

విష జ్వరాలతో విలవిలలాడుతున్న వల్లెంకుంట

- విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్...!
- తక్షణమే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలంటున్న గ్రామస్తులు

మల్హార్, మార్చి 23, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని వల్లెంకుంట గ్రామంలో విష జ్వరాలతో గ్రామీణులు విలువిల్లాడుతున్నారు. గత 20 రోజులుగా గ్రామాల్లోని పలువురు ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులతో ఇబ్బంది పడు తున్నామని గ్రామస్తులు తెలుపుతున్నారు. ముఖ్యంగా వల్లెంకుంట లోని బీసీ కాలనీలో ఏ ఇంట చూసినా ఏదో ఒక జ్వరంతో బాధపడు తున్న వారు వందల్లో ఉన్నారని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామం లో ఆరోగ్య సిబ్బంది ఉన్నప్పటికీ పూర్తిస్థాయి వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రం తాడిచెర్లలో ఉన్నప్పటికీ అక్కడికి వెళా ్లలంటే సరైన రవాణా సౌకర్యం లేకపోవడం, పీహెచ్సీ లో డ్యూటీ డాక్టర్ లేక పోవడంతో స్థానికంగా ఉండే ఆర్ఎంపీ వైద్యుల వద్ద చికిత్స చేయించు కుంటున్నప్పటికీ జ్వరాలు తగ్గకపోవడంతో కాటారం, గోదావరిఖని, కరీంనగర్, వరంగల్ లాంటి పట్టణాల్లోని పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స కొరకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని గ్రామీణ కూలీలు, నిరుపేదలు పెద్ద ఆస్పత్రిల్లో వైద్య ఖర్చులకు వేలాది రూపాయలు చెల్లించి అప్పుల పాలవుతున్నామని మదనపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నత వైద్యాధికారులు స్పందించి వల్లెంకుంట గ్రామంలో పూర్తి స్థాయిలో ఎంబీబీఎస్ డాక్టర్ తో కూడిన వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వర పీడితులను ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

కొయ్యూరు టీజీబీ బ్యాంకు దోపిడీకి విఫల ప్రయత్నం...!

- కొయ్యూరులో దోపిడీ చేసిన సిలిండర్లతోనే బ్యాంకు దోపిడీకి పన్నాగం...!
- నైట్ పెట్రోలింగ్ నిర్వహించాలంటున్న ప్రజలు

మల్హార్, మార్చి 23, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కొయ్యూరు గ్రామంలోని ప్రధాన రహ దారి పక్కనున్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మంగ ళవారం రాత్రి కొందరు దుండగులు దోపిడీకి ప్రయత్నించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే టీజీబీ బ్యాంక్ మేనేజర్ అవినాష్, బ్యాంకు సిబ్బంది గురువారం నాడు ఉదయం బ్యాంకు తెరవడానికి రాగా, బ్యాంకు పక్కన ఉన్న గేటు కోసి ఉండడం, బ్యాంకు ముందు ఉండే సీసీ కెమెరా, లైట్ ధ్వంసం కావడం, బ్యాంకు గేటు ప్రక్కన భారీ ఆక్సిజన్ సిలిండర్, గ్యాస్ సిలిండర్ ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాటారం సీఐ రంజిత్ రావు హుటాహుటిన బ్యాంకు వద్దకు వచ్చి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇదిలా ఉండగా, కొయ్యూరు ప్రధాన రహదారి పక్కన

పంట నష్టం జరిగిన రైతులకు త్వరలోనే నష్టపరిహారం అందిస్తాం

● వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ మార్చి 23, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గురువారం నాడు మోమిన్ పేట్ మండల పరిసర ప్రాంతాల్లో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటపొలాలను పరిశీలించారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని, అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలు ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం త్వరలోనే నష్టపరిహారం అందజేస్తుందన్నారు.

– పారిశుద్ధ్య నిర్వాహణ నిర్వీర్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదు.

– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మీతో నేను కార్యక్రమంలో భాగంగా మర్పల్లి మండల పరిధిలోని మర్పల్లి తండా మరియు మర్పల్లి పట్టణ కేంద్రంలో ఉదయం 7:00 నుండి 1:30వరకు పర్యటించారు.గ్రామంలోని పాడు బడ్డ ఇండ్లు, పెంటకుప్పలు మరియు పిచ్చిమొక్కలు తొలగించకుండా అపరిశుభ్రంగా ఉండడంతో... గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు ఎంపీఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలో అపరిశుభ్రత ఎక్కువగా ఉండడంతో శానిటేషన్ నిర్వాహణ సరైన పద్ధతిలో లేదని వారం రోజుల వ్యవధిలోపు తక్షణ చర్యలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచని పక్షాన, కఠిన చర్యలు తీసుకోక తప్పదన్నారు. గ్రామంలో ప్రతి రోజు గ్రామపంచాయతీ సిబ్బంది వార్డులలోకి వెలుతూ చెత్త సేకరించాలన్నారు.గ్రామంలో థర్డ్ వైర్ ఏర్పాటు చేసి, గ్రామంలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, గ్రామంలో మరియు పంటపొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని, ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ అధి కారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. గ్రామంలోని వార్డులలో ప్రతి ఇంటికి పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చి, గ్రామ ప్రజలకు సరిపడా నీటిని అందించాలని, త్రాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు, లీకేజీల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతు భీమా పథకం ద్వారా మర్పల్లి గ్రామంలో ఇప్పటివరకు 25 మందికి రూపాయలు కోటి ఇరవై ఐదు లక్షలు అందించడం జరిగిందని, రైతు బంధు పథకం ద్వారా 20 కోట్లకు పై చిలుకు రూపాయలను అందించడం జరిగింద న్నారు. అధికారులు మర్పల్లి మండలాల్లో వడగళ్ల వానతో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి,పూర్తిస్థాయిలో నివేదికలు తయారు చేసి అందజేయాలన్నారు, ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారి దృష్టికి తీసుకువెళ్లి తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు కట్టేస్తాం

పచ్చగా ఉన్నటువంటి గ్రామాన్ని ఎక్కడినుండో గ్రామంలోకి వచ్చి చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్న కొంతమంది గ్రామంలో కుల వివక్షత అని లేనిది సృష్టిస్తూ ఎవరైనా రాజకీయం చేయాలనుకుంటే ఐదు వేలకు పదివేలకు కక్కుర్తి పడి కేసులు పెట్టండి అని చూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని చెట్టుకు కట్టేస్తామని వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు, గురువారం నాడు కేరెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం నాడు కేరెల్లి గ్రామంలో దళితులపై వివక్షత చూపుతున్నారని న్యూస్ లో రావడం జరిగిందని సర్పంచ్ మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామస్తులతో అందరితో మాట్లాడడం జరిగిందని చిన్న పొరపాటు వల్ల అపార్థం చేసుకున్నారని తాళం ఎందుకు వేశారు అని చెప్పారు, గుడికి తాళం వేశారు తాళం అందుబాటులో ఎప్పుడు ఉంటాయని కావాలనుకుంటే తాళం ఎప్పుడైనా తీసుకొని గుడికి వెళ్ళవచ్చు అని ఆయన అన్నారు, వేరే కులస్తులను గుడిలోకి పంపించి దళితులు వస్తే తాళం వేశారా..? అని వివరాలు తెలుసుకోవడం జరిగిందని గ్రామస్తులు చెప్పిన విషయం ఏమిటంటే ముందే గుడికి తాళం వేసి ఉన్నాయని తెలిపారని ఒక వర్గాన్ని పంపించి మరో వర్గాన్ని పంపియలేదు అని ఇక్కడ అలాంటిది ఏమీ జరగలేదని చిన్న చిన్న మనస్పార్థాలు ఉంటే వాటిని తొలగించడం జరిగిందని ఇకనుండి గ్రామంలో ఉన్న అందరూ అన్నదమ్ముల కలిసి ఉంటారని పచ్చగా ఉన్నటువంటి గ్రామాన్ని ఇక్కడికి గ్రామంలో చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్న వారిని క్షమించేది లేదని ఎట్టి పరిస్థితుల్లోపట కొందరు పని కట్టుకొని గ్రామంలోకి వచ్చి లేని కుల వివక్షత ఉందని సృష్టించి రాజకీయం చేయాలనుకుంటే వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన అన్నారు, గత నాలుగు సంవత్సరాల నుండి వికారాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా ఎలాంటి కేసులు లేకుండా అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తున్నామని కొందరు మా గ్రామానికి వచ్చి తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్న వారిని వదిలిపెట్టబోమని ఇతర గ్రామస్తులు ఈ గ్రామంలో వచ్చి మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టినట్లయితే వారికి తగిన బుద్ధి చెప్తామని గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే మేమే మా గ్రామంలో కులాలకతీతంగా మతాలకతీతంగా కూర్చొని చర్చించుకొని ఎప్పుడు అన్నదమ్ముల కలిసి ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, పి, ఆనంద్, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ ధృవతార భగత్ సింగ్

మరిపెడ, మార్చి 23, (మనం న్యూస్): భగత్ సింగ్ విప్లవ ధృవతార అని, స్వతంత్ర పోరాటంలో ఆయన పాత్ర మఫువలేనిది, ఎనలేనిదని సామాజిక కార్యకర్త పోలేపాక వెంకన్న అన్నారు. గురువారం భగత్ సింగ్ 92 వర్ధంతిని మరిపెడ బంగ్లా లోని గ్లోబల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడుతూ నేటి యువతరం భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మతోన్మాద సామ్రాజ్యానికి వ్యతిరేకంగా విద్యార్థిని విద్యార్థులు సమరసిల పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్రను పోషించారని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప మహనీయుడన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఉపాధి అవకాశాల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ అనే నినాదాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన ఆశయాలను ఆయన ఆదర్శాలను యువతరం పుణికిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, నరేష్ విద్యార్థి విద్యార్థులు నగేష్ వీరన్న అఖిల ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రైతు రాజ్యమా, రాచరికపు రాజ్యమా?

● రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహస్యం

● ఒక సర్పంచ్ ను హౌస్ అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగునా?

● మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, సర్పంచ్ ఎన్ ప్రవీణ్ రావు

పెద్దవంగర, మార్చి 23, (మనం న్యూస్): రైతు రాజ్యమా, రాచరికపురాజ్యమా, అని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ సర్పంచ్ నెమరు గొమ్ముల ప్రవీణ్ రావు ప్రశ్నించారు, గురువారం రోజున మండ లంలోని రెడ్డి కుంట తండాలో ఇటీవల కురిసిన భారీ వడగళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి సీఎం చంద్రశేఖర రావు పర్యటన సందర్భంగా వడ్డే కొత్తపల్లి సర్పంచ్ మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నేమరుగోమ్ముల ప్రవీణ్ రావును పెద్దవంగర పోలీస్ సిబ్బంది హౌస్ అరెస్టు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపరిహారంగా 25వేల రూపాయలు ఎకరాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఒక ప్రథమ పౌరుడిని చేయడం ప్రజాస్వామ్య పాలనకు విరుద్ధమని, ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నటువంటి ప్రభుత్వానికి సిగ్గుచేటని, రైతుల గురించి మాట్లాడే హక్కు లేదా అని ప్రజలందరూ ప్రజాస్వామ్య దేశంలోనే ఉన్నామని ప్రభుత్వాన్ని ప్రజాపాలన రాజరికపు పాలనా అని ఎద్దేవా చేశారు, అరెస్ట్ అయిన వారిలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్ తదితరులు ఉన్నారు.

దేవాన్షును ఆశీర్వదించిన అతిరథ మహారథులు

మరిపెడ, మార్చి 23 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్ మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర దంపతుల కుమారుడి బారసాల మహోత్స వరం గురువారం మండల కేంద్రలోని ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి గార్డెన్స్ లో అంగరంగ వైభంగా జరిగింది. ఈ వేడుకకు ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, యువనేత రవిచంద్ర హాజరై గుగులోత్ దేవాన్షును ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ముత్యం వెంకన్న, జిల్లా కో ఆప్షన్ యాకుబ్ పాషా, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, అంబటి వెంకట్ రెడ్డి, హరి, నారాయణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కాలునాయక్, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, నారెడ్డి చందు, వార్డు కౌన్సిలర్లు బయ్య భిక్షం, ఎడెళ్లి పరశురాములు, శ్రీను, కో ఆప్షన్లు మక్సూద్, నాయకులు పానుగోతు వెంకన్న, భాస్కర్, క్రుష్ణ, మహిపాల్ రెడ్డి, మాచర్ల భద్రయ్య, రేఖ వెంకటేశ్వర్లు, తదితరలున్నారు.

ఎంపీ రంజిత్ రెడ్డి మంచి పేరు తీసుకురావాలని కోరారు

● ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని కష్టపడి చదవాలి

● విద్యతోనే ప్రగతి

● ఉత్తమ ఫలితాలు సాదించాలి

● మున్సిపల్ వైస్-చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు

తాండూరు, మార్చి 23, మనం న్యూస్: తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులకు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి ఆర్.ఆర్ ఫౌండేషన్ సహ కారంతో పదోవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అం దించిన ఎక్సమ్ ప్యాడ్‌లను పంపిణీ చేసిన తాండూరు మున్సిపల్ వైస్-చైర్ పర్సన్ శ్రీమతి. పట్లోళ్ల దీప నర్సింలు. ఈ సందర్భంగా వైస్-చైర్ పర్సన్ దీప నర్సింలు గారు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదివి పరిక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని మీ తల్లితండ్రులకు మరియు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గొప్పగా చదివి,ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అని పిల్లలందరికి ఆల్ ది వెరీ బెస్ట్ తెలియజేశారుఎదోవ తరగతి చదువుతున్న పిల్లలకు ఎక్సామ్ ప్యాడ్లు అందించిన చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నతమైన బాటలు వెయ్యడానికి మన ఊరు-మన బడి లాంటి కార్యక్రమలాతో విద్యరంగంలో ప్రైవేట్ విద్యసంస్థలకు దీటుగా ప్రభుత్వ బడులపై మక్కువ చూపే విధంగా ముందుకు సాగుతున్నాయని ఆమె పేర్కొన్నారురాబోవు వార్షిక పరీక్షల్లో విధ్యార్థులు అత్యుత్తమ జి.పి.ఎ లతో ఉత్తమ ఫలితాలు సాదించాలని,ఉన్నత చదువుల ద్వారనే ఉత్తమమైన జీవితాలు లభిస్తాయని, చదువులపై శ్రద్ద వహించాలని, ఒత్తిడిని జయిస్తూనే అత్యుత్తమ జిపిఎలను లక్ష్యంగా చేసుకోవాలని, విధ్యార్థుల్లో మరింతి స్ఫూర్తి కలిగించి, ప్రోత్సహించడానికే అధ్యాపకులు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు నాయీమ్ అప్పు, నాయకులు సలీమ్,సమద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్‌లో వర్గ భేదాలు

● నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ ఎన్నిక చెల్లదు

● ఎంఐఎం పార్టీ తాండూర్ పట్టణ అధ్యక్షులు హా ది శెహెరి

తాండూర్ టౌన్, మార్చి 23, (మనం న్యూస్): తాండూర్ పట్టణంలో ఈ నెల 14న ఎన్నుకోబడిన నూతన ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక చెల్లదంటూ తాండూర్ పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హ ది పేర్కొన్నారు. గురువారం రోజున ముస్లిం మత పెద్దలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మహమ్మద్ హా ది మాట్లాడుతూ.. ముస్లిం వెల్ఫేర్ రిజిస్ట్రేషన్ కార్యవర్గాన్ని సంప్ర దించకుండా, నూతన కమిటీని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమం జసం అని ఆయన పేర్కొన్నారు. 14న మదీనా మసీదులో అధ్యక్షులుగా కమల్ అఫార్, ప్రధాన కార్యదర్శి కాళీ దు సైఫుల్ల, మహమ్మద్ యూనుస్ లను ఎన్నుకున్న కమిటీ వాస్తవం కాదని, ఈ కమిటీతో ముస్లిం అసోసియేషన్కు సంబంధం లేదని, ఇది చట్ట విరుద్ధంగా ఎన్నుకోబడిన కమిటీ అని కావున వారి ఎన్నికలదని ఆయన పేర్కొన్నారు. నిజమైన ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ 6607/1997 లో రిజిస్ట్రేషన్ చేయబడిందని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు నుంచి ఎన్నిక చేయబడిన కార్యవర్గానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల రిజిస్ట్రేషన్ చేయబడిన అసోసియేషన్ అధ్యక్షులుగా మహమ్మద్ కుర్షిద హుస్సేన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ రెహమాన్ ముజాహిద్, మహమ్మద్ జనువుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా హబ్దుల్ హాది షహరీలు ఉన్నారని, గత ఏడాది రెన్యువల్ చేసిన ఈ కార్యవర్గ పదవీకాలం 2027 వరకు సమయం ఉందని ఆయన వివరించారు. ఈ కార్యవర్గానికి ఇంకా సమయం ఉన్నందున కొత్త కార్యవర్గం నియామకం చెల్లదని, కావున చట్టవిరుద్ధంగా కొత్త సభ్యత్వ నమోదు చేయరాదని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి అక్రమాలపై, చట్ట విరుద్ధంగా నియమింపబడిన కమిటీపై జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్, పట్టణ సిఐ రాజేందర్రెడ్డి లకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే నిబంధనల మేరకు కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన వివరించారు. ఏ కమిటీ జరిగినా మత పెద్దల సమక్షంలో జరగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు కుర్షిత్ హుస్సేన్, సత్తార్, చౌకత్ పటేల్, ఫయాజ్, జైనోద్దీన్, జమీల్, లేఖత్ అలీ, మరియు యువకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

26న చలో జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

● సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్

పెద్దేముల్, మార్చి 23, (మనం న్యూస్): బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకంగా, సంక్షేమం మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడుదాం అనే నినాదంతో సిపిఎం జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దెముల్ మండల కేంద్రంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ జన చైతన్య యాత్రను జయప్ర దం చేయాలంటూ ఆదివారం వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో భారీ బహిరంగ సభ సిపిఎం జన చైతన్య యాత్రలో కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఎం జనచైతన్య యాత్రకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ గ్రామ సేవకులు గ్రామపం చాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికు లు ఆశ వర్కర్స్ మార్కెట్ హమాలీ వర్కర్స్ మద్దతు తెలియజేస్తు బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన ఈ తొమ్మిది సంవత్సరాలలో మోడీ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపు తూ 23 కోట్ల మందిని పేదలుగా చేశారు. దేశ మంటే అంబానీ,అదానిలా సొత్తుగా మార్చేశా రన్నారు. నూనెలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ తో సహా అన్ని సరుకుల ధరలు రెండు మూడు రేట్లు పెంచారు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ బండ నేడు 1150 రూపాయలకు పెరిగింది. ఈ ధరల పెరుగుదల వల్ల కార్పొరేట్లు వేల కోట్ల రూపాయల లాభాలను పోగేసుకుంటున్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం మాత్రం ఆర్థికంగా నష్టపోతున్నారు. బీజేపీ అనుసరిస్తున్న ఈ రకమైనటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరా టం చేయకుండా విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల ను ఐక్యంగా విభజించు పాలించు అనే నినా దంతో పరిపాలిస్తున్నారని దయ్యాబట్టారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తుందన్నారు. ముస్లింలు క్రైస్తవులతో పాటు హేతువాదులుఅంబేద్కర్ రిస్కులు అభ్యుదయ వాదులపై తీవ్ర దాడి కొనసాగిస్తున్నార నీ మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దేముల్ మండల నాయకులు కే గోపాల్, లింగేష్, నాగప్ప, రాజు, మైబు, వెంకటయ్య, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలి

● తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్

తాండూర్ టౌన్, మార్చి 23, (మనం న్యూస్): జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అందరూ హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇటీవలే జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, లోతుగా అధ్యయనం చేశాక ఎక్కువ సంఘటనలు తలకు గాయాలయి చనిపోయిన సంఘటనలు ఎక్కువగా ఉన్నాయని, కావున ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని తద్వారా జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని డిఎస్పి శేఖర్ గౌడ్ తెలిపారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం రోజు తాండూర్ పట్టణంలో పోలీస్ సిబ్బంది అందరూ కూడా హెల్మెట్ ధరించి తాండూర్ పట్టణంలో వీధుల గుండా బైక్ ర్యాలీ చేస్తూ అందరికీ అవగాహన కల్పించారు. ముందుగా పోలీస్ సిబ్బంది ధరిస్తే ప్రతి ఒక్కరికి అవగాహన వస్తుందని, ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తాండూర్ పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై మైపాల్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలతో ఆర్థిక ప్రగతి

● 12 యూనిట్స్

● అప్లికేషన్స్ 341

● లక్కీ డ్రాలో వచ్చిన మైనార్టీ అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్

బషీరాబాద్, మార్చి 23, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని బషీరాబాద్ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అన్నారు 2022-2023 ఆర్థిక సంవత్సరం గాను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు జేఏసీ క్యాంపు నిర్వహించారు గురువారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో రమేష్ సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఎంపీటీసీ శ్రీధర్ బ్యాంక్ అధికారులు హాజరై లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారాఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం 341 అప్లికేషన్స్ చేసుకుంటే లక్కీ డ్రా ద్వారా 12 మందిని ఎంపిక చేయడం జరిగింది 8 మంది ఒక లక్ష యూనిట్స్ నలుగురికి రెండు లక్షల యూనిట్స్ మహిళలు నలుగురు, ఒక్కరు వికలాంగులు, ఏడుగురు జనరల్, ఎంపిక చేయడం జరిగింది మరియు బ్యాంకులో ఎటువంటి రుణాలు తీసుకొని వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు రుణాలు ఎంపికైన లబ్ధిదారులు మైనార్టీ కార్పొరేషన్ రుణాలు స్వదినియం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు ఈ కార్యక్రమంలో రజక్ ,షేర్ ఖాన్, విజయలక్ష్మి, వివిధ గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరుల కుట్రలను తిప్పి కొడుదాం

● తుడుందెబ్బ పిలుపు

కొత్తగూడ, మార్చి 23 (మనం న్యూస్): ఆదివాసీల ప్రాంతం లోకి చట్ట విరుద్ధంగా అక్రమంగా చొర బడి వలస వాద గిర్జనే తరులు ఆదివాసీల మనో భావాలను దెబ్బతీస్తూ మనుగడ కె ప్రమాదం తెచ్చే కుట్రలు పన్నుతూ తమ గొంతెమ్మ కోరికలను తీర్చుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు కొనసాస్తున్న దగులుబాజీ వలస వాద గిర్జనేతరులు బూర్జవ రాజకీయ పార్టీల అండదండలతో ఆదివాసీల ప్రాంతం ను ఖబ్జా చేసే విధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉండబడిన కొత్తగూడ తో పాటు పోగుళ్లపల్లి, ఓటాయి, ఇంచాగూడెం, కోనాపురం ఎదుల్లపల్లి, గుండం తిమ్మాపురం, వేలుబెల్లి, పెగడపల్లి, గంగారం మండలం లోని కోమాట్ల గూడెంను షెడ్యూల్ ఏరియా నుండి మినహాయించి గిర్జనేతరుల కు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ములుగు జిల్లా మంగపేట మండ లంలోని వల్సవాద గర్జనేతరులు కోర్టులో దాఖ లు చేసిన విధంగా పన్నాగం పన్నెందుకు పావులు కదుపుతున్నారని వారి కుట్రలను ఆది వాసీలు ముక్తకంఠం తో తిప్పి కొట్టెందుకు సిద్ధం కావాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిస్తుంది గురువారం రోజున ఆలూరి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా హక్కులకు విఘాతం కల్గిస్తున్న వలసవాధ దోపిడీ గిర్జనేతర రాజకీయ నాయకుల ఓటు హక్కును తక్షణమే రద్దు చేసి వారిని ఆదివాసీల ప్రాంతం నుండి మైదాన ప్రాంతం కు తర్లించి ఆదివాసీల హక్కులను పరి రక్షించాలని ఆదివాసుల మనోభావాలను కించ పర్చే వలసవాదులను ఆదివాసీలు వదిలి పెట్టేది లేదని ఆదివాసీల మనుగడ కోసం దశల వారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆదివాసీల పైన కొనసాగుతున్న కుట్రలను పసి గట్టి ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ మేధావులు సంఘటితం కావాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డియర్ సిద్దబోయిన లక్ష్మి నారాయణ,వజ్జ రవి, చిన్న రవి, ముయబోయిన ప్రభాకర్,గట్టి సారంగపాని, తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

25న వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్ః హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఈనెల 25న జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రమాణస్వీకారం రోజున పట్టణంలోని కొండిన్య ఫంక్షన్ హాల్ నుండి ఇందిరా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అక్కడి నుండి ముఖ్యఅతిథులుగా హజరయ్యే మంత్రులు రింజన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, హరిష్‌రావు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలకు ఘన స్వాగతం పలుకుతూ వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డా. కేఎల్ఎన్‌రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కడియం వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గుండా ఫణికుమారి, బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, సోమగాని ప్రదీప్, రాజు, నవీన్‌రెడ్డి, రామకృష్ణ, వినయ్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

పాలకీడు, మార్చి 23, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి బీఆర్ఎస్ పార్టీ వస్తుందని కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల ముఖ్యనాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈనెల 27 నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్ః ఖమ్మం-వరంగల్- మహబూబాబాద్- కరీంనగర్ జిల్లాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రశ్నించే వారినే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్ బాధ్యులను, ఆ శాఖ మంత్రులను అధికారులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల వినయ్, నాయకులు వంటిపులి బాలకృష్ణ, రాము, కస్తాల వీరబాబు, రవీందర్ తదితరులు ఉన్నారు.

వికలాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

భువనగిరి, మార్చి 23 (మనం న్యూస్): ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజల సేవయే లక్ష్యముగా నిరంతరం ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ తన సొంత ఆర్థిక సహకారంతో సుమారు 5వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకులు వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఆర్ఎస్ నాయకులు చెన్న మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, చెన్న గౌరీ శంకర్, పోకల నరసయ్య, నరేష్, బంటి, రమేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మిల్లెట్స్‌తో వంటలు

త్రిపురారం, మార్చి 23 (మనం న్యూస్): ఈ రోజు త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం లో భాగంగా మిల్లెట్స్ తో వంట లు కార్యక్రమం చేయడం జరిగింది. జీవన శైలి లో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు చిరుధాన్యాల వల్ల చాలా పోషకాలు లభిస్తాయి అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి దాసరి అడివయ్యా, లింగయ్య, వెంకన్న వివిధ గ్రామస్థులు అంగన్వాడీ టీచర్స్ కరుణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గుండాల, మార్చి 23 (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గురువారం రోజున సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చందం వరలక్ష్మి ప్రకాష్ ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ గ్రామ శాఖ అధ్యక్షుడు గిరి కత్తుల శ్రీనివాస్ ప్రారంభించారు

చిరు ధాన్యాలపై అవగాహన

త్రిపురారం, మార్చి 23 (మనం న్యూస్) : ఈ రోజు త్రిపురారం మండలం పరిధిలో గల అంగన్వాడీ కేంద్రలలో పోషణ పక్షం లో భాగంగా చిరుధాన్యాల పై అవగాహనా కలిపించటం జరిగింది మరియు పెరటి తోటల పెంపకం పై అవగాహనా కల్పించటం జరిగింది సేంద్రియ ఎరువులు ఉపయోగించి మన ఇంటి ఆవరణలో కూరగాయలు ఆకు కూరలు మరియు పండ్ల మొక్కలు పెంచుకోవాలి అని వివరించారు రసాయనిక మందులు వాడినా పంటలతో కూడిన ఆహార పదార్థాలు తినడం వలన అనేక అనారోగ్యాలకు గురిస్వుతున్నం కనుక ప్రతి రైతు సేంద్రియ ఎరువులను వాడి పంటలు పందించలని వివరించారు ఈ కార్యక్రమం లో అంజనపల్లి సర్పంచ్ గారు అవిరెండ్ల వీరయ్య, అంగన్వాడీ సూపర్ వైజర్స్ ఫరిదా బేగం, హర్జతండాలో సూపర్.వైజర్ నాగమణి, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, మమత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సీపీఎం జన చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ

చండూరు, మార్చి 23 (మనం న్యూస్): బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలనకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 29 వరకు జరుగుతున్న రాష్ట్రవ్యాప్త జన చైతన్య యాత్రలలో భాగంగా నల్లగొండ జిల్లాలో 26, 27,28 తేదీలలో మిర్యాలగూడ,నల్గొండ నకిరేకల్, చిట్యాల లో భారీ సభలు జరగనున్నాయని ఈ జన చైతన్య యాత్ర సభల జయప్రదానికి ప్రజలు ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు మేధావులు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం చండూర్ మండల కేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్లకు లక్షల కోట్ల సంపదను కట్టబెడుతూ ప్రజలపై భారాలు మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా మార్చారని అన్నారు. దేశమంటే అంబానీ ఆదాని ల సొత్తుగా మార్చేసి ప్రజలకు మాత్రం నూనెలు గ్యాస్ పెట్రోలు డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పేదరికం ఆకలి పెరిగిందని బిజెపి నాయకులు మాత్రం దేశం ముందుకు పోతుందని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తెస్తున్నారని బడ్జెట్లో సంక్షేమ రంగానికి కోతలు పెట్టి పెట్టుబడుదారులకు రాయితీలు ఇచ్చారని అన్నారు. ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెడుతూ దాడులు చేస్తూ నిరంతరం వేధిస్తున్నారని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల నుండి నిరసన రాకుండా మతం పేరుతో ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్న మతోన్మాద కార్పొరేటు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గోరి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ బిజెపి అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయడానికి సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా జనచైతన్య యాత్ర నిర్వహిస్తుందని అన్నారు. ఈ యాత్రల జయప్రదానికై జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన కరపత్రం పోస్టర్, జీపు జాత ద్వారా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, నాయకులు పోలే సాంబయ్య, పిట్టల వెంకన్న, సాయం కృష్ణయ్య, ఎన్ నరసింహ, బి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు

చిట్యాల, మార్చి 23 (మనం న్యూస్): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు అని నకిరేకల్ శాసన సభ్యులు, చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల లోని వ్యవసాయ మార్కెట్ లో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందికి రూ.17.50లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే చిరుమర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగాస్వామి, మున్సిపల్ కౌన్సిలర్స్, బీ ఆర్ ఎస్ నాయకులు,వనమా వెంకటేశ్వర్లు, లబ్ది దారులు, బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకోవాలి

కోదాడ, మార్చి 23 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు శిబిరంవైద్యాధికారి బంకా వీరేంద్రనాథ్ బిఆర్ఎస్ మహిళ పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల భాగ్యమ్మతెలిపారు గురువారం26 వార్డులో స్థానిక కే యస్ అపార్ట్మెంట్లో కంటి వెలుగు కార్యక్రమాన్నిని ర్వహించారు. వారు మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తినకపోవడం వల్ల ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా, కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలి అన్నారు. కండ్లపట్లనిర్లక్ష్యం వహించినట్లయితే శుక్లాలు ఏర్పడి, ఆపరేషన్లకు దారితీస్తాయని, వాటిని తోలతలోనే ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాలలో పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా అందించే మందులు వాడుకుంటూ కండ్లను కాపాడుకోవాలి అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆప్తామెట్రిస్టు లింగయ్య ఏఎన్ఎంలు వీరలక్ష్మి జయ ఆశాలు రమణమ్మ ముత్యాలరాణి పద్మ సుశీల శైలజ అపార్ట్మెంట్ అధ్యక్షులు కోదాడ మాజీ వైస్ఎంపీపీ ఓరుగంటి పాండు కాళంగి వెంకటేశ్వర్లు ఫ్రంట్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు యస్ వి రమణ రావు కూరుపాటి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రాల్లో.. పోషణ విలువలతో కూడిన ఆహారం

హుజూర్‌నగ ర్,మార్చి23,మనంన్యూస్ః అంగన్ వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందించాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గురువారం అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార పంపిణీ అవగాహణ సదస్సుకు జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావులు ముఖ్యఅతిథులుగా హజరైనారు. పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రామదేవి, ఆశ వర్కర్ అనీత, ఆయా సరోజన, వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసపురం గ్రామంలో.... మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం పోషన్ పహ్వాడ్ ర్యాలీ, చిరుధాన్యాలపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తిపాటి రమ్యనాగరాజు, ఉపసర్పంచ్ గుర్వయ్య, కార్యదర్శి శేఖర్, పాఠశాల హెచ్ఎం. చిక్కుళ్ళ గోవిందు, ఏఎన్ఎం మంగ, అంగన్‌వాడి టీచర్లు మంజుల, పార్వతి, సంధ్యా, కమలమ్మ, సునీతలు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో.... పట్టణంలోని మల్లన్ననగర్ 4,5వ అంగన్‌వాడి కేంద్రంలో పోషక్ పహ్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కారింగుల విజయవెంకటేశ్వర్లు, తండు సైదారత్నం, అంనగ్‌వాడి టీచర్లు శాంతరాజ్యం,ఆకుల రజిని, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకం అలవర్చుకోవాలి

గుండాల, మార్చి 23 (మనం న్యూస్): ప్రతి ఇంటి ఆవరణలో గల పెరటి ప్రాంతంలో కూరగాయలు పండ్ల తోటలను నాటుట అలవర్చుకోవాలని సర్పంచ్ పందుల రేఖ తెలిపారు గురువారం రోజున మండలంలోని పాచిర్ల గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెరటి తోటల పెంపకం పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పెరటి ఆవరణలో పెంచిన కూరగాయలు పండ్ల ద్వారా పోషక విలువలు మెండుగా ఉంటాయని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మౌనిక అంగన్వాడీ టీచర్ పందుల రాణమ్మ ఇందిరా సోమయ్య రాజ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల, మార్చి 23 (మనం న్యూస్): గుండాల, మండలంలోని తురకల షాపురం గ్రామానికి చెందిన చాగంటి మల్లయ్య అనారోగ్యంతో మరణించగా మృతుని కుటుంబానికి గురువారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు వాడపల్లి వెంకటేష్ పశుగణాభివృద్ధి డైరెక్టర్ ఇమ్మడి దశరథ మార్కెట్ డైరెక్టర్ వంగూరు మల్లయ్య లు ఐదువేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో వంగూరి అనిల్ సోమయ్య లింగయ్య ఉప్పలయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

హుజూర్‌నగర్,మార్చి23,మనంన్యూస్ః తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే సైదిరెడ్డి నివాసంలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లికి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు చిలకరాజు కృష్ణ, వరికుప్పల రవి, జక్కి నర్సయ్యలు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శోభన్, జానయ్య, మత్స్య సంఘం అధ్యక్షులు చాట్ల ముత్తయ్య, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

బీబీనగర్, మార్చి 23 (మనం న్యూస్): ఎయిడెడ్ జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని యుయస్సీసీ మండల కమిటీ సభ్యుడు ఎలుగు లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయకుంటే మార్చి 24న జిల్లా ట్రెజరీ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు, మార్చి 28న హైదరాబాదులో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నిర్ణయించిందని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేస్తాం

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 23 (మనం న్యూస్):భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ గార్ల వర్ధంతి కార్యక్రమం జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి దేశ స్వతంత్ర పోరాటంలో తన ప్రాణాన్ని తృణపాయంగా పెట్టి బ్రిటిష్ వారు చెర నుండి భారతదేశాన్ని విముక్తి చేసి 23 సంవత్సరాలు వయసులోనే ఉరి కొయ్యలకు ఉయ్యాలలు ఊగిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ఇలాంటి అమరవీరుల త్యాగాలను మరచి గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వాళ్ళని ఢిల్లి స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి. పాలక ప్రభుత్వాలు వీరు చేసిన త్యాగాన్ని చరిత్ర పుస్తకాలలో చేర్చడానికి బిజెపి ప్రభుత్వాలు జంకుతున్నాయి.భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో నేటి విద్యార్థి యువకులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నిజమైన దేశభక్తి గల గొప్ప నాయకుడిగా భగత్ సింగ్ ఎప్పటికీ వామపక్ష విద్యార్థి ఉద్యమాలలో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు.భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ బలమైన విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏపల్లి మండల అధ్యక్షు,కార్యదర్శిలు బుషరాజు రాము,దున్న రవి మనోహర్,మహేష్,రాజు, సోమేశ్,అశ్విని, అనిత,రేణుక, మౌనిక,వెన్నెల సరస్వతి,నరేష్,శ్రీకాంత్, వంశీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

గుండాల, మార్చి 23 (మనం న్యూస్): ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలు అభివృద్ధి పరుచుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు గురువారం రోజున మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయతీ పురస్కారాలలో భాగంగా మండల స్థాయి పురస్కారాలను వివిధ రంగాలలో అభివృద్ధి పరుచుకున్న గ్రామపంచాయతీలకు షీల్ బహకరించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ జనార్దన్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

స్పోర్ట్స్ క్లబ్‌కు క్రికెట్ కిట్ అందించిన నాగరాజుశర్మ

ఇల్లంతకుంట, మార్చి 23 (మనం న్యూస్): ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఖేలో కరీంనగర్ –జీతో కరీంనగర్ క్రికెట్ పోటిల్లో మానకొండూర్ నియోజకవర్గం స్థాయి లో విజేతగా నిలిచిన ఇల్లంతకుంట న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ యువకులకు 'గంగాధర క్షేత్ర' ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన పూజారి, సమాజసేవకులు మూగు నాగరాజు శర్మ తండ్రి దామోదరశర్మ జ్ఞాపకార్థం 30వేల రూపాయల విలువైన క్రికెట్ కిట్‌తోపాటు ఆటగాళ్లకు బ్యాట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజుశర్మ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, యువత ఆటలు ఆడుకునేందుకు వీలుగా మండలంలో క్రీడా మైదానం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుట్టల మల్లన్న, కేతమ్మ, మేడలమ్మ కళ్యాణోత్సవం

కోనరావుపేట, మార్చి 23 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అతి పురాతనమైన పుట్టల మల్లన్న దేవాలయంలో గురువారం పుట్టల మల్లన్న, కేతమ్మ, మేడలమ్మ, పుట్టల ఎల్లమ్మ, మునిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చేకుంట మహేష్ యాదవ్, వైస్ చైర్మన్ ఎక్కల దేవి కొమురయ్య, మాజీ చైర్మన్ పబ్బ అంజయ్య, సర్పంచులు కదిరే శ్రీనివాస్, కెందే గంగాధర్, మానక సత్యం, చేపూరి గంగాధర్ భక్తులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి శిక్ష పట్ల కాంగ్రెస్ నాయకుల మౌన దీక్ష

రాజన్న సిరిసిల్ల, మార్చి 23 (మనం న్యూస్): ఏఐసీసీ అగ్రనేతరాహుల్ గాంధీకి సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడం పట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు కాముని వనిత, వైస్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, టౌన్ కార్యదర్శి కసర్ల రాజు, నక్క నరసయ్య, నూనె శ్రీనివాస్, ప్రశాంత్, కాసర్ల రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిమల్ల భాను, చిందమ్ శ్రీనివాస్, దేవరాజు, సతీష్, మైనారిటీ సెల్ నాయకులు రియాజ్, మోహసిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు

సుల్తానాబాద్, మార్చి 23, (మనం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రంలో కుమ్మర శాలివాహన జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శాలివాహన శకం యుగపురుషుడు భారత దేశ పరిపాలకుడు శాలివాహనుడు జయంతి వేడుకలను మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. భారత దేశ నలుదిక్కుల పరిపాలన దీక్షాపరుడు శాలివాహనుడు పరాక్రమశాలినిగా అభివర్ణిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు నల్లవెల్లి ప్రభాకర్, తొర్రి కొండ కనకయ్య, తొర్రికొండ సాయిలు, తొర్రికొండ సత్యనారాయణ, తొర్రికొండ రాజేశం, నల్లవేల్లి రాజమౌళి, నాంపల్లి రవీందర్, తొర్రికొండ లచ్చయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ –మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని విజయవంతం చేయండి



చిగురుమామిడి, మార్చి 23, (మనం న్యూస్): ఛలో ఢిల్లీ –మజ్దూర్ కిసాన్‌సంఘర్షర్యాలీని విజయవంతం చేయాలని సిఐటియుజిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కులు,చట్టాల రక్షణ ,నాలుగు లేబర్ కోడ్‌లు ,విధ్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ ,మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకానికి బడ్జెట్‌కేటాయింపు, పనిదినాలు 200రోజులకు పెంచాలని, కనీస వేతనం600 రూపాయలు కేటాయించాలని ,ధరలపెరుగుదల నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని,ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని తదితరడిమాండ్లసాధన కోసం వచ్చేనెల 5వ తేదిన లక్షలాది మందితో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ విజయవంతం కోసం ప్రతి మండల్లాలోని గ్రామాల నుండి కార్మికులు,కర్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి మారెళ్ల శ్రీలత,నాయకులు సందబోయిన మల్లేషం, వేల్పుల రాములు, పెనుకుల రాజయ్య, గూడెం కుమార్, పోచయ్య, చెరుకు రాజయ్య, కల్పన,మల్లేషం, వెంకటి, సంపత్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసును సీబీఐకి అప్పగించాలి

- సీఎం కేసీఆర్ 30లక్షల నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి
- బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉషా

పెద్దపల్లి, మార్చి 23, (మనం ప్రతినిధి): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘ టనపై తక్షణమే సీబీఐతో విచారణ చేపట్టాలని కేసీఆర్ కుటుంబ సభ్యులు 30లక్షల నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉషా, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజుతో కలిసి గురువారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం దాసరి ఉషా మాట్లాడుతూ ప్రభుత్వం చేతకాని తనం తోనే టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపించారు. జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేసే సిట్‌కు కేసును అప్పజెప్పి లీకులు చేసిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పజెప్పి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంత టి వారైనా సరే తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆవినతిలో కోరారు. పేపర్ లీక్ సమస్యను మొదటగా బీఎస్పీ పార్టీ వెలుగులోకి తెచ్చిందని ఆమె తెలిపారు.

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అమరణ నిరహార దీక్ష పోరాట పలితంగా ప్రభుత్వం 4గంటల్లో దిగి వచ్చి పరీక్షలను రద్దు చేసిందని ఆమే అన్నారు. నిరుద్యోగులకు బీఎస్పీ అండగా ఉండి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ ములుమొరి చంద్రశేఖర్, జిల్లా జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేశ్ పటేల్, జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర గ్యయ్య, మంథని అసెంబ్లీ ఇంచార్జీ జనగామ రవికుమార్, ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, బీఎస్పీ సీనియర్ నాయకులు, ఆయా అసెంబ్లీ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, పట్టణాధ్యక్షులు, మండల కోఆర్డినేటర్లు, గ్రామ మహిళా కన్వీనర్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ భీమా అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం

- బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి

పెద్దపల్లి, మార్చి 23, (మనం ప్రతినిధి): అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకం అమల్లో తెలంగాణా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మైపాల్‌రెడ్డి ఆరోపించారు. ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాలను సందర్శించిన ఆయన, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడగండ్ల వానతో మిర్చి మొక్కజొన్న, వరి పండ్ల తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయలేదని మండిపడ్డారు. ఆపద కాలంలో రైతులకు అండగా ఉండే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినట్లయితే రైతులకు ఇంత అన్యాయం జరిగేది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, మండలాధ్యక్షుడు పర్శ సమ్మయ్య, తూడి రవిందర్,కొమ్ము తిరుపతి, నాంపాని తిరుపతి, పర్శ శంకర్, పెండ్యాల కుమార్, కూకట్ల నాగరాజు, చిట్టవేన సదయ్య, ఎనగందుల సతీష్, భూషణవేన వేణ శ్రీనివాస్‌గౌడ్, మీసా సుధాకర్, కొల్లరి సంతోష్‌లతో పాటు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మళ్లీ అవకాశం కల్పించాలి

వీణవంక, మార్చి 23, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగులు వివిధ కారణాల వల్ల గతంలో గ్రూప్–1 పరీక్షకు దరఖాస్తు చేసుకోలేకపోయారని అలాగే పేపర్ లీకేజి కారణంగా ఈ పరీక్షను రాష్ట్రప్రభుత్వం రద్దు చేసిందని, అర్హులైనవారు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని, టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాలులీకేజి చేసిన వారినికఠినంగా శిక్షించాలని మండల బిజేపి యువమోర్చానాయకులు మోర్తాల రఘు వరణ్ అన్నారు. అలాగే ఉస్మానియాతోపాటు పలు యూనివర్సిటీలలో పిహెచ్‌డి విద్యార్థుల వార్షికఫీజును 2500 రూపాయాల నుండి ఏకంగా 25వేల రూపాయలకు పెంచారని ఈ నిర్ణయం వల్ల పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులు పరిశోధన రంగానికి దూరం అయ్యే అవకాశం ఉందని అన్నారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

- సీపీఎం జోన్ కార్యదర్శి అశోక్

జమ్మికుంట, మార్చి 23 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన కరీంనగర్ జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట బస్టాండ్ లో సిపిఎం జమ్మికుంట జోన్ కమిటీ ఆధ్వర్యంలో చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరణ చేసి, ప్రయాణ ప్రాంగణం, గాంధీ చౌక్ లోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తులమని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపి, దేశంలోని సంపదను దోచి అదాని, అంబానిలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. నిత్యావసర ధరలను రోజురోజుకూ పెంచుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు తిరుగుతూ సిపిఎం జనచైతన్య యాత్ర ఈ నెల 26వ తేదీన కరీంనగర్ చేరుకుంటుందన్నారు. ఈయాత్రకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య నాయకత్వం వహిస్తారని, ప్రజలు, మేధావులు, కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, సిహెచ్.రాములు, నాయకులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 17వ వార్డులో గురువారం వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ– పూర్ణచందర్ ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. వార్డులోని పోగుల విజయ రాములు, పాశికంటి వనజ సతీష్, బల్ల లలిత రాజేందర్, రాపెల్లి అరుణలకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందించారు. ఇట్టి చెక్కులు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు గడ్డం సుధాకర్, గడ్డం అనురాధ, సంగెం రాము, సింగం శరత్, రాపెల్లి సాయి, వినయ్ పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- బీజేపీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

కరీంనగర్, మార్చి23(మనం న్యూస్): అమరవీరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ బిజెపి కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతి, అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని 12 మంది యువకులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి ,బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23 సంవత్సరాల ప్రాంతంలోనే ఉరికొయ్యలపై ఊయలలూగి అమరత్వం పొందిన వీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల జీవిత పోరాట స్ఫూర్తి, త్యాగం నేటి తరానికి స్ఫూర్తి కావాలనన్నారు. ఈ కార్యక్రమంలో కె.యాదవరాజు, విద్యాసాగర్, ప్రణయ్, వెంకటసాయి, వేణు, దీపక్, కరుణాకర్, తిరుపతి, సాయికిరణ్, మహేందర్‌లు రక్తదానం చేశారు.

రాజ్ కహాని సినిమాను విజయవంతం చేయాలి

- కథానాయకుడు కార్తికేన్ రాజు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 23 (మనం న్యూస్): సృష్టిలో అన్నిటికన్న మహోన్నతమైన అమ్మ ప్రేమ ఇతివృత్తంగా నిర్మించిన రాజ్ కహానీ సినిమాను జిల్లా ప్రేక్షకులు ఆదరించి విజయవంతం చేయాలని ఆ సినిమా కథానాయకుడు కార్తికేన్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24న విడుదల కానున్న ఈ సినిమాను వీక్షించి జిల్లా ప్రజలు తమకు ప్రోత్సాహాన్నందించాలన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాను స్వయంగా నటించి, నిర్మించి, దర్శకత్వం వహించిన సినిమాను ప్రేక్షకులు ఆదరించి, ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు. పుట్టిన గడ్డ ఇచ్చిన ధైర్యంతో కత్తిమీద సాముల సినిమా పూర్తి చేశామని, తాము పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతం నుండి వచ్చామని చెప్పుకునేందుకు ఇష్టపడని పరిస్థితుల నుండి ఇక్కడి కళాకారులు పూర్తిస్థాయిలో నిలదొక్కుకునే విధంగా సినిమా పరిశ్రమ తయారయ్యిందని చెప్పారు. సినిమా ఇతి వృత్తమంతా అమ్మ ప్రేమ మీద ఆధారపడి ఉంటుందని, అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అని చెప్పారు. తెలంగాణ నుండి మొట్టమొదటగా జెండా ఎగురవేసిన ఏకైక నటుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సినీ నటుడు మల్లారెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్ కు, కళాకారులకు ఎనలేని సంబంధం ఉందన్నారు. తాను 35ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో చిన్న పాత్రలతో ముందుకుసాగుతునట్లు చెప్పారు. రాజ్ కహానీ సినిమా మతసామరస్యంతో కూడిందని, ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో సినిమా సహ నిర్మాత ధార్మికేన్ రాజు, నటులు, పాల్గొన్నారు

ఆనందోత్సవాల మధ్య శోభకృత్ నామసంవత్సర వేడుకలు

వీణవంక, మార్చి 23, (మనం న్యూస్): తెలుగునూతనసంవత్సరం (శోభకృత్),ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఆనందోత్సవాల మధ్యవేడుకలు జరుపుకున్నారు. మామిడాలపల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు సంతోష్‌చార్యులు, నరసింహ చార్యులు పంచాంగశ్రవణం చేశారు. ఏ యే రాశుల వారికి గ్రహగతులు ఎలా ఉన్నాయో భక్తులకు వివరించారు. అలాగే ఈసంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పంటలు బాగా పండుతాయని అన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆశీర్వచనం చేసి ఉగాది పచ్చడి తీర్థం ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తో పాటు పలువురుభక్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

23వ సారి రక్తదానం చేసిన ప్రాణదాత

- మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షుడు విద్యాసాగర్

పెద్దపల్లి,మార్చి23(మనంప్రతినిధి) పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షులు విద్యాసాగర్ 23సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షుడు గంగిపెల్లి విద్యాసాగర్ 23సార్లు స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ప్రాణదాతగా మిగిలాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తులను స్మరిస్తూ ఆపదలో ఉన్న పేషేంట్‌కి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో మందిని ఆపదలో ఆదుకుంటున్న మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విద్యాసాగర్‌ని మరియు సంస్థ సభ్యులను కరీంనగర్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, నేషనల్ యూత్ ప్రాజెక్టు స్టేట్‌కో ఆర్డినేటర్ యాదవరాజులు అభినందించారు.

పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి

వీణవంక, మార్చి 23, (మనం న్యూస్): మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన వేతనం3వేల రూపాయలను వెంటనే చెల్లించాలని మండలంలోని మధ్యాహ్న భోజనకార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 నెలలక్రితం ప్రస్తుతం ఇస్తున్నవేతనం 1000 రూపాయలను 3వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ముందు ధర్నా చేశామని దీనికి స్పందించిన ముఖ్యమంత్రికెసీఆర్ నెలసరి వేతనం వెయ్యి రూపాయల నుండి 3వేలకు పెంచుతున్నామని హామీ ఇచ్చి తమతో సమ్మెను విరమింపచేశారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు పెంచిన వేతనాలు అమలు చేయలేదని ,ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు హర్షణీయం

రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డు పరిధిలో 100 శాతం ఇంటి పన్ను వసూలైన సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యలు గురువారం వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన, వార్డ్ ఆఫీసర్ పరశురాములు, బిల్ కలెక్టర్ శేఖర్ కి ఇతర సిబ్బందిని గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దార్ల కీర్తన మాట్లాడుతూ వంద శాతం ఇంటి పన్ను ఎనలేని గౌరవాన్నిపెంచిందని, ఈ సందర్భంగా వార్డు ప్రజలందరికీ, క్రియాశీలకంగా వ్యవహరించిన వార్డు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

వీణవంక, మార్చి 23, (మనం న్యూస్): ఇటీవల కురిసిన అకాలవర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి కెసీఆర్ కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి వచ్చిన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో నిరసన తెలుపడంప్రతి పౌరుడు హక్కు అని అలాంటి హక్కులను కాలరాస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేస్తుందని, ఇలాంటి అక్రమ అరెస్టలకు భయపడేదిలేదని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డి, నాయకులు గంగాడి రాజిరెడ్డి, ఎండి.రజాక్, ఎండి.అన్వర్,పలువురు కార్యకర్తలు ఉన్నారు.

వాగేశ్వరిలో సీపీఆర్ టెస్ట్‌పై అవగాహన సదస్సు

తిమ్మాపూర్, మార్చి 23 (మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలోగురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థులకు సి.పి.ఆర్–కార్డియోప ల్మోనరీ రిససిటేషన్–సీపీఆర్) టెస్ట్ అంశం పై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రెటరీ డా. గంధ్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఇటీవల కాలంలో వయోభేదం లేకుం డా అకస్మాత్తుగా గుండెపోటులకు గురవుతున్నారని, గుండెపోటు ప్రమాదాల నుండి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనితో కొంత మేరకు గుండెపోటు మరణాల నుంచి కాపాడ వచ్చు అని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పీ.కేశవరెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణా రెడ్డి, డా. రాజేంద్రప్రసాద్ తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల జన రల్ సెక్రెటరీ డా. గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డా.డి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.సిహెచ్ శ్రీనివాస్, కళాశాల ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.సాయినాథ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ — నారాయణపేట-వనపర్తి

భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు, బలిదాన్ దివాస్ వర్ధంతి వేడుకలు

వనపర్తి ప్రతినిధి, మార్చి 23, (మనం న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు, బలిదాన్ దివాస్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పార్లమెంటులో బాంబులు వేసి, ఉద్దేశపూర్వకంగానే పట్టుబడ్డారన్నారు. ఉరిశిక్ష పడ్డ బ్రిటిష్ పాలకులను క్షమాభిక్ష కోరడానికి నిరాకరించిన ధైర్యం, ఆత్మ అభిమానం ఆయన దన్నారు. మార్చి 23న ఆయనను, రాజ్గురు సుఖదేవులను కూడా, ఉరితీసారన్నారు.యువత ముందుకొస్తేనే దేశం పురోగమిస్తుందని, భావించారన్నారు. యువత పెడదారి పడుతోందని,ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటంలో ప్రపంచం చరిత్రలోనే అత్యున్నత స్థానం ఆయన అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన నివాళి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ కార్యవర్గ సభ్యుడు అవినాష్, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి సతీష్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి పరమేష్, మండల యూత్ అధ్యక్షుడు సందీప్, వనపర్తి పట్టణ యువత అధ్యక్షులు లోకేష్, బాలు, శ్రీకాంత్, సైదులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు

సాగర సంఘం పట్టణ అధ్యక్షుడిగా సూగూరు మురళి సాగర్ ఎన్నిక

వనపర్తి ప్రతినిధి, మార్చి 23, (మనం న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ సాగర సంఘం భవనంలో ఆదివారం పట్టణ సగర సంఘము కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్షుడుగా సుగూరు మురళి సాగర్, ప్రధాన కార్యదర్శిగా రావుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా చీర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షునిగా పోతులపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా చీర్ల శాంతన్న, అంకూరు మన్యం, కొమ్ముల శాంతన్న, గుంటి నారాయణ, గుంటి రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా రాఘవేందర్ సాగర్, న్యాయసలహాదారు ,నాసనల్లి రాజు సాగర్ లను ఎన్నుకున్నారు.జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరు తప్పకుండా సగర సంఘానికి సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణుసాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు సాగర్, వనపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు మహేష్ సాగర్, చీర్ల పెద్దనాగులు, చీర్ల జనార్ధన్ సాగర్ , మార్కెట్ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, చీర్ల గోవర్ధన్ సాగర్, గుంటి బుచ్చన్న సాగర్, చంద్రుడు సాగర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కొత్త కోట చౌరస్తా లో ఉన్న భగీరథ మహర్షి విగ్రహాని కి పూలమాల వేశారు.

వనపర్తి న్యాయవాదుల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఎన్నికల అధికారులు వెంకటరమణ అశోక్ రావు

వనపర్తి ప్రతినిధి, మార్చి 23, (మనం న్యూస్): వనపర్తి న్యాయ వాదుల సంఘము ఎన్నికలు ఈ నెల 31 నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్ విడుదల అయిందని వనపర్తి ఎన్నికల అధికారులు వెంకటరమణ, డి అశోక్ రావు లు తెలిపారు.మార్చ్ 24 శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు అన్ని పోస్టులకు నామినేషన్ లు స్వీకరించబడునని మార్చ్ 25 న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ లు పరిశీలించబడునని అనంతరం 1 గంట నుండి 5 గంటల వరకు నామినేషన్ ఉపసంహారణ ఉంటుందని 31 న ఎన్నికలు ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడునని 3 గంటలనుండి కౌంటింగ్ మరియు ఫలితాలు వెల్లడించబడుతుందని తెలియజేశారు.

స్వీపింగ్ మిషన్ దగ్ధం

- ప్రజల సొమ్ము బుగ్గి పాలు
- మున్సిపాలిటీ అవినీతిలో భాగం
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



వనపర్తి ప్రతినిధి, మార్చి 23, (మనం న్యూస్): దాదాపు 70 లక్షల నుండి కోటి రూపాయలు వరకు ఖర్చు పెట్టి తెచ్చి రోడ్డు వెడల్పు సమయంలో దానిని మూలకు పెట్టి ప్రజల సొమ్ము వృధా చేసారని అఖిలపక్ష ఐక్య వేదిక పలుమార్లు దానిపై పోరాటం చేసిందని కానీ దాని వెనక్కి పంపకుండా అలాగే పెట్టి, ఇప్పుడు దాన్ని అంటిపెట్టారా లేక షార్ట్ సర్క్యూట్ అయిందాఅని అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులు అనుమానం వ్యక్తం చేశారు. ఒక్కసారి కూడా ఉపయోగపడకుండా దాన్ని నిలబెట్టడం పలు అనుమానాలకు దారితీస్తుంది ఎందుకంటే మొదట తెచ్చిన సమయంలో అది నడవలేక రాజీవ్ చౌక్ లో కొందరు ప్రజాప్రతినిధులు దాన్ని నెట్టు కూటూ నడిపారని తరువాత ఊరికినే పెట్టేసి ఇప్పుడు అది పనిచేయడం లేదనీ తెలిసి అంటి పెట్టారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలధనం వృధా చేస్తున్నా నాయకులు రాజీనామా చేసి ప్రజలకు జవాబు చెప్పాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి పలుమార్లు ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చిన స్పందించలేదని అఖిల పక్ష ఐక్య వేదిక తెలియచేసారు.

ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి

- నెల రోజుల్లో న్యాయవాదులకు ఇళ్ళ స్థలాలు
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర లీగల్, మార్చి 23 (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకమని, న్యాయ వాదులకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న డిజిటల్ లైబ్రరీ ,పెండింగ్ పనుల నిధులను మంజూరు చేసి ఉత్తర్వులను బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం రాజారెడ్డి, నాయకులకు మంత్రి గంగుల అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, కరీంనగర్ లాయర్లకు ఇచ్చిన హామి మేరకు నెల రోజుల్లో ఇళ్ళ స్థలాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అందుకు మీ సహకారం కావాలని అన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అదనపు నైపుణ్యాల కల్పనకు ప్రత్యేక కృషి

- 2 వేల మంది విద్యార్థులకు కోడింగ్‌లో శిక్షణ
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, మార్చి 23, మనం ప్రతినిది: జిల్లాలో ప్రభుత్వ పాటశాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన సాంకేతిక అదనపు నైపుణ్యాలు కల్పించేందుకు సంపూర్ణ కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జంగేడు స్కూల్ పరిధిలో కంప్యూటర్ లేకుండా కోడింగ్ అంశంపై విద్యార్థులకు అందించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు అదనపు నైపుణ్యాలు అందించేందుకు సి.ఎస్.ఆర్ కింద హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు, దిశా ఫౌండేషన్ వంటి ఎన్జీవోల సహకారంతో పలు కార్యక్రమాలు అమలు చేశామని, ప్రస్తుతం విద్యార్థులకు కంప్యూటర్ లేకుండా కోడింగ్ అంశంలో పరిజ్ఞానం అందించేందుకు ఇంటెల్, నెకట్స్ స్కిల్స్ 360,యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాలోని 13 ప్రభుత్వ పాఠశాల పరిధిలో 2 వేల మంది విద్యార్థులకు కోడింగ్ అంశంపై శిక్షణ అందించామని కలెక్టర్ పేర్కొన్నారు.గత సంవత్సరం జిల్లాలో 4 పాఠశాలల్లో కోడింగ్ అంశం పై శిక్షణ అందించామని, ప్రస్తుతం 13 ప్రభుత్వ పాఠశాలలో మార్చి 4 నుంచి మార్చి 21 వరకు ప్రతిరోజు ఆన్లైన్ ద్వారా 80 నిమిషాల పాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.విజ్ఞాన రంగంలో గొప్ప పేరు సాధించిన రామానుజన్, కల్పనా చావ్లా మొదలైన అనేక మంది మహాత్ములు మారుమూల ప్రాంతాల నుంచి వచ్చారని, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగం విద్యార్థుల లక్ష్యాల సాధనకు సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.

దేశంలో నిర్వహించే యు.పి.పి.ఎస్సి పరీక్షల్లో సైతం అనేక మారుమూల ప్రాంతాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎంపిక అవుతారని, విద్యార్థులు మార్కులపై కాకుండా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవడంపై అధిక శ్రద్ధ వహించాలని, మన వద్ద ఉన్న వనరులను సంపూర్ణంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.విద్యార్థులకు కంప్యూటర్లు లేకుండా ప్రో గేమ్ విధానం ద్వారా కోడింగ్ లో శిక్షణ అందించేందుకు ముందుకు వచ్చిన ఇంటెల్, నెకట్స్ స్కిల్స్ 360,యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ శిక్షణ వల్ల కలిగిన ప్రయోజనాల పై డాక్యుమెంటరీ తయారు చేయాలని కలెక్టర్ కోరారు. భవిష్యత్తులో జిల్లాలో ఉన్న మిగిలిన పాఠశాలల్లో సైతం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందించాలని, దానికి అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం తరుపున అందజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెకట్స్ స్కిల్స్ 360 సంస్థ ప్రతినిధి సౌజన్య, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సీనియర్ మేనేజర్ నేహా, సంస్థ ప్రతినిధి ముంతాజ్, డి.ఈ.ఓ,రామ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోంది

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్
- జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మౌన నిరసన

ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో): దేశంలో ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆరోపించారు. రాహుల్ గాంధీ కి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ బీజేపీ విధానాలపై విరుచుకు పడ్డారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆదేశానుసారం గురువారం జిల్లా కాగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ చిత్ర పటం ముందు రెండు గంటల పాటు మౌన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కి పెరిగిన ప్రజాదరణ తట్టుకోలేక బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కవ్వింపు చర్యలకు దిగుతుందని విమర్శించారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ ఇంటి పేరు ప్రస్తావనే తీసుకురాలేదని రాహుల్ గాందీ పై పన్నిన కుట్రలో భాగంగానే ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని కోర్టులో తాను చెప్పిన ప్పటికీ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. రాహుల్ గాందీ కుటుంబం పై నిందలు వేస్తే గాంధీ ని అవమానించడమే అని అన్నారు. రాహుల్ గాంధీ పై నిందలు మోపి బీజేపీ ప్రభుత్వం గాడ్సే వారసులని మరోసారి నిరూపించుకున్నారని ఎద్దేవ చేశారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు సైతం లెక్కచేయని పార్టీ కాంగ్రెస్ అని ఇటువంటి బెదిరింపులకు మా అధినాయకత్వం భయపడదని ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. అనంతరం పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతి పక్ష పార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం అధికార మధం పేరుతో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడు తోందని మండిపడ్డారు.అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..భారత దేశ పౌరులకు రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారని అది ఇప్పుడు ప్రభుత్వాలకు పెద్ద నేరంగా కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ లను దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ ప్రశ్నించే వారిపై దాడులు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పై పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకనే సంబంధం లేని కేసుల్లో కాంగ్రెస్ అధినాయకత్వాన్ని ఇరుకిస్తుందని ఆరోపించారు. ఎన్ని కుత్రంత్రాలు పన్నినా రాహుల్ గాంధీ భయపడే నాయకుడు కాదని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విరితోపాటు రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,రాష్ట్ర యస్ టి నాయకులు బానోత్ రాజు,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు,దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,తలారి చంద్ర ప్రకాష్, గింజల నర్సిరెడ్డి,భూక్యా బాలాజీ నాయక్, నగర ఓబిసి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర సేవాదళ్ అధ్యక్షులు ఖిఛీ గౌస్,ఎంపీటీసీ నల్లమోతు లక్షయ్య, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, నూకారపు వెంకటేశ్వర్లు, దిరిశాల వేంకటేశ్వర్లు, కొట్టేముక్కల నాగేశ్వరావు, ఇబ్రహీం, గడ్డం వెంకటయ్య, భోజడ్ల సత్యనారాయణ, గడ్డి కొప్పుల ఆనందరావు, బీరెడ్డి రమేష్, మద్ది వీరారెడ్డి, కాళంగి కనకరాజు, పూర్ణ, చింతల ఉపేందర్, మహామూద్, ముజాహిద్దీన్, రుకముద్దీన్, అబ్దుల్ అహద్, రంజాన్, పాషా, వాసిమ్, బచ్చలకూర నాగరాజు, యాదవల్లి నాగరాజు, పగికత్తుల సుదర్శన్, నారపోగు సుదర్శన్, పర్వత శ్రీనివాస్, రెంటాల ప్రసాద్, గోపి, తదితరనాయకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ అడుగుజాడల్లో నడుద్దాం

- దేశాన్ని కాపాడుకుందాం
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా హరి నాయక్

గార్ల, మార్చి 23 (మనం న్యూస్): భగత్ సింగ్ అడుగు జాడల్లో నడుస్తూ దేశాన్ని కాపాడు కోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరి నాయక్ కోరారు.గురువారం గార్ల మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా భగత్ సింగ్ 92వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిన్నతనం నుండి ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని అన్నారు. ప్రజలను చైతన్యపరిచి పోరాటాలు నిర్వహించి తన చిన్నతనంలోనే ఉరికంబానికి వెక్కి విప్లవం వర్ధిల్లాలని కొనియాడారు.నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని పోరాటాలు ఉద్యమాలలో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ మండల అధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్ , లకావత్ శ్రీను, గుగులోతు రమేష్ , ఆర్ వీరన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

హుజుర్ నగర్, మార్చి 23, మనం న్యూస్: పత్రిక స్వేచ్ఛను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని టియుడబ్ల్యూజే, ఐజేయు జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వర్రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట సేవ్ జర్నలిస్టు డే కార్యక్రమంలో భాగంగా యునియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ... దేశంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. బావ స్వేచ్ఛ ప్రకటనను పత్రికలను అడ్డుకోవడం సరిఅయిన నిర్ణయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం చే ఉరి తీయబడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్‌గుర్, భగత్‌సింగ్, సుక్‌దేవ్‌పోరాటల స్ఫూర్తితో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వార్తలు రాసిన జర్నలిస్టులపై దాడులు చేసి హత్యలు చేస్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయని, జర్నలిజం ప్రమాదంలో పడిందని, దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. రాజ్యంగంలో నాలుగోవ స్తంభంగా పిలువబడే మీడియాను నియంత్రంచేందుకు కొత్త చట్టాలను రూపోందించడం సరియైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ ప్రతినిధి వర్గం బాసవోజ్ శ్రీనివాస్ చారి, శేషం రాజు, వెంకట్‌రెడ్డి, అంజయ్య, రమేష్‌బాబు, రామకృష్ణ, పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ — గద్వాల-కల్వకుర్తి

టీబీ నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- 2025నాటికి దేశంలో టీబీ నిర్యూలనే లక్ష్యంగా కృషి
- టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, మార్చి 23, (మనం ప్రతినిధి): టీబీ వ్యాధి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిక్షయ పోషణ యోజన పోస్టర్‌ను గురువారం కలెక్టర్, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025నాటికి టీబీ రహిత భారతదేశం రూపొందించాలనే లక్ష్యం నిర్దేశించుకొని, దానికి తగిన విధంగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నామని, విస్తృతంగా గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో టీబీ లక్షణాల పట్ల అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 2018ఏప్రిల్ 1నుంచి గుర్తించిన ప్రతి టీబీ రోగికి నెలకు రూ.500లు పూర్తి చికిత్స కాలం పోషక ఆహార నిమిత్తం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టీబీ నిర్ధారణ పరీక్షలు చికిత్స పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాక అధికారి డా.ప్రమోద్‌కుమార్‌మాట్లాడుతూ జిల్లాలో 5టీబీ సెంటర్లు పెద్దపల్లి, రామగుండం, మంథని, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్‌లలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 24ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14డీఎంసీలు, టీబీ వ్యాధి నిర్ధారణ ఉపయోగించే సిబినాట్ యంత్రం గోదావరిఖనిలో ట్రునాట్ యంత్రాలు పెద్దపల్లి,మంథనిలో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని తెలిపారు. టీబీ వ్యాధికి 4లక్షణాలు ఉంటాయని 2వారాలకు పైగా దగ్గు, తరుచుగా జ్వరం రావడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు గమనిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాచారం అందించాలని డీఎంఅండ్ హెచ్‌వో తెలిపారు. టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకొని పూర్తిగా నమయైన వారిలో సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చేవారిని టీబీ చాంఫియన్లుగా ఎంపిక చేసి వారి ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, టీబీ పట్ల ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదని పూర్తిస్థాయిలో చికిత్సతో నయం చేయవచ్చని, లక్షణాలు గలవారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

గార్లలో నాయకుల ముందస్తు అరెస్ట్

- ఎస్ఐ వెంకన్న

గార్ల, మార్చి 23 (మనం న్యూస్): ఉమ్మడి ఖమ్మం ,వరంగల్ జిల్లాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అకాల వడగండ్ల వానల ద్వారా నష్టపోయిన రైతుల పంటలను పరిశీలనకు వస్తున్న సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గార్లలో బిజెపి, కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం, న్యూడెమోక్రసీ నాయకులతోపాటు పలు విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి బయ్యారం పోలీస్ స్టేషనుకు తరలించినట్లు గార్ల ఎస్ ఐ బానోత్ వెంకన్న బుధవారం ఒ ప్రకటన ద్వారా తెలియజేశారు.అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు విమల్ కుమార్ జైన్, యశ్వంత్ రాగూర్, నాగరాజు,మహేష్, సిపిఐ నాయకులు జంపాల వెంకన్న, సిపిఎం నాయకులు గోవింద్, విద్యార్థి సంఘాల నాయకులు మాగం లోకేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

పదో తరగతి హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

పెద్దపల్లి, మార్చి 23, (మనం ప్రతినిధి): పదవ తరగతి విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను ఆన్ లైన్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి గురువారం తెలిపారు. ఏప్రిల్ 03వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు నేపథ్యంలో విద్యార్థులు హాల్ టికెట్‌లు బీఎస్ఇ.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్‌లో శుక్రవారం నుండి అందుబాటులో ఉంటాయని, 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు సంబంధించిన హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విధ్యాధికారి మాధవి తెలిపారు.

ఇంటి కొచ్చిన కంటి వెలుగు

- కంటి వెలుగు కార్యక్రమంపై సర్వత్ర ప్రశంస

మంథని, మార్చి 23, మనం న్యూస్: ఇంటికొచ్చి స్వయంగా కంటి పరీక్షలు చేయడంతో కంటి వెలుగు కార్యక్రమంపై సర్వత్ర ప్రశంసలు వెలువడుతున్నాయి. గురువారం మంథని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కోమురోజు మారుతీ అనారోగ్యం గురి కాగా ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. ఇది గమనించిన కంటి వెలుగు ఆపరేటర్ సతీష్ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి కంటి పరీక్షలు నిర్వహించడంతో సర్వత్ర అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా,ఆశా కార్యకర్త రూప,తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీ కంటే రైతులకి ఇచ్చిన నష్టపరిహారం చాలా తక్కువ

- నష్టపోయిన ప్రతి రైతుకి ఎకరానికి రూ. 30,000 చెల్లించాలి
- టీడీపీ మండలం కమిటీ డిమాండ్

బోనకల్, మార్చి 23 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకి 10,000 నష్టపరిహారం చెల్లించడం కంటి తుడుపు చర్యగానే తప్ప రైతుని ఆదుకునేలా లేదని బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలతో పోల్చుకుంటే నేడు సీఎం కేసీఆర్ ప్రకటించిన 228 కోట్ల నష్టపరిహారం చాలా తక్కువ అని, ఒక పారిశ్రామికవేత్తకు ఇచ్చే రాయితీ నేడు రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఇచ్చే విధంగా కేసీఆర్ ప్రకటన ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న రైతులకు కంటే 10 శాతం ఉన్న పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్రతి వాచి పరుస్తుందని రైతులను ఆదుకునే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు మొక్కజొన్న రైతు పంట పండించటానికి 30 వేల నుండి 40 వేల రూపాయల పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంటుందని, బోనకల్ మండలం లో చివరి భూములకు సాగర్ నీరందక, కొంతమంది రైతులు ఆయిల్ ఇంజన్లతో నీటిని సరఫరా చేయడం జరిగిందని, కరెంటు కోతలతో సాగర్ నీరందుక ఇబ్బందులు పడుతున్న రైతుకు తుఫాన్ రూపంలో నష్టం వాటిల్లిందని అన్నారు.మొక్కజొన్న రైతు క్వింటాలు సుమారు 2000 రూపాయలకు అమ్ముతారని అదే రైతు తిరిగి విత్తనాల రూపంలో కేజీ విత్తనాలను 500 రూపాయలకు కొనవలసిన పరిస్థితి రాష్ట్రంలో ఉందని, రైతులు వాడే డీఏపీ లాంటి ఎరువులు 1500 నుండి 1800 వరకు కొనవలసిన పరిస్థితి ఉందని, ఇలా ఎకరానికి 40 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకి పదివేల రూపాయల నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల వరకు నష్టపరిహారాన్ని పెంచాలని తెలుగుదేశం పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. మరియు రైతులకు ప్రకటించిన రైతు రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ జిల్లా నాయకులు భాగం రమేష్ పార్లమెంటరీ రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ జిల్లా నాయకులు సాదినేని హనుమంతరావు మండల ఉపాధ్యక్షులు తుళ్లూరు కొండలరావు,మరీదు బరకయ్య,మైనేని రవికుమార్,పాపినేని వెంకటయ్య, బంధం అనిల్, బానోతు శివల నాయక్,చితిరాల వెంకటేశ్వర్లు, కొమ్మినేని సైదయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం

కాంగ్రెస్ అంటే ముఖ్యమంత్రికి ఎందుకు అంత భయం

- ముఖ్యమంత్రి వస్తే అరెస్ట్ చేస్తారా
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎడవల్లి కృష్ణ

పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లాలోని పంటలు నష్టపోయిన గ్రామాలను సందర్శించడానికి ఖమ్మం వస్తున్న సందర్భంగా టి పి సి సి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ను పాల్వంచ పట్టణ పోలీసులు తన నివాసం లొనే ఈ రోజు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేశారు.ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రజస్వామ్య దేశమా అప్రజస్వామ్య దేశమా అసలు అరెస్ట్ ఎందుకు చేయడం మీము ఏమైనా విధ్వంసాలకు పాల్పడుతున్నామా, ముఖ్యమంత్రి రాకను అడ్డుకుంటాం అని ఏమైనా పత్రిక ప్రకటన ఇచ్చామా కాంగ్రెస్ పార్టీ అంటే కే.సి.అర్ కి ఎందుకు అంత భయం,నీవు తెలంగాణ రాష్టానికి తెలంగాణ ప్రజలకు మంచి చేసి ఉంటే ఇచ్చిన ప్రతి హామీ నిలపెట్టుకొని ఉంటే తెలంగాణ రాష్ట్ర అబివృద్ధికి పాటు పడి ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటం అడకపోయి ఉంటే నీవు భయపడే వాడివి కాదు,అరెస్టులకు భయపడేది లేదు నీ ప్రభుత్వం కులే రోజు అతి దగ్గరలో ఉంది రాబోయే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం ఖబర్దార్ కే.సి.అర్ అంతకు అంత మూల్యం చెల్లించక తప్పదు అని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి

పాల్వంచ టౌన్, మార్చి 23 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేసేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలను జయప్రదం చేయాలని,అందులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈనెల 26 నుండి చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం పాల్వంచ మండలంలోని పాండురంగాపురం, ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం), మొండికట్ట,యానంబైల్, కిన్నెరసాని,కోడిపుంజులవాగు,పునుకుల జడ్పిటిసి సభ్యులు బరపటి బి ఆర్ ఎస్. మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం,వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య లతో కలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ ఈనెల 26 తేదీన పాండురంగాపురం గ్రామంలో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు తో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారన్నారు. పార్టీ శ్రేణులు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడమే సమ్మేళనాల ప్రధానోద్దేశమన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి సభ్యులు బరపటి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, వైస్ ఇ్క మార్గం గురవయ్య, ఎంపీటీసీలు ఉండ్రాతి రవి,అజ్మీర నేజీ,సర్పంచులు జీవన్ రెడ్డి, రమేష్,సాధు,గోపి,సొసైటీ డైరెక్టర్లు సామ జనార్దన్ రెడ్డి,భూక్య కిషన్,నిమ్మల సువర్ణ, బిఆర్ఎస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి,వీరారెడ్డి,సంపత్ రెడ్డి,కలగట్ల నాగిరెడ్డి,వెంకటనారాయణ,కొంగర అప్పారావు,పునుకుల ఉదయ్, పవన్,కొండలరావు,సామా వెంకటరెడ్డి,బై శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శించిన నాక్ కమిటీ బృందం

భద్రాచలం, మార్చి 23 (మనం న్యూస్): భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం నాక్ కమిటీ బృందం సందర్శించింది. ఈ కమిటీలో చైర్మన్ ప్రొఫెసర్ శిరీష్ కులకుర్ణి, మెంబర్, కోఆర్డినేటర్ డాక్టర్ ముప్వ విజయలక్ష్మి, సభ్యులు డాక్టర్ బెండిక్ ఉన్నారు.కళాశాల పనితీరును ఈ కమిటి పరిశీలించింది. వివిధ రికార్డులను పరిశీలించింది. తరగతి గదులను పరిశీలించింది. అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భద్రాచలం ప్రభుత్వ పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ... ఈ సందర్భంగా విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి భద్రయ్య, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

శ్రీ శుభకృత్ నామ సవంత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలి

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (మనం ప్రతినిధి): తెలుగు సంవత్సరాది శ్రీ శుభకృత్ నామ నూతన సవంత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) మల్లెల సుబ్బారావు ఆకాంక్షించారు. పట్టణంలోని బజనమందిర్ ఏరియా విద్యాపరిషత్ హాలునందు జరిగిన పంచాంగ శ్రవణం, బ్రాహ్మణ సమాఖ్య ముద్రించిన తెలుగు సంవత్సరాది క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని ఆచరిస్తూ భవిష్యత్ తరాలని వాటిని అందించాలని కోరారు. మానవ జీవన విధానాన్ని సరిదిద్దిన మతమని, హిందూమతంలో జ్ఞానాన్ని పెంచుకునేందుకు మహర్షులు వేదాలను అధ్యయనం చేసేవారాన్నరు. నేను అనే సంకుచితవావం నుంచి మనము అని గ్రహింప చేసే విశాలభావాన్ని అలవారిచేదే ఆధ్యాతిమిక తత్వమన్నారు. శ్రీనివాసశర్మ పంచాంగా శ్రవణం చేశారు. కార్యక్రమంలో అధికారులు జె.జానకిరామ్, సిల్వ కృష్ణ, డాక్టర్ చంద్రమోహన్, సమాఖ్య నాయకులు శుభ శర్మ, ఎస్.వి.రమణమూర్తి, ఉమామహేశ్వర్ రావు, బి. సత్యనారాయణ మూర్తి, పాండురంగా చారి, రాజారామ్, కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో గ్రామాలలో మంచి వాతావరణం నెలకొంటుంది

- ముగిసిన కొమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు

కారేపల్లి రూరల్, మార్చి 23 (మనం న్యూస్):ఙక్రీడలతొ గ్రామాలలొ మంచి వాతావరణం నెలకొంటుందని సర్పంచ్ కల్తి భద్రమ్మ అన్నారు. ఉగాది, పోలేరమ్మ జాతర సందర్భంగా మండల పరిధలొని కొమ్ముగూడెం గ్రామంలొ నిర్వహించి కొమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేడు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎందరో క్రీగాకారులు గ్రామీణ స్థాయిలొ ఇలా జరిగిన పోటీలలొ ప్రతిభ కనబరిచినవారే అన్నారు. ఇలాంటి క్రీడల వల్ల భవిష్యత్తు తరాల వారు మొగ్గ చూపి సరదాగా ఆడుతూ వారి జీవితాన్ని మలుపుతిప్పే ఉద్యోగాలు సైతం పోందే అవకాశం ఉందని, మండలంలొ అనేకమంది క్రీడాకారులు ఉద్యోగం పొందిన సందర్భం ఉందన్నారు. పోటీలలో పాల్గొనే వారికంటే వారిని పోత్రహించే వారు గొప్పవారని, పోటీలు విజయవంతంగా నిర్వహించేందుక సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందించారు. పోటీలలొ గెలుపోందిన విజేతలకు 20016రూపాయల మెదటి బహుమతి ఖమ్మంలొని శశి మల్టీస్పెషాలీటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ దమ్మాలపాటి శ్రీనివాస్‌రావు, 16016రూపాయల రెండవ బహుమతి సాయి బ్రిక్స్ యజమానికి పాకాలపాటి దామోదర్, 12016 రూపాయల మూడవ బహుమతి చీమల నాగేంద్రబాబు, 8016 రూపాయల నాలుగవ బహుమతి ఈసం రాజు, లక్ష్మి, 5016 రూపాయల ఐదవ బహుమతి కేసగారి రాంమూర్తి, ఉపేందర్, స్థానిక సర్పంచ్ కల్తి భద్రమ్మలు వితరణగా అందేశారు. కాగా ఈ పోటీలలో మొదటి బహుమతి గొందిగూడెం, రెండవ బహుమతి పుటానీ తండ, మూడవ బహుమతి కొమ్ముగూడెం, నాలుగవ బహుమతి బర్లగూడెం, ఐదవ బహుమతి అశోక్‌నగర్‌లు గెలుపోందారు. ఈకార్యక్రమంలొ కాటేపల్లి కార్తీక్, కల్తీ రాంబ్రహ్మం, అడపా పుల్లారావు, వర్సా చంద్రశేఖర్, సింగ్ వెంకన్న, ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి బండ్ల రాంబాబు, వై రామారావు, కల్తీ లక్ష్మయ్య, కల్తీ కిరణ్, ముక్తి రాంప్రసాద్, ముక్తి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో దేశ భవిష్యత్తుకే ప్రమాదం

నేలకొండపల్లి, మార్చి 23 (మనం న్యూస్): బిజెపి అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా దేశ భవిష్యత్తుకే ప్రమాదం పొంచి ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయువుపట్టుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 76 వేల కోట్ల రూపాయల నిధులను తగ్గించి ఎరువుల సబ్సిడీలను ఎత్తివేసి రైతులపై పెను భారాలను మోపిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. విద్యా వ్యవస్థను కాషాయకరణ చేస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన విద్యార్థిని విద్యార్థులు యువతపై భూత వైద్యం జ్యోతిష్య శాస్త్రాలను బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా అనేక చట్టాల రూపంలో పౌరుల స్వేచ్ఛ, హక్కులను సాధించుకుంటున్న దేశంలో రాజ్యాంగానికి మతసామరస్యానికి విరుద్ధంగా మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేసి అనాగరిక చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బిజెపి అనుసరిస్తున్న అత్యంత ప్రమాదకర విధానాలను తిప్పికొట్టేందుకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, సంక్షేమం, సామాజిక న్యాయం, మతసామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా జాతీయ పార్టీ పిలుపుమేరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు టీములతో బస్సు యాత్రలను ప్రారంభించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 25న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు సారధ్యంలో కొనసాగుతున్న బస్సు యాత్ర నేలకొండపల్లి మండల కేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకుంటుందన్నారు. యాత్ర జయప్రదం కోరుతూ ఇప్పటికే మండల వ్యాప్తంగా కరపత్రాల పంపిణీ, వాల్ పోస్టర్లు, మైకు ప్రచారం, ఇంటింటికి సిపిఎం పేరుతో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, సిరికొండ ఉమామహేశ్వరి, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, బండి రామమూర్తి, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురళీకృష్ణ, ఎరదేశి నరసింహారావు, భూక్య వీరు నాయక్, రాసాల నవీన్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద బాలునికి నూతన వస్త్రాలు బహుకరణ

వైరా టౌన్, మార్చి 23 (మనం న్యూస్): వైరా మార్కెట్ యార్డ్ ఎదురుగా డెరాలు వేసుకుని నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు వెంకటేష్ కు ఉగాది పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు బహుకరించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్ నివాసి నరాల అన్నపూర్ణ కుమారుడు క్రీ.శే. నరాల మహేష్ రెడ్డి జ్ఞాప కార్థం నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛం ద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, నరాల అన్నపూర్ణ పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం డే

కరకగూడెం, మార్చి 23 (మనం న్యూస్): పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికారంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని పాత్రికేయుల వృత్తి, వేతన భద్రత, హక్కులను పరిరక్షించాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ మార్చి 23న దేశవ్యాప్త ంగా సేవ్ జర్నలిజం డే ను నిర్వహించాలని ఐజేయూ (ఇండియన్ జర్నలిస్టు యూనియన్) పిలుపునిచ్చింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కరకగూడెంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) నియోజకవర్గం కార్యదర్శి తిప్పని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వయంగా పాత్రికేయుడుగా పనిచేసి ఎన్నో రచనలు చేసిన అమరవీరుడు సర్దార్ భగత్‌సింగ్, ఆయన సహచరులు అమరులు రాజగురు,సుఖ్‌దేవ్ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరికంబాన్ని ముద్దాడి ఆత్మబలిదానం చేసిన మార్చి 23ను వారి పోరాటస్ఫూర్తితో సేవ్ జర్నలిజం డే పాటించాలని మార్చి 18-19 తేదీల్లో ఛండీగఢ్‌లో సమావేశమైన ఐజేయూ జాతీయ కార్యవర్గం నిర్ణయం తో పినపాక మండలం లో సేవ్ జర్నలిజం డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫరూఖ్, ఇల్లందుల సురేష్, బుడగం ప్రవీణ్, అఫ్రోజ్, సాయికిరణ్, రఫీ, భిక్షపతి, ప్రేమ్, మోహంత్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలి

- ఎంపిపి శకుంతల కిశోర్
- 9 అంశాలు.. 21 పంచాయతీలు.. 27 అవార్డులు
- గిద్దవారి గూడెం గ్రామానికి 4 అవార్డులు

కారేపల్లి, మార్చి 23 (మనం న్యూస్): పంచాయతీలు సుస్థిరమైన అభివృద్ధి, లక్ష్యాలు సాధించే దిశగాత ప్రతి ఒక్క ప్రజాప్రతినిధిని, అధికారి కృషి చేయాలని సింగరేణి మండల ఎంపిపి మాళోత్ శకుంతల కిశోర్ అన్నారు. దీనదయాళ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్ర వికాస్ పురస్కార్‌లో భాగంగా 2021-22 సంవత్సరానికి జాతీయ పంచాయతీ అవార్డును గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఆయా పంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అందచేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మిగిలిన పంచాయతీలు సైతం అవార్డులు సాధించడానికి అర్హత ఉన్నా, చేసిన పనిని చెప్పడంలో ఉన్న సాంకేతిక లోపంతో రాలేదన్నారు. పంచాయతీల అభివృద్ధి అనేది దేశాభివృద్ధికి సూచికగా నిలుస్తుందని, 9 అంశాలలో అవార్డు రావడంతో మండలంలోని పంచాయతీల అభివృద్ధికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. అవార్డు తీసుకున్న ప్రతి ఒక్కరూ గుర్తుగా కనీసం ఒక మొక్కను నాటి బ్రతికించాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదరికవిముక్త పంచాయతీ, ఆరోగ్యకరమైన, మహిళల, బాలబాలికల స్నేహపూరకమైన, స్వయం సమృద్ధి మౌళిక వసతుల, పచ్చదనం పరిశుభ్రత, సుపరిపాలన, సామాజిక భద్రత, త్రాగునీరు స్వయం సమృద్ధి పంచాయతీలు అనే 9 అంశాలకు సంబంధించి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు 21 పంచాయతీలకు 27 అవార్డులు వచ్చాయన్నారు. పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, పాలక బృందం పనితీరుకు నిదర్శనంగా ఈ అవార్డులు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అవార్డు సాధించాలని అకాంక్షించారు. కాగా అత్యధికంగా గిద్దవారిగూడెం 4 అంశాలలో అవార్డు పోందింది. మహిళల, బాలబాలిక స్నేహపూర్వకమైన, సామాజిక భద్రత, త్రాగునీరు స్వయంసంవృద్ధి విభాగాలలో అవార్డు సాధించిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంపివో రాజారావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులపై మండిపడ్డ మండల కాంగ్రెస్ నాయకులు

బోనకల్, మార్చి 23 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో రావినూతల, గార్లపాడు,రామాపురం,గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో బోనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అర్ధరాత్రి సమయంలో ముందస్తుగా అరెస్టు చేసి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.బోనకల్ మండలానికి ప్రజా ప్రతినిధిగా ఉన్న జడ్పిటిసి మోదుగు సుధీర్, బాబు గోవిందపురం ఎల్ సర్పంచ్ ఉమ్మినేని బాబు లను మండలంలో పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకు వెళ్లకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బంధించడం ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు యొక్క గొంతునొక్కడమని వారు తీవ్రంగా ఖండించారు.అనంతరం మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు ప్రజా సమస్యలను సీఎంకు చెప్పుకునేందుకు వీలు లేకుండా..తమ గొంతు నొక్కడం హేయమైన చర్య అని రైతులకు కంటి తుడుపుగా పదివేల రూపాయలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎకరాకు యాభై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్న రైతులకు పది వేల రూపాయలు చెల్లించడం వారికి ఏ మూలన సరిపోతాయని తీవ్రంగా మండిపడ్డారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి దెబ్బతిన్న పంటలకు ప్రతీ రైతుకు 20నుంచీ 25 వేల రూపాయలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల

అధ్యక్షుడు గాలి దుర్గారావు బోనకల్ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు,కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు,బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారీదు శ్రీను,చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల నాయకులు తిరుపతిరావు యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే సీఎం లక్ష్యం

- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మంథని,మార్చి 23 మనం న్యూస్ : తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకేపీ ఉద్యోగులకు జీఓ నంబర్ 11 ద్వారా పూ స్కేల్ అమలు చేస్తూ జీఓ ఇచ్చిన సందర్భంగా గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఐకెపి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరుగుతోందని అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు ఇచ్చిరని ప్రభుత్వ ఉద్యోగులు గౌరవంగా బతుకాలన్న సంకల్పంతో అనేక జీఓలను అమలు చే శారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనేక ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించే ఐకెపి ఉద్యోగులకు పెస్కెల్ అమలు చేయడం సీఎం కేసీఆర్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. అనంతరం ఐకేపీ ఉద్యోగులు జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌ను శాలువాతో సన్మానించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,జడ్పిటిసి తగరం సుమలత - శంకర్ లాల్,ఐకెపి మండల అధికారి సంతోషం పద్మ,ఐకెపి ఉద్యోగులు తిరుపతి,రాంబాయి, బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జన చైతన్య యాత్ర బుక్లెట్స్ ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్

- బిజెపి ప్రభుత్వం కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేస్తుంది

- పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్టమధుకర్

మంథని,మార్చి 23 మనం న్యూస్ : సిపిఎం జనచైతన్య యాత్ర యొక్క బుక్లెట్స్‌ను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,నిరుపేద ప్రజలపై దాడి మొదలు పెట్టిందని ఒక ప్రక్క నిత్య అవసరాల వస్తువుల ధరలు పెట్రోలు,డీజిల్,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరో ప్రక్క రైతులపై రైతు వ్యతిరేక చట్టాలు,విద్యుత్ వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి రైతుల మెడపై ఉరితాడు పెడుతుందని విమర్శించారు. విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పజెప్పుతున్నారని అన్నారు.దేశంలో ఉన్న బొగ్గు,స్టీలు,రైలు,విమాన ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ద్వారా దత్తం చేస్తూ కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు, గిరిజనులు,ముస్లిం,క్రిస్టియన్,మైనార్టీలు మీద దాడులు పెరిగాయన్నారు. బిజెపి నిరంకుశ పాలను నిరసిస్తూ కొనసాగే జన చైతన్య యాత్ర జయప్రదం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ,ఎంపీపీ కొండ శంకర్,జడ్పిటిసి తగరం సుమలత,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుమారస్వామి, మహేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నడిగుడెం మార్చి 23 మనం న్యూస్: పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా గురువారం నడిగుడెం మండల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంతకు ముందు పోలీస్ సిబ్బంది కవాతును, యునిఫామ్, కిట్లు సామాగ్రిని తనిఖీ చేసి అనంతరం స్టేషన్‌లో రికార్డులు, కేసుల స్థితిగతులు, స్టేషన్ భౌగోళిక స్థితి గతులు మొదలగు అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ

కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై ఏడుకొండలు, ప్రసాద్, అప్పారావు, బాస్కర్, వీరబాబు, సకృ తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూర్ ఎస్ పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా గురువారం ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ స్టేషన్ ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్‌లో కేసుల నమోదు, రికార్డుల పరిశీలన, తదితర సమస్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

నాగరాణి కుటుంబానికి పొంగులేటి పరామర్శ

- అండగా ఉంటానని హామీ

ఖమ్మం, మార్చి 23 (మనం బ్యూరో) : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన నాగరాణి కుటుంబ సభ్యులను వేణుగోపాల్ నగర్ లోని వారి ఇంటి వద్ద పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థికసాయాన్ని అందజేసి భవిష్యత్తులోను నాగరాణి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ పర్యటణలో పొంగులేటి వెంట దుంపల రవికుమార్, దుర్గాభాయ్, ఉమ్మినేని కృష్ణ, చైతు కొడాలి గోవిందరావు, మందడపు నాగేశ్వరరావు, అజ్మీరా అశోక్ నాయక్, జగన్, బందెల గోపి, వైకుంఠపు రంజిత్, తమ్మినేని కోటి, గొనగంటి బద్రిభాయ్, ఓర్సు రవి తదితరులు ఉన్నారు.

తెలంగాణలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు

- క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం కోసమే ఆత్మీయ సమ్మేళనం

- ప్రతి పక్షాలు రాష్ట్రం అభివృద్ధిని తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు

- ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి

- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు

- మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

మహబూబాబాద్ టౌన్, మార్చి 23 (మనం న్యూస్) : తెలంగాణలో ప్రతి గడపకు కేసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని మహ బూబాబాద్ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు శంకర నాయక్ , మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్లో బిఆర్ ఎస్ శ్రేణులతో నిర్వహించిన మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పంపిన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పురాణం సతీష్ చదివి వినిపించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ.....ఆత్మీయ సమ్మేళనలను క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేయ డం కోసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ పథకాలను ఆదర్శ ంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.ప్రతి పక్షాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక తప్పుడు ప్రచా రాలు చేస్తున్నారని ఆయన అన్నారు. క్షేత్రస్థాయి లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సమన్వయం కోసమే ఈ ఆత్మీయ సమ్మేళనం అని ఆయన అన్నారు.కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఎన్నిక లు సమీపిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సిఎం కేసీఆర్ గారు అమలు చేస్తున్నారని, ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు వివరి ంచాలని, ప్రతి పక్షాలు రాష్ట్రంలో జరు గుతున్న అభివృద్ధిని తట్టుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, మన బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామా ల్లో క్షేత్ర స్థాయిలో తిప్పికొ ట్టాలని అయన పిలుపునిచ్చారు.కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ కార్యాలయంలో నాయకులు అండగా ఉంటాం అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ ప్రజల పార్టీ, సంక్షేమ పార్టీ అని ఆయన అన్నారు.పార్టీ కన్న తల్లి లాంటిదని, కష్టపడ్డ వారికి ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుంది అని ఆయన అన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని, తగిన గుర్తింపు ఇస్తామని భరోసా ఇస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకా లను ప్రజల వైపు తీసుకెళ్లడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహించాలి అని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. వలస పక్షులు వచ్చి మహబూబాబాద్ లో ఏదో చేద్దామని చూస్తే మహబూబాబాద్ రాళ్ల దెబ్బలు రుచి చూడాల్సి వస్తుందని శంకర్ నాయక్ కనుసైగా చేస్తే ఎలా ఉంటుందో తెలియదని షర్మిలాను ఉద్దేశించి అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ ,దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం జరిగింది అని ఆయన అన్నారు. ఆనాడు ఎలాగైతే ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం విప్లవాత్మక పంథాను అనుసరిం చారో..అలాగే ఈనాడు దేశహితం కోసం నూతన రాజకీయ ఒరవడిని కేసీఆర్ ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధా నాలు బీఆర్ఎస్ వేదికగా దేశం మొత్తానికి అమలు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితు ల్లో బీజేపీ, కాంగ్రెస్కు పూర్తిస్థాయిలో మెజార్టీ సీట్లు వచ్చే అవకాశం లేదని సర్వేలు చెప్తున్నా యని దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతీయ పార్టీలతో బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్రావు ఇప్పటికే చర్చలు జరిపారని అనేక మంది హేమాహేమీ నేతలు సీఎం కేసీఆర్ ఆలోచనలతో ఏకీభవించారని,కలిసివచ్చేందుకు ఆసక్తిచూపుతున్నారని దేశంలో రాబోయే రోజుల్లో గుణాత్మక మార్పుకు బీఆర్ఎస్ నాంది పలుకుతుంది అన్నారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఇరవై ఒక్క లక్షల ఎకరాల్లో పంట నష్టం కి ఎకరాకి పద వేల చొప్పున ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అలాగే మార్చి నుండి ఏప్రిల్ లో మైబాద్ జిల్లాలో ఉన్న యాదవ కుటుంబానికి 3 వేల మందికి మూడు లక్షలు చొప్పున ఇవ్వబోతున్నట్లు పోడు రైతులకు భూమితో పాటు రైతు బంధు కూడా కల్పిస్తామని అలాగే కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం చెల్లిస్తామని ఆమె హామీ ఇచ్చారు షర్మిలను ఉద్దేశిస్తూ అప్పుడు పార్లమెంట్లో ప్లకార్డ్ పట్టుకుని తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడింది మీ అన్నేనని నిండు అసెంబ్లీలో తెలంగాణకు రూపాయి కూడా ఇవ్వనని మీ నాన్న అన్నారని ఇప్పుడు ఏమొహంపెట్టుకొనితెలంగాణకు వచ్చార ని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మంత్రి సత్యవ తి రాథోడ్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ జడ్పిటిసి చైర్ పర్సన్ అంగోత్ బిందు జెడ్పిటిసి ప్రియాంక మండల పార్టీ అధ్యక్షులు చల్ల శీను గాని మురళి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది వేడుకలలో.. కవి సమ్మేళనం

తొర్రూరు టౌన్, మార్చి 23 (మనం న్యూస్) : డివిజన్ కేంద్రంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం నిర్వహి ంచారు, సారంగేశ్వర స్వామి ఆలయంలో మురళీ కృష్ణ మందిరంలో పంచాంగ పఠనం,శ్రవణం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక వెంక టేశ్వర స్వామి ఆలయం,వాసవి మాత ఆలయం లో అర్చకులు ఓలేటి యాదగిరి చార్యులు గీతాచా ర్యులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు రేణిగుంట్ల శివ ప్రసాద్ పంచాంగ పఠనం కావించి విశిష్టతను తెలుపుతూ తిధి వార నక్షత్ర యోగ కరణం వీటిని కలిపి పంచాంగం అంటారు. ఒక్కొక్క అంశం ఒక్కొక్క ప్రత్యేకతను సంతరించు కుందని, హిందూ సాంప్రదాయ ప్రకారం వీటిని హిందువులు ఆచరిస్తారని చెప్పారు.మంచి చెడు కార్యక్రమాలను ఆచరించడానికి ఇవి ఉపయోగపడతాయి అని,ఏ రోజుకు ఆ రోజు ఆ రోజు యొక్క ప్రాముఖ్యం తెలుసుకొని ఆచరించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. తెలుగు సంవత్సరాలు 60 ఉంటాయని అందులో ప్రభవ నామ సంవత్సరం తో ప్రారంభం అవుతుందని, చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ప్రారంభం అయినందున యుగాది, ఉగాది అంటారని అన్నారు. వాసవి మాత ఆలయం వద్ద మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, ప్రసాద వితరణ చేసారు. మున్సిపల్ చైర్మన్ మంగళం పల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా నాయకులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్, జిల్లా నాయకులు సామరామూర్తి, బిజ్జాల వెంకటరమణ ఇమ్మడి రాంబాబు వల్లపు మధుమండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మచ్చ సోమయ్య బిజ్జాల అనిల్ అధ్యక్షులు వాసవి క్లబ్, అధ్యక్షులు వజినపల్లి అనిల్ వనితా క్లబ్ అధ్యక్షురాలు వజినపల్లి దీప ప్రతినిధులు చిదరాల నవీన్, చిదర మహేష్ తమ్మి రమేష్, చకిలేల మణిరాజ్,నీలిమ గీత పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకలు సందర్భంగా బుధవారం సాయంత్రం పంచాంగ పఠనం లో ఆలయ అర్చకులు మంత్రోచ్చారాణ ల మధ్య నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులు డాక్టర్ కుందుర్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూరాబోయే తరాలకు సాంప్రదాయాలను సంస్కృతికను తెలిసేలా ఆచరించాలని, తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ప్రతి సంవత్సరం గత 20 ఏళ్లుగ ఆలయ ప్రాంగణంలో కవి సమ్మేళనాలను నిర్వహిస్తూ కవులను రచయితలను ప్రోత్సహించడం జరుగు తుందని అన్నారు. ప్రజలకు తమ సాహిత్యం ద్వారా మంచిని ప్రోత్సహించేలా, సామాజిక చైతన్యం కలిగించే, రచనలతో ఎంతో అభిమానిం పబడతారని కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు తమదైన కోణంలో వినిపించిన ప్రతి కవిత కూడా అందర్నీ ఆలోచింప చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ,కవి, మండల ఉత్తమ సాహితీ వేత్త అవార్డు గ్రహీత ఇమ్మడి రాంబాబు, ఆశు కవి కొనుగంటి కృపకర్ రాజు, దర్శకుడు రచ యిత గట్టు నవీన్, బాతుక బుచ్చి రామయ్య, కస్తూరి పూలేందర్, నాలం శ్రీనివాస్, లత లు పాల్గొనగా వీరిని ఆలయ నిర్వాహక కమిటీ బాధ్యులు డాక్టర్ కే రాజేందర్ రెడ్డి డాక్టర్ కే.యాదగిరిరెడ్డి, తమ్మి ఉపేందర్, మల్యాల వెంకటేశ్వరరావు బోనగిరి శంకర్ కోనే ప్రభాకర్, వికాస్ తరంగిణి బాధ్యులుగీతారెడ్డి లక్ష్మి ప్రసూన శోభ రేణుక గీతా రాణి తో పాటు గాయకులు కొత్తపల్లి మధు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ కోటపై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

-ఏపీ జితేందర్ రెడ్డి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు.

-బిజెపిలో చేరిన రిటైర్డ్ ఏఎస్పి డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చ్23 (మనం న్యూస్): గోల్కొండ ఖిల్లా పై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పార్టీ చేరికల ఇన్చార్జి ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఏఎస్పీ డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి మరికొందరు తో కలిసి బిజెపి పార్టీలో చేరారు. ఏపీ జితేందర్ రెడ్డి స్వయంగా వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో విజయ డంకా మోగించి తెలంగాణలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన ఆయన తీసుకున్న నిర్ణయాలు, చేపడు తున్న అభివృద్ధిని చూసి చాలామంది బిజెపిలో చేరడానికి వస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఏఎస్పి డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి ప్రజా సేవ చేయడానికి బిజెపి పార్టీ అయితేనే మంచిదని భావించి పార్టీ లో చేరడం, లోక కళ్యాణార్థం సుదర్శన యాగం చేయడం అభినందనీయమని అలాంటి వ్యక్తి సేవలు పార్టీకి ఎంత అవసరమని చెప్పారు. డాక్టర్ సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో జాతీయ సమైక్యత ఒక ప్రధానమంత్రి మోడీ వల్లే సాధ్యమవుతుందని వారి పాలనా దక్షతను చూసి అంతర్జాతీయ పరంగా భారతదేశాని గొప్ప స్థానంలో నిలబెట్టిన విధానాలకు చూసి తాను ఎంతో ఉత్తేజం చెందానని అందుకే బిజెపి పార్టీలో చేరి ప్రజా సేవ చేయడానికి ముందుకు వచ్చానని చెప్పారు. తాను పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, ఎల్లవేళలా పార్టీ కండగా ఉంటానని అన్నారు. కాగా సర్వేశ్వర్ రెడ్డి తో పాటు దాదాపు 20 మంది బిజెపి పార్టీలో చేరారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకు లు బి కృష్ణ, జిల్లా అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు మున్నూరు రవీందర్ డి. నారాయణ, బండారు కుమార స్వామి, బాశెట్టి శ్రీనివాసులు, జింకల కృష్ణయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి కవులను సన్మానించిన గోరటి వెంకన్న

వనపర్తి ప్రతినిధిమార్చ్23 (మనం న్యూస్): హైదరాబాద్ రవీంద్రభారతి లో బుధవారం తెలంగాణ సాహిత్య అకాడమీ,బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభకృత్ నామ సంవత్సరఉగాది కవి సమ్మేళనం లో వనపర్తి పట్టణానికి చెందిన కవులు బైరోజు చంద్రశేఖర్, ఉప్పరి తిరుమలేష్ లు పాల్గొని తెలంగాణ సహా జీవన సా మరస్య విలువలు అంశం పై కవి గానం చేశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులుగోరటి వెంకన్న కవులను ఘనంగా సన్మానించి నగదు పారితోషకాన్ని అందచేశారు. రాష్ట్ర ప్రోహిబిషన్ శాఖ, సంస్కృతి కా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్,రాష్ట్ర బాషా సంస్కృతి క శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ లు కవులను అభినందించారు. సాహితి కళావేదికజిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్,కం డూర్ నారాయణరెడ్డి,సత్తార్,చం ద్రశేఖర్, బం డారు శ్రీనివాసులు,డి రాములు వనపర్తి కవుల సన్మానం పై హర్షం వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేసీఆర్ కృషి

తిరుమలగిరి మార్చి 23 మనం న్యూస్: దేశంలో ఎక్కడలేని విధంగా గ్రామ పంచాయితీల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ రాష్ట్ర స్థాయి పురస్కారం 2021-22 అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి వాటి అభివృద్ధి కొరకు ప్రతి పంచాయితీకి రూ. 15 లక్షలు, తండాకు రూ. 10 లక్షలు ఇచ్చిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. పల్లెల్లో ప్రకృతివనం, వైకుంఠ దామం, క్రీడాప్రాంగణం, ఏర్పాటుకు నిధులు మంజురు చేసి అభివృద్ధి వైపుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి పథకానికి రూ. 12 వందల కోట్లు నిలుపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిదని తెలిపారు. అలాగే అర్వపెల్లి యోగానంద లక్ష్మీ నర్సిరహ స్వామి ఆలయానికి రూ. 5 కోట్లు మంజురు అయ్యాయని, తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. గ్రామల అభివృద్ధికి సర్పంచ్, ఎంపిటిసిలు పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరారు. అనంతరం 9 అంశాలలో గ్రామాలను ఉత్తమంగా తీర్చిదిద్దిన గ్రామ పంచాయితీలకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక, అధనపు కలెక్టర్ మోహన్‌రావు, డిపిఓ యాదయ్య, నాయకులు రజాక్, ఎంపిపి స్నేహలత, జడ్పీటిసి అంజలి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఎపిఓ మారయ్య, వివిధ మండలాల ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిడిఓలు, తదితరులు హజరయ్యారు.

వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల, తుంగతూర్తి, నాగారం, తిరుమలగిరి మండలలా వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇటివల కురిసిన ఆకాల వర్షాల కారణంగా అధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండాలలో ప్రాథమిక అంచనాల ప్రకారం 14429 ఎకారల పంట పోలాలు దెబ్బతిన్నాయని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు సిఎం కేసిఆర్ ఎకరానికి రూ. 10వేల చోప్పున నష్ట పరిహారం అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. దీంతో పాటు కౌలు రైతులను కూడా ఆదుకుంటామని తెలిపారు. వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం విధాలుగా ఆదుకుంటుందని, ఆదైర్య పడవద్దని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ జగ్గునాయక్, అధికారులు స్రవంతి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, గణేష్, వికాస్‌పాటీల్, మురళీబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరిప్రియ కృషి వల్లే సింగరేణి ప్రభావిత భూములలో

-నివాసాలు ఏర్పరచుకున్న నిర్మాణాలకు జీఓ '76' ద్వారా లబ్ది..

- టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి

ఇల్లందు, మార్చి 23 (మనం న్యూస్) : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు నూతనంగా ఏర్పాటైన టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏజీవో నెంబర్ 76 ద్వారా సింగరేణి ప్రభావిత భూములలో ఆవాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్న కుటుంబాలకు క్రమబద్ధీకరణ ద్వారా పూర్తి హక్కులు కల్పించాలంటూ అసెంబ్లీ సాక్షిగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు అభివృద్ధి ప్రదాత బానోత్ హరిప్రియ నాయక్ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. దృష్టికి పురపాలక శాఖ మంత్రి కే.టీ.ఆర్. దృష్టికి తీసుకువెళ్లిన ఫలితమే నేడు జీవో .76. ద్వారా సింగరేణి భూములలో నిర్మాణా లను క్రమబద్ధీకరించి వారి భూములకు పూర్తి హక్కులు కల్పించడంలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిదని బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. వారికి పూర్తి హక్కులు కల్పించాలంటూ కేవలం గతంలో 2014లోపు ఇంటి పన్ను కడుతున్న వారికి క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వగా అలా కాకుండా క్

నిజామాబాద్

ప్రజా నాయకుడు ఎమ్మెల్యే రఘునందన్‌రావు

- ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పరీక్ష సామాగ్రి పంపిణీ
- బీజేపి మండల పార్టీ అధ్యక్షులు ఎలుముల దేవరాజు

మిరుదొడ్డి, మార్చి 23, మనం న్యూస్ః దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంలోని కేజిబివిలో, ఉన్నత పాఠశాలలో సుమారు వంద మంది పదవ తరగతి విద్యార్థులకు బీజేపి మండల పార్టీ అధ్యక్షులు ఎలుముల దేవరాజు ఆధ్వర్యంలో పరీక్ష అట్టలతోపాటు పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న రఘునందన్‌రావు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మిరుదొడ్డి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. హాస్టల్‌లో సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కేజిబివి విద్యార్థులు ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో పేద ప్రజల కోసం నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మల్లేశం, స్వామి, సదానందరెడ్డి, స్వామి ,నవీన్, రమేష్, కుమార్, రాజు గిరీష్, సురేష్, సుధాకర్, అజయ్, కవిరాజు, ఎల్లయ్య, మహేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

భర్తీ చేయరు... లీకులు చేస్తారా

చిన్నకోడూరు, మార్చి 23, మనం న్యూస్ః ఉద్యోగులను భర్తీ చేయడం చేతకాదు కానీ పేపర్లను లీకులు చేస్తారా... అంటూ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మండిపడ్డారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్‌ల లీకేజీ అంశంపై ఆధారాలు సమర్పించాలని కోరుతూ అధికారుల వద్దకు వెళ్లిన రేవంత్‌రెడ్డికి తోడుగా వెళ్లే కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. లిక్కర్ కేసులో ఉన్న ఎమ్మెల్సీ కవిత కోసం అధికార పార్టీ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలందరూ ఢిల్లీకి వెళ్లొచ్చుకానీ మా నాయకుడు రేవంత్‌రెడ్డి వెంట వెళ్లకుండా మమ్మల్ని గృహనిర్బంధం చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టు చేయాల్సింది కాంగ్రెస్ నేతలను కాదు, పేపర్లు లీక్ చేసిన వారిని, అందుకు సహకరించిన వారిని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడడం మానేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. రాజకీయ భవిష్యత్తు మీద ఉన్న దృష్టి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు మీద లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు భరోసా కల్పించే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగాల కోసం ఒంటిపూట తింటూ కష్టపడుతున్న వాళ్ల కడుపుకొట్టిన లీకేజీ రాయుళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యువతతోనే గ్రామాల అభివృద్ధి

దౌల్తాబాద్, మార్చి 23, మనం న్యూస్ః యువత అన్ని రంగాల్లో ముందుకు సాగినపుడే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయని మహ్మద్‌షాపూర్ గ్రామ పెద్దలు పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని మహ్మద్‌షాపూర్ గ్రామంలో జహంగీర్ ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని గురువారం రోజున వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్వశక్తితో ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. జహంగీర్ తన వృత్తిలో నిత్యం ప్రజలకు సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, రామస్వామి గౌడ్, మల్లేశం యాదవ్, మల్లారెడ్డి, ఆంజనేయులు గౌడ్, పూర్ణయ్య, జంగ రాజు, మురళీధర్‌రెడ్డి, కళ్యాణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

మిరుదొడ్డి, మార్చి 23, మనం న్యూస్ః గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరుచుకునేలా ఉండేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి గజ్జల సాయిలు, స్పెషల్ ఆఫీసర్ గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల్లో భాగంగా వివిధ గ్రామాలకు అవార్డులను అందజేశారు. మండలంలోని 20 గ్రామాలకు గాను 13 గ్రామాలకు వివిధ అంశాల్లో 2 అవార్డులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో

పోటీతత్వంతో పని చేయాలని సూచించారు. అవార్డులు రాని గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి రాబోయే సంవత్సరంలో పురస్కారాలు అందుకోవాలని సూచించారు. మండలంలో 13 గ్రామాలకు అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలలో అవార్డులు గెలుచుకున్న సర్పంచ్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, ఏఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, ఎంపిడిఓ రాజిరెడ్డి, ఎంఆర్‌ఓ ఉదయశ్రీతోపాటు సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

- విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన నాయకులు

మిరుదొడ్డి, మార్చి 23, మనం న్యూస్ః విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంపిపి గజ్జల సాయిలు, బిఆర్‌ఎస్ మండల నాయకులు కందిబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని చెప్యాల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మండల నాయకులు కందిబాబు ఎగ్జామ్ ప్యాడ్‌లతో పాటు పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాన్ని

చేరుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, దేశ అభ్యున్నతిలో పౌరుల పాత్ర చాలా కీలకమన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకొని మిరుదొడ్డి మండలంలోనే చెప్యాల గ్రామాన్ని ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, తెరాస జిల్లా నాయకులు సూకూరి లింగం, కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు యాదగిరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో చిన్నారులకు పోషక విలువలు

దౌల్తాబాద్, మార్చి 23, మనం న్యూస్ః చిరుధాన్యాల ద్వారా ఆహారాన్ని తయారు చేసి చిన్నారులకు అందించడం ద్వారా వారికి పోషక విలువలు అందుతాయని సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆకు కూరలు, కూరగాయలు, కిచెన్ గార్డెన్ నిర్వహన గురించి సర్పంచ్ అంగన్‌వాడి టీచర్ కార్యక్రమం నిర్వహించారు. బాలామృతాన్ని జావా కాసి పిల్లలకు అందిస్తే బలం లభిస్తుందని, గర్భవతులు పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంటా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి

కార్యకర్త, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

పంచాయతీలకు సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు

- ఎంపీపీ గంగాధరి సంధ్య

దౌల్తాబాద్, మార్చి 23, మనం న్యూస్ః దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ ఆధ్వర్యంలో మండలంలో ఎంపికైన ఆయా గ్రామపంచాయతీలకు గురువారం రోజున ఎంపిపి గంగాదరి సంధ్య అవార్డులను ప్రదానం చేశారు. గురువారం దౌల్తాబాద్ ఎంపిడిఓ కార్యాలయంలో ఆయా గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, పాలనాధికారులు గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలన్నారు. అధికారులు, నాయకుల సమన్వయంతోనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, తద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనంతరం గ్రామాల సర్పంచ్‌లు, సెక్రటరీలు, ఎంపిటిసిలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత, స్పెషల్ ఆఫీసర్ మల్లేశం, జిల్లా కో ఆప్షన్ సయ్యద్ రహీమొద్దీన్, ఎంపిడిఓ రాజేష్‌ఎంపిఓ గఫూర్ ఖాద్రి, ఎంఈఓ నర్సవ్వతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆకాశమే హద్దుగా ఎదగాలి

- ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంటే
- ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు బీజేపీ యువమోర్చ నాయకుల శుభాకాంక్షలు

దుబ్బాక టౌన్, మార్చి 23, మనం న్యూస్ః ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తాపత్రయ పడుతూ నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంతో కురుక్షేత్ర యుద్ధం చేస్తున్న దుబ్బాక శాసన సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆకాశ మే హద్దుగా అవధుల్లేని పదోన్నతులు స్వీకరించాలని బీజేపి దుబ్బాక మండల యువమోర్చ నాయకులు ఆకాంక్షించారు. గురువారం రోజున ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా దుబ్బాక మండల యువమోర్చ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ బాలాజీ దేవాలయంలో గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల కోసమే పరితపిస్తూ ప్రజలే తన కుటుంబంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, ఆ భగవంతుని, ప్రజల ఆశీస్సులతో కలకాలం చల్లగా ఉండాలని

భగవంతున్ని ప్రార్థించారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రశ్నలను సంధిస్తూ త్వరలోనే రాష్ట్రంలో బీజేపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు భగవంతుడు అన్ని శక్తులు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూలం వెంకట్‌గౌడ్, బోయ రాజశేఖర్, తొగుట రవిందర్, కిష్టమ్మగారి రమేష్‌రెడ్డి, సుంకు ప్రవీణ్, రమణారెడ్డి, సప్తగిరి, నిహాల్, మరాటి బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ 2023కు ముందు కేకేఆర్‌కు మరో ఎదురుదెబ్బ

కోల్‌కతా: ఐపీఎల్ 2023 ప్రారంభానికి ముందు టూ టైమ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్రైడర్స్ మరో ఎదురుదెబ్బ తగిలింది. వెన్ను సమస్య కారణంగా ఇప్పటికే ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ లీగ్ మొత్తానికే దూరం కాగా.. తాజాగా స్టార్ బౌలర్, న్యూజిలాండ్ ఆటగాడు లోకీ ఫెర్గూసన్ గాయం (హ్యామ్‌స్ట్రింగ్) బారిన పడ్డాడు. స్వదేశంలో శ్రీలంకతో జరగాల్సిన వన్డే సిరీస్‌కు ముందు ఫెర్గూసన్ గాయం వార్త వెలుగు చూసింది. దీంతో అతను మార్చి 25న జరిగాల్సిన తొలి వన్డే బరి నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో కివీస్ క్రికెట్ బోర్డు ఎవరినీ ఎంపిక చేయలేదు. శ్రీలంకతో తొలి వన్డేకు మాత్రం ఫెర్గూసన్ దూరంగా ఉంటాడని కివీస్ యాజమాన్యం ప్రకటించింది. అయితే, ఫెర్గూసన్ గాయం తీవ్రతపై న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు కానీ కేకేఆర్ యాజమాన్యం కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.ఒకవేళ ఫెర్గూసన్ గాయం బారిన పడకుండి ఉంటే, తొలి వన్డే తర్వాత ఐపీఎల్ ఆడేందుకు భారత్కు పయనమవ్వాల్సి ఉండింది. ఫెర్గూసన్ గాయంపై ఎలాంటి అప్డేట్ లేకపోవడంతో కేకేఆర్ యాజమాన్యం కలవర పడుతుంది. ఇప్పటికే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సేవలు కోల్పోయిన ఆ జట్టు, ఫెర్గూసన్ సేవలను కూడా కోల్పోతే భారీ మూల్యం తప్పదని భావిస్తుంది.ఫెర్గూసన్ కొన్ని మ్యాచ్లకు దూరమైనా పేస్ బౌలింగ్ భారమంతా టిమ్ సౌథీపై పడుతుంది. ఐపీ ఎల్ 2023 ప్రారంభా నికి మరో 8 రోజులు మాత్రమే ఉన్నా కేకేఆర్ ఇప్పటికీ తమ నూతన కెప్టెన్ పేరును (శ్రేయస్ రీప్లేస్మెంట్) ప్రకటించలేదు.ఫెర్గూసన్ గతేడాది ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్కు ప్రాతి నిధ్యం వహిం చాడు. 2023 వేలంలో కేకేఆర్ అతన్ని సొం తం చేసుకుంది. కేకేఆర్ ఏప్రిల్ 2న జరిగే తమ తొలి మ్యాచ్లో పంజాబ్ కింగ్స్తో తలపడనుంది.

ఐపీఎల్‌లో ఆటగాళ్ల పనిభారంపై ఫ్రాంచైజీలదే బాధ్యత: రోహిత్ శర్మ

న్యూఢిల్లీ: త్వరలో ప్రారంభంకానున్న ఐపీఎల్ వల్ల ఆటగాళ్లపై పనిభారం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫ్రాంచైజీలదేనని భారత కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ఈ ఏడాది చివర్లో వన్డే ప్రపంచకప్ జరగనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ సైతం ఐపీఎల్ అనంతరం జరుగుతుంది. ఈ రెండు కీలక టోర్నమెంట్ల దృష్ట్యా ఆటగాళ్లు ఫిట్‌గా ఉండాలంటే ఒత్తిడి ఉండకూడదు. రెండు నెలల పాటు జరిగే ఐపీఎల్ వల్ల ఆటగాళ్లు పనిభారంతో ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే టీమ్ఇండియాకు కీలకమైన ఆటగాళ్లు గాయాల కారణంగా దూరమయ్యారు. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించే జస్ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్.. ప్రపంచకప్, టెస్టు ఛాంపియన్షిప్లో ఆడే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. గాయాల కారణంగా బుమ్రా, శ్రేయస్ ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఆడలేదు. డిసెంబర్ 2022లో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన పంత్ పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుంది. వన్డేల్లో నిలకడగా పరుగులు సాధించే శ్రేయస్ అయ్యర్ వెన్ను సర్జరీ కారణంగా ఐదు నెలల పాటు అందుబాటులో ఉండడని సమాచారం. ఐపీఎల్ వల్ల ఇతర ఆటగాళ్లు కూడా గాయాలపాలైతే టీమ్ఇండియా ప్రపంచకప్లో రాణించడం కష్టమవుతుంది. కాబట్టి ఆటగాళ్ల పనిభారంపై దృష్టి పెట్టడం ఐపీఎల్ ఫ్రాంచైజీల బాధ్యతేనని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. ఆటగాళ్లు ఫిట్గా ఉండేలా టీమ్ఇండియా యాజమాన్యం ఇప్పటికే సూచనలు చేసిందని తెలిపాడు. ''ఆటగాళ్లపై పనిభారం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫ్రాంచైజీలదే. ఎందుకంటే వారే ఆటగాళ్లను సొంతం చేసుకున్నారు. మేం అన్ని జట్లకు సూచనలిచ్చాం. ప్రపంచకప్ వరకు ఫిట్గా ఉండాల్సిన బాధ్యత ఆటగాళ్లదే'' అని రోహిత్ పేర్కొన్నాడు. ఐపీఎల్లో కొన్ని మ్యాచ్ల నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఆటగాళ్లకు ఉంటుంది. కానీ అది కచ్చితంగా జరుగుతుందని చెప్పలేం. ''విశ్రాంతి తీసుకోవాలని ఆటగాళ్లు భావిస్తే తమ జట్టు యాజమాన్యాలతో, ఫ్రాంచైజీలతో చర్చించి ఒకటి రెండు మ్యాచులకు విరామం తీసుకోవచ్చు. కానీ వారు అనుమతిస్తారా లేదా అనేది అనుమానమే'' అని రోహిత్ అభిప్రాయపడ్డాడు.మార్చి 31 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ గుజరాత్, చెన్నై జట్ల మధ్య అహ్మదాబాద్‌లో జరగనుంది. ఫైనల్ మ్యాచ్ మే 28న జరుగుతుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ జూన్ 7 నుంచి ప్రారంభంకానుంది.

ఇకపై టాస్ గెలిచాకే.. ఐపీఎల్ నిబంధనల్లో మార్పులు

న్యూఢిల్లీ: ఐపీఎల్ కెప్టెన్లు ఇక టాస్ పడ్డాక తుది జట్లను ప్రకటించవచ్చు. ఈ మేరకు నిబంధనల్లో బీసీసీఐ మార్పులు చేసింది. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం కెప్టెన్లు టాస్కు ముందే తుది జట్టు వివరాలను ప్రకటించాలి. ''రెండు జట్ల కెప్టెన్లు.. 11 మందితో కూడి తుది జట్టు, అయిదుగురు సబ్‌స్టిట్యూట్ల వివరాలను టాస్ తర్వాత లిఖిత పూర్వకంగా ఐపీఎల్ మ్యాచ్ రిఫరీకి అందించవచ్చు. ముందు తుది జట్టును వెల్లడించినా.. మ్యాచ్ ఆరంభానికి ముందు ప్రత్యర్థి కెప్టెన్ అనుమతి లేకుండా మార్పులు చేసుకోవచ్చు'' అని బీసీసీఐ తెలిపింది. నిబంధనల మార్పుతో టాస్ ఆధారంగా తుది జట్టును ఎంచుకోవడానికి అవకాశం లభించింది.

విరాట్ కోహ్లీ అత్యధిక పరుగులు చేస్తాడు: ఆకాశ్ చోప్రా



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ముగిసింది. ఇక, ఐపీఎల్ సందడి షురూ కానుంది. మార్చి 31 నుంచి ప్రారంభంకానున్న ఐపీఎల్-16 సీజన్ దాదాపు రెండు నెలలపాటు అలరించనుంది. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో ఆడిన టీమ్ఇండియా ఆటగాళ్లు ఈ మెగా టోర్నీకి సిద్ధమవుతున్నారు. మరికొన్ని రోజుల్లో తమ తమ ఫ్రాంచైజీలు ఏర్పాటు చేసిన శిబిరాల్లో చేరిపోనున్నారు. ఇదిలా ఉండగా, గతేడాది ఐపీఎల్లో 22.73 సగటుతో 341 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ.. ఈ సారి అంతకంటే మెరుగైన ప్రదర్శన చేస్తాడని టీమ్ఇండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ఈ సీజన్లో విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడని చెప్పాడు.కోహ్లీ, డుప్లెసిస్ ఓపెనింగ్ చేయాలని, రజత్ పాటిదార్ని ఫస్ట్ డౌన్‌లో పంపాలని సూచించాడు.'ఆర్సీబీలో డుప్లెసిస్, విరాట్ కోహ్లీలలో ఎవరు అత్యధిక పరుగులు చేస్తారని ప్రశ్నిస్తే.. నేను కోహ్లీ వైపు మొగ్గుచూపుతాను. గతేడాది విరాట్ ఆశించిన మేరకు పరుగులు చేయలేదు. ప్రతి సంవత్సరం అలా జరగదు. అతను ఈ సారి రాణిస్తాడు. ఆర్సీబీ టీమ్ కాస్త బలంగా కనిపిస్తోంది. డుప్లెసిస్ రూపంలో వారికి చాలా మంచి కెప్టెన్ ఉన్నాడు. బ్యాటింగ్ ఆర్డర్ విషయానికొస్తే.. డుప్లెసిస్తో కలిసి విరాట్ కోహ్లీ ఓపెనింగ్ చేయాలి. మూడో స్థానంలో రజత్ పాటిదార్ను పంపించాలి. తర్వాత మ్యాక్స్వెల్, మహిపాల్ లోమ్రార్, షాబాజ్ అహ్మద్, దినేశ్ కార్తిక్ ఆడాలి. విల్ జాక్స్ స్థానంలో మైఖేల్ బ్రేస్వెల్‌ను తీసుకుని ఆర్సీబీ మంచి పని చేసింది. బ్రేస్వెల్ దూకుడుగా, టీ20 క్రికెట్‌ని అర్థం చేసుకుని ఆడతాడు' అని ఆకాశ్ చోప్రా అన్నాడు.

వన్డేల్లో అగ్ర స్థానాన్ని కోల్పోయిన భారత్

న్యూఢిల్లీ: చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన జరిగిన మూడో వన్డేలో 21 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. తద్వారా మూడు వన్డేల సిరీస్‌ను 1-2 తేడాతో భారత్ కోల్పోయింది. కాగా గత నాలుగేళ్లలో స్వదేశంలో టీమిండియా సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలి సారి. మార్చి 2019 నుంచి అన్ని ఫార్మాట్లలో వరుసగా 24 సిరీస్‌లలో టీమిండియా విజయం సాధించింది. చివరగా 2019 ఆరంభంలో ఆసీస్‌పైనే భారత్ సిరీస్‌ను కోల్పోయింది.అదే విధంగా రోహిత్ శర్మకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్వదేశంలో ఇదే తొలి సిరీస్ ఓటమి కావడం గమనార్హం. ఇక సిరీస్‌లో ఓటమిపాలైన టీమిండియా.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రపీఠాన్ని కూడా కోల్పోయింది. ఐసీసీ తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ రెండో స్థానానికి పడిపోయింది. ఆసీస్‌తో 113 రేటింగ్ పాయింట్లతో టీమిండియా సమంగా ఉన్నప్పటికీ.. మ్యాచ్ విన్నింగ్ శాతం పరంగా కంగారూ జట్టు టాప్ ర్యాక్‌కు చేరుకుంది. టీమిండియా తరువాతి స్థానంలో 111 రేటింగ్ పాయింట్లతో న్యూజిలాండ్ నిలిచింది.

సురేశ్ రైనా విశ్వరూపం.. 45 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లు



న్యూఢిల్లీ: లెజెండ్స్ లీగ్ క్రికెట్-2023 పూర్తయిన వెంటనే మరో లెజెండ్స్ క్రికెట్ టోర్నీ ప్రారంభమైంది. ఘాజియాబాద్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో నిన్న (మార్చి 22) ఇండోర్ నైట్స్, నాగ్పూర్ నింజాస్ జట్లు తలపడగా.. ఇండోర్ నైట్స్ 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోర్ నైట్స్.. ఫిల్ మస్టర్డ్ (39 బంతుల్లో 53; 6 ఫోర్లు, 2 సిక్సర్లు), సురేశ్ రైనా (45 బంతుల్లో 90 నాటౌట్; 10 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు హాఫ్ సెంచరీలతో చెలరేగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోర్ చేసింది.నింజాస్ బౌలర్లలో కుల్దీప్ హుడా 4 వికెట్లు పడగొట్టగా.. ప్రిన్స్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. అనంతరం బరిలోకి దిగిన నింజాస్ను కుల్దీప్ హుడా (42 బంతుల్లో 77; 7 ఫోర్లు, 5 సిక్సర్లు) గెలిపించేందుకు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయి ంది. బౌలింగ్లో చెలరేగిన హుడా బ్యాటింగ్లోనూ విజృంభించి తన జట్టును గెలిపించేందుకు విఫల యత్నం చేశాడు. నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి నింజాస్ 7 వికెట్లు కోల్పోయి 198 పరుగులకు పరిమితం కావడంతో 11 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.ఇండోర్ బౌలర్లలో కపిల్ రాణా 3, రాజేశ్ ధాబి 2, జితేందర్ గిరి, సునీల్ చెరో వికెట్ పడగొట్టారు. నింజాస్ ఇన్నింగ్స్‌లో రిచర్డ్ లెవి (13), వీరేంద్ర సింగ్ (15), అభిమన్యు (13), రితేందర్ సింగ్ సోధి (11) విఫలం కాగా.. సత్నమ్ సింగ్ (32), ప్రిన్స్ పర్వాలేదనిపించాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ నేతృత్వంలో బరిలోకి దిగిన నింజాస్‌కు ఈ టోర్నీలో ఇది తొలి ఓటమి.ఈ టోర్నీలో దేశీయ ఆటగాళ్లతో పాటు పలువురు దేశ, విదేశీ స్టార్లు కూడా పాల్గొంటున్నారు. రాస్ టేలర్, తిలకరత్నే దిల్షాన్, ఇర్ఫాన్ పఠాన్, మాంటీ పనేసర్, ఉపుల్ తరంగ, సనత్ జయసూర్య, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ తదితర ఇంటర్నేషనల్ స్టార్లు వివిధ టీమ్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

భారత స్టార్ షట్లర్ల దూకుడు.. ప్రీక్వాకర్ ఫైనల్‌కు పీవీ సింధు, ప్రణయ్

బాసెల్: బాసెల్‌లో జరుగుతున్న స్విస్ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్స్ ఫైనలిస్ట్ చైనాకు చెందిన షి యు క్వినె ఓడించి పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ప్రపంచ 9వ ర్యాంకర్ ప్రణయ్, పురుషుల సింగిల్స్ ప్రారంభ రౌండ్లో 2018 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత అయిన షి యు క్విపై 21-17 19-21 21-17 తేడాతో విజయం సాధించి రెండో గేమ్ పతనం నుండి కోలుకుని తన మంచి పరుగు కొనసాగించాడు.ఇక, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన హైదరాబాద్ స్టార్ షట్లర్ పివి సింధు కూడా తన టైటిల్ డిఫెన్స్‌ను సానుకూలంగా ప్రారంభించింది. మహిళల సింగిల్స్‌లో లాప్-సైడ్ ప్రారంభ రౌండ్‌లో స్విట్జర్లాండ్‌కు చెందిన జెంజిరా స్టాడెల్మాన్‌ను 21-9 21-16 తేడాతో ఓడించింది. ప్రణయ్ తదుపరి ఫ్రాన్స్‌కు చెందిన క్రిస్టో పోపోవ్తో తలపడగా, సింధు 2022 ఆసియా టీమ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకాన్ని గెలుచుకున్న జట్టులో భాగమైన ఇండోనేషియాకు చెందిన 20 ఏళ్ల పుత్రి కుసుమ వర్దానీతో తలపడనుంది.అలాగే గురువారం కిదాంబి శ్రీకాంత్ హాంకాంగ్‌కు చెందిన లీ చెయుక్ యియుతో తలపడనున్నాడు. జాతీయ ఛాంపియన్ మిథున్ మంజునాథ్ చైనీస్ తైపీకి చెందిన చియా హావో లీతో తలపడగా, పురుషుల విభాగంలో రెండో సీడ్ సాత్విక్సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి తైవాన్కు చెందిన ఫాంగ్-చిహ్ లీ, ఫాంగ్-జెన్ లీతో తలపడనున్నారు.

టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో.. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో నిఖత్ జరీన్..

హైదరాబాద్: మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ బాక్సర్, తెలంగాణ అమ్మాయి నిఖత్ జరీన్ సత్తా చాటుతోంది. రింగ్లో మెరుపులా కదులుతూ బలమైన పంచ్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడుతున్నది. మహిళల 50 కేజీల విభాగంలో తలపడుతున్న నిఖత్.. ఇవాళ సెమీఫైనల్ బౌట్లో కూడా తన పంచ్ పవర్ చూపించింది. కొలంబియన్ బాక్సర్ ఇంగ్రిత్ లొరెనా వాలెన్షియా విక్టోరియాపై 5-0 తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్లోకి దూసుకెళ్లింది.గత ఆదివారం రెండో రౌండ్లో ఆఫ్రికా ఛాంపియన్ బోలమ్ రుమేసా (అల్జీరియా)పైన, మంగళవారం ప్రీక్వార్టర్స్లో మెక్సికో బాక్సర్ పాట్రీషియా అల్వార్సెన కూడా నిఖత్ దూకుడు ప్రదర్శించి 5-0 తేడాతో విజయాలు సాధించింది. ప్రత్యర్థులపై ముష్టిఘాతాలు కురిపిస్తూ ఏకపక్షంగా గెలుపు సాధించడం నిఖత్ ప్రత్యేకతగా మారిపోయింది.

ఓ దర్శకుడు అందరి ముందు నన్ను అవమానించాడు: నాని

సినిమాపరిశ్రమలో తనకు ఎదురైన సవాళ్లపై నటుడు నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పరిశ్రమలోకి వచ్చిన కొత్తలో తాను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మరీ, ముఖ్యంగా ఓ దర్శకుడు తనని అందరి ముందు అవమానించాడని చెప్పారు. ''ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చారు కదా.. మొదట్లో ఏమైనా కష్టంగా అనిపించిందా?'' అని విలేకరి ప్రశ్నించగా.. ''కష్టంగా అనిపించింది. ఎందుకంటే ఇక్కడ ఏం జరుగుతుంది? ఎలా జరుగుతుంది? అనేది మొదట అర్థం కాదు. సాయం చేయడానికి ఇక్కడ ఎవరూ లేరు. మనం నేర్చుకుంటున్న సమయంలోనే కాస్త ఇబ్బందిగా ఉండొచ్చు కానీ, దాని తర్వాత వచ్చే సక్సెస్ ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. నేను ఎన్నో సవాళ్లు, తిరస్కరణలు ఎదుర్కొన్నా. ఆ వివరాలు ఇప్పుడు చెప్పాలనుకోవడం లేదు. సినీ పరిశ్రమలో ఉన్న ఎంతోమందితో పోలిస్తే నేను పెద్దగా ఇబ్బందులు ఎదుర్కొలేదని భావిస్తుంటా. నాకంటే ఇంకా ఎక్కువ ఇబ్బందులు పడిన వాళ్లు నాకు తెలుసు'''ఒకవేళ నువ్వు (విలేకరి నుద్దేశించి) గనుక అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉండీ.. అందులోనూ క్లాప్ అసిస్టెంట్‌గా ఉంటే ఇలాంటి ఎన్నో అవమానాలు ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఎవరైనా సరే.. నీకు ఏదైనా చెప్పేయొచ్చని అనుకుంటారు. ఇష్టం వచ్చినట్లు మాటలు అంటారు. వాళ్లందరికీ గట్టిగా సమాధానం చెప్పాలని ఉన్నా.. అన్నింటినీ దిగమింగక తప్పదు. అలాంటి ఎన్నో ఇబ్బందులు నేను ఎదుర్కొన్నా. క్లాప్‌బోర్డ్ ఆలస్యమైనాఏదో ఒకటిఅనేవారు.మాటలు పడిన ందుకు నేను ఎప్పుడూ బాధపడలేదు. కానీ, ఓ దర్శకుడు మాత్రం సెట్‌లో అందరి ముందు నన్ను అవమానించాడు. నేను ఎప్పటికీ దర్శకు డిని కాలేనని అన్నాడు. ఆ మాట నన్ను తీవ్ర మనోవేదనకు గురి చేసింది. అలాంటి ఎన్నో విమర్శలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చా. స్టార్‌ని అయ్యాక ఆ దర్శకుడిని కలిశా. అప్పుడు కూడా మా చుట్టూ ఉన్న వాతావరణం చెప్పుకోదగిన విధంగా లేదు'' అని నాని వివరించారు.

'విరూపాక్ష' టీమ్‌పై నటి సంయుక్త ఆగ్రహం

'విరూపాక్ష' టీమ్ నటి సంయుక్త ఆగ్రహం వ్యక్తం చేసింది. మాటిచ్చారు సరే.. నెరవేర్చలేదెందుకు అని ప్రశ్నించింది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ ఎస్వీసీసీని ట్యాగ్ చేస్తూ తన నిరాశను బయటపెట్టింది. ''విరూపాక్ష'తో నా ప్రయాణాన్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటాను. అద్భుతమైన నటీనటులు, టెక్నీషియన్స్‌తో పనిచేయడాన్ని గౌరవంగా భావిస్తున్నా. అయితే, ఎస్వీసీసీ.. ఎందుకంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. విరూపాక్షలో నా పాత్రను పరిచయం చేస్తూ ఉగాది రోజున ఓ పోస్టర్‌ను రిలీజ్ చేస్తామని మాటిచ్చారు. మరి అదెక్కడ?'' అని ఆమె ప్రశ్నించింది.దీనిపై స్పందించిన చిత్ర నిర్మాణ సంస్థ ఆమెకు క్షమాపణలు చెప్పింది. సరైన సమయం చూసి త్వరలోనే పోస్టర్ రిలీజ్ చేస్తామని పేర్కొంది. నిర్మాణ సంస్థ స్పందనతో కాస్త శాంతించిన ఆమె.. ''సరే.. నేను ఎదురు చూస్తుంటా'' అని బదులిచ్చింది. సంయుక్త ట్వీట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సంయుక్త నిజంగానే ఆగ్రహంగా ఉన్నారా? లేదా ఇదంతా కేవలం ప్రమోషన్ కోసమేనా? అని మాట్లాడుకుంటున్నారు.'సార్' తర్వాత సంయుక్త నటిస్తున్న చిత్రమిది. సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా కార్తిక్ దండు దీన్ని రూపొందిస్తున్నారు. ఎస్వీసీసీ బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. మూఢ నమ్మకాల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కిన్నట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. వేసవి కానుకగా వచ్చే నెలలో ఈ సినిమా విడుదల కానుంది.

మనం సినిమా

బ్రహ్మానందంకు 'చిరు' సత్కారం!



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ తెరకెక్కించిన 'రంగమార్తాండ' సినిమా ఉగాది కానుకగా బుధవారం జనం ముందుకు వచ్చింది. మరాఠీ చిత్రం 'నటసమ్రాట్'కు రీమేక్ అయిన ఈ సినిమాలో టైటిల్ రోల్ ను ప్రకాశ్ రాజ్ పోషించగా, ఆయన ఆప్త మిత్రుడు చక్రపాణి పాత్రను బ్రహ్మానందం చేశారు. వేయికి పైగా చిత్రాలలో వినోదాన్ని పండించిన బ్రహ్మానందం తన ఇమేజ్ కు పూర్తి భిన్నంగా ఇందులో కరుణ రసాన్ని అద్భుతంగా పోషించారంటూ విమర్శకులు సైతం ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఇందులో నటించిన ప్రధాన పాత్రధారులందరూ ఒక ఎత్తు అయితే బ్రహ్మానందం మరో ఎత్తు అని, ఆయన ఏటికి ఎదురీది ప్రేక్షకుల కళ్ళలో నీళ్ళు తెప్పించారని అంటున్నారు. ఇదిలా ఉంటే 'రంగమార్తండ' సినిమా కోసంలక్ష్మీ భూపాల రాసిన షాయరీని చిరంజీవి పాడారు. అలానే బ్రహ్మానందం పాత్రకు లభిస్తున్న ప్రశంసల పట్ల చిరంజీవి సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.బ్రహ్మానందం కెరీర్ ప్రారంభరోజులలోచిరంజీవి ఆయన్ని ఎంతో ప్రోత్సహించారు. ఇవాళ నటుడిగా బ్రహ్మానందంలోని మరో కోణాన్ని చూసిన ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తన తనయుడు రామ్ చరణ్‌తో కలిసి చిరంజీవి బ్రహ్మానందాన్ని ప్రత్యేకంగా శాలువతో సత్కరించి, అభినందించారు. దానికి సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

అప్పటి నుంచే నా సినిమాల్లో నిజమైన బంగారు ఆభరణాలు వాడుతున్నా: గుణశేఖర్

గుణశేఖర్ దర్శకత్వంలో సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'శాకుంతలం'. ఈ సినిమాలో సమంత లుక్‌కు సంబంధించిన కొత్త ఫొటోలను చిత్రబృందం రిలీజ్ చేసింది. వజ్రాభరణాలతో హీరోహీరోయిన్లు మెరిసిపోతున్న ఫొటోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. ఈ సందర్భంగా 'శాకుంతలం'లో వాడిన ఆభరణాల వివరాలను దర్శకుడు గుణశేఖర్ తెలిపారు. 'దాన వీర శూర కర్ణ' స్ఫూర్తితో తన చిత్రాల్లో నిజమైన ఆభరణాలు మాత్రమే వాడుతున్నట్లు చెప్పారు. ''శాకుంతలం'లో ప్రధాన పాత్రధారుల కోసం రూ.14 కోట్లు విలువ చేసే బంగారు, వజ్రాభరణాలు వాడాం. ఇందు కోసం సుమారు 15 కిలోల బంగారం వినియోగించాం. 'దాన వీర శూర కర్ణ'లో ఎన్టీఆర్ వాడిన బంగారు కిరీటం స్ఫూర్తితో నా చిత్రాల్లోనూ నిజమైన బంగారు ఆభరణాలే వాడుతున్నాం. ఈ సినిమాలో శకుంతల, దుష్యంతుడు, మేనక పాత్రలకు ప్రముఖ డిజైనర్ నీతా లుల్లా సారథ్యంలో ఆభరణాలను తయారు చేశారు. వసుంధర జువెలర్స్ 7 నెలలు శ్రమించి వీటిని తీర్చిదిద్దారు. ఇక కథానాయిక సమంత కోసం 14 రకాల ఆభరణాలను తయారు చేయించాం'' అని గుణశేఖర్ తెలిపారు. పూర్తిగా చేతితో తయారు చేసిన ఆభరణాలు సినిమాలోని పాత్రలకు మరింత అందాన్ని, రాజసాన్నితీసుకొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా రూపొందిన 'శాకుంతలం' ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. దుష్యంతుడి పాత్రలో దేవ్ మోహన్ నటించారు. భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో మోహన్ బాబు, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు.

యంగ్ టైగర్ కొత్త సినిమా షురూ..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ కొత్త సినిమా మొదలైంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా పూజా కార్యక్రమం గురువారం ఉదయం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కొరటాల శివ, జాన్వీకపూర్, ప్రకాశ్‌రాజ్, శ్రీకాంత్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, సంగీత దర్శకుడు అనిరుధ్, నిర్మాత కల్యాణ్ రామ్ తదితరులు సందడి చేశారు. దర్శకధీరుడు రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం.. నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి.. చిత్రబృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఎన్టీఆర్-జాన్వీకపూర్‌పై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు జక్కన్న క్లాప్ కొట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఎన్టీఆర్30' పూజా కార్యక్రమంలో జాన్వీ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్రబృందంతో ఆమె కలివిడిగా కనిపించారు. తన అభిమాన నటుడు ఎన్టీఆర్ని కలిసిన సమయంలో ఆమె ఆనందం మరోస్థాయిలో ఉంది. ఎన్టీఆర్ పలకరించగా.. ఆమె ఎంతో ఆనందించారు. కాసేపు సరదాగా మాట్లాడారు. అలాగే రాజమౌళితోనూ ఆమె ముచ్చటించారు.''జనతా గ్యారేజ్ తర్వాత నా సోదరుడు, ఈ జనరేషన్‌లో ఉన్న గొప్ప నటుల్లో ఒకరైన ఎన్టీఆర్‌తో కలిసి మరోసారి వర్క్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత బ్యాక్‌డ్రాప్